

తప్పక చూడండి!



ఇందిరారమణ పిక్చర్స్
సత్యమే జయం
నిర్మాత
టి.సి.సుబ్బన్న
దర్శకత్వం
పి.వి.రామారావు B.A
ఆంధ్ర: అరుణ, సీడెడ్: శ్రీలలితాపిక్చర్స్, నైజాం: పాలేశ్వరం, మైసూరు: శ్రీసటురాజపిక్చర్స్

జ్యోతి

1967 దీపావళి ప్రత్యేక సంచిక

దీపావళి నవంబరు 1 వ తేదీ. అది "జ్యోతి"కి అయిదవ దీపావళి.

ఈ సందర్భంలో ఎప్పటివలెనే ప్రత్యేక సంచిక ప్రచురిస్తు న్నాము.

ప్రసిద్ధ రచయితల కథలు, వ్యాసాలు, గేయాలు, మరెన్నో ఆకర్షణలతో సంచికను అక్టోబరు 20 ప్రాంతాలకే విడుదల చేయ డానికి యత్నిస్తున్నాము.

నవంబరు "జ్యోతి" సంచిక యథాతథంగానే వెలువడుతుంది. ఇది ప్రత్యేక సంచిక. డెమ్మీ 1/4 సైజులో సుమారు 250 పేజీలు. త్రివర్ణ ముఖచిత్రం.

ప్రచురణకు ముందే కొనుగోలు సదుపాయం! 25% తగ్గింపు వెల!
ఉచిత ప్యాకింగ్, రవాణా! ఆగస్టు 20 వ తేదీకి విడుదల.

నవలాకారుడుగా విశ్వసాహిత్యంలో అజరామరమైన కీర్తినార్జించిన

మహారచయిత మార్క్ ట్వేన్ నవల

హకల్ బెరీఫిన్

అనువాదం : శ్రీ నండూరి రామమోహనరావు

సుమారు 600 పేజీలు : గ్లేజు పేపరు :

ముచ్చటైన మూడురంగుల ముఖచిత్రం.

గట్టిమైన అట్టబైండ్ వెల : రూ. **8-00**

ఆగస్టు 20 వ తేదీలోగా రూ. 6-00 మనిఆర్డరు చేసినవారికి పోస్టేజీ ప్యాకింగ్ ఖర్చులు మేమే భరించి రిజిస్టర్డ్ బుక్‌పోస్టులో మీ ప్రతి పంపబడుతుంది. ఎట్టి పరిస్థితులలోనూ గడువు పొడిగించ బడదు.

వివరములకు : తెలుగు వెలుగు బుక్స్,
ఏలూరురోడ్ : : విజయవాడ-2

తొలిమాట

అపకారికైనా నెవమెన్నకుండా ఉపకారం చేయగలపాటి జాలి గుండె గల రంగస్వాములు ఎందరుంటారు లోకంలో ?
(62 వ పేజీ)

*

అందరికీ జోస్యం చెప్పేవాడికి జోస్యం చెప్పేదెవరు ? (25 వ పేజీ)

*

ఇండియాకు బద్ధశత్రువేగాని, ఈ శతాబ్దపు మహా వ్యక్తులలో ఒకడుగా పాశ్చాత్యులు భావించే మనిషి (90 వ పేజీ)

*

ఎందరో 'మహానుభావులు.' మచ్చుకి ఇద్దరు — (57 వ పేజీ)

*

ఎవడికి వాడు 'తనలో (సై)తాను'గా ఉండడంలో ఒక తృప్తి (17 వ పేజీ)

*

ఒక మనవి : చాల మంది పాఠకులు కోరుకున్నందున ఈ సంచికలో ఒక సీరియల్ కు 'జరిగిన కథ' ప్రచురించాము [illegible] దానికి వచ్చే సంచిక నుంచి తప్పక ప్రచురించగల మని పాఠకులకు విన్నవిస్తున్నాము.



సుచిత్ర మాసపత్రిక
బకింగ్‌హాంపేట పోస్టు
విజయవాడ-2

విడిప్రతి వెల
80 పైసలు


ఏడాది చందా
9-50 రూపాయలు

సంపుటి 5
ఆగస్టు 1967
సంచిక 8

మేనేజింగ్ ఎడిటర్
వి. వి. రాఘవయ్య

ముఖచిత్రం:
విజయవర్ధన్ మూవీస్ వారి
"ఉపాయంలో అపాయం"లో

జీవన్ టోన్




మందు తీసుకొనకముందు | మందు తీసికొన్న తర్వాత


పత్రికలలో ప్రకటనచేసిన ఔషధాలను సేవించి ఫలితాలను పొందని వారు అనేకులున్నారు. కాని **జీవన్‌టోన్**ను కొనుక్కొని దానిని ఉపయోగించి ప్రయోజనం పొందండి. జీవన్‌టోన్ కేవలం వనస్పతి కొవ్వునుంచి తయారుచేయబడినది. జంతువులకొవ్వు చేరటువల్లనే ఈ అనుకోనటువంటి బలిష్టతకు కారణం అని కొందరు అనుకోవటం పొరపాటు.

జీవన్‌టోన్ గుణములు : ఎంత మంచి ఆహారం తిన్నా ఎముకలపోగు వలె, బలహీనంగా ఉండేవారు కొంతమంది ఉన్నారు. అట్టివారికి జీవన్‌టోన్ మంచి బలాన్ని, లావును, బరువును ఇస్తుంది. ఆకలి లేనివారికి మంచి జీర్ణశక్తి నిస్తుంది. ఇది బలహీనత, కాళ్ళు చేతులు తేలిపోవటం, తల తిరుగుడు, రక్తహీనతలను పోగొట్టి, పరిపూర్ణమైన దేహారోగ్యాన్ని, పుష్టిని ఇస్తుంది. శరీరం రువుభాయి పొందటానికి జీవన్‌టోన్‌తో టొమాటోలు తీసుకోనండి. ఆరోగ్యవంతులకు కూడ జీవన్‌టోన్ మంచిది. జీవన్‌టోన్ తీసుకొన్నప్పుడు మీరు కొంత శరీర వ్యాయామం చెయ్యటం అవసరం. లేకపోతే మీ శరీరం అనవసరంగా లావెక్కుతుంది. కావలసిన బరువు,

గవర్నమెంటు రిజిస్టర్డు నెం. 218723 Phone No. 440206



2 పౌనులు తీసికొన్న తర్వాత



3 పౌనులు తీసికొన్న తర్వాత

బలిష్ఠత కోసం వెంటనే జీవన్ టోన్ సేవించడం మొదలుపెట్టడం మంచిది. స్థూల కాయులు జీవన్‌టోన్ తీసుకొనుట మంచిదికాదు. అట్టివారు జీవన్ టోన్ తీసుకుంటే మేము బాధ్యులం కాము. స్త్రీలు బహిష్టుకాలంలో తీసుకొనకూడదు. ఇంకా వివరాలు పుస్తకంతో పంపబడతాయి.

వెల: 454 గ్రాములు రూ. 10/- (పోస్టు చార్జీలు అదనం)

స్కిన్ లీమ్స్ యవ్వన సౌందర్యం కలిగియుండటం వరప్రసాదం. **స్కిన్ లీమ్స్** మీ చర్మాన్ని, మొటిమలు, స్ఫోటకపు మచ్చలు, వివర్ణత, కురుపులు, శోభింపని కాపాడుతుంది. స్కిన్‌లీమ్స్ ముఖమందలి మచ్చలు తొలగించిన తరువాత వాడవలయును. మీరు ఏ స్నోవలెగాని, పౌడరువలెగాని వాడవచ్చును. స్కిన్‌లీమ్స్ ఒక కోర్సు రు. 12/-

JYOTHI HOSPITAL, POST BOX No- 1413,
32, VENKATANARAYANA ROAD, MADRAS-17.
స్థానిక డాక్టరు: **డాక్టర్ దామోదరం**, M. A., I. A. D. S.

ఉత్తరాలు

"వనికిరాని పరిజ్ఞానం" ఆకర్షణీయంగా ఉంది. కె వి. రామచంద్ర మూర్తిగారు ఇచ్చిన 'అప్పులు' తీర్చలేక పోతున్నాను. ముఖ్యంగా నన్ను కడుపుబ్బ నవ్వించిన విషయమేమంటే – అప్పు విషయమై అప్పారావు మరియు అప్పాజీల మధ్య జరిగిన సంభాషణ

ఎల్. నారాయణరెడ్డి,
ఆదిలాబాద్

జులై జ్యోతిలో ముఖ్యాకర్షణ సవ్యసాచిగారి మరపురాని మధుర గాయకుని గాథ. సైగల్ ప్రతిభను జ్యోతి ద్వారా వినిపించిన వారికి ధన్యవాదాలు. ఇలాంటి "సంస్మరణ'లను తరచు ప్రచురిస్తే బాగుంటుందని నా అభిప్రాయం.

ఎన్. సుగుణ,
సీతారామపురం మెయిన్స్.

"మూడో తరగతి హాస్యం నాసిరకంగా వుంది.

డి. జయలక్ష్మీ వెంకట్రావ్,
విశాఖపట్నం

జులై నెల జ్యోతిలో అన్నిటికన్నా శ్రీ సుభాగారి "స్త్రీకి గొప్ప సౌందర్యం కూడా శత్రువు కావచ్చు" అని చూపిస్తూ వ్రాసిన "అందం" కథ చాలా బాగుంది. రచయితకు హృదయ పూర్వక ధన్యవాదాలు.

అన్నింటికన్నా ముఖ్యంగా ఈ నెల జ్యోతికి వెలువనిచ్చింది సవ్యసాచి గారు మధుర గాయకుడు సైగల్‌పై వ్రాసిన రాగరంజని.

"కాహేకో రాద్ మచాయి" అనే పాట సైగల్‌ది అవునా కాదా అనే నా ఒకనాటి అనుమానాన్ని అడుగక పోయినా తీర్చినందుకు శ్రీ సవ్యసాచిగారికి ధన్యవాదాలు

నటరాజ్ ముక్కామల 'మిత్ర',
ఖమ్మం

పై శీర్షికకు ఉత్తరాలు వ్రాసే అలవాటు నాకు లేదు కాని, జులై నెల సంచికలో మీరు ప్రచురించిన "ప్రేమ, పెళ్ళి, డబ్బు" చదివిన తరువాత, నా అభిప్రాయాన్ని మీకు వ్రాసేయకుండా వుండేందుకు మనస్సొప్పలేదు శ్రీ అంగర సూర్యా

రావు గారి కథ చాల సహజశైలిలో చాల వుత్సాహకరంగా వున్నది. ఈ కథ చదివిన తరువాత, నాకు మొదట అనిపించిందేమంటే, ఈ రచయితకు లోకానుభవం యెక్కువని.

దుర్భా వెంకటసుబ్రహ్మణ్యం
నెల్లూరు.

శ్రీ రామచంద్రమూర్తి గారి వ్యాసం ముళ్ళపూడికి చిన్నసైజు ఇమిటేషన్ మూడోతరగతి హాస్యం మూడో (నాలుగో కూడా) రకం. పనికిరాని విజ్ఞానం పనికిరాకుండా వుంది. వి'దగ్గ ఆపుద్రగారి జోకులు మళ్ళీ విని ఆనందించాం. సవ్యసాచి గారి సైగల్ వ్యాసం కూడా చక్కగా వున్నది

కె. వి. రమణమూర్తి
భీమునిపట్నం.

జూలై నెల 'జ్యోతి'లో సవ్యసాచిగారు భారతీయులందరి హృదయాల్లోనూ నివసించే అమర గాయకుణ్ణి పరిచయం చేసినందుకు సంతోషం కాని ఆయన 'ముఖేష్'ని గురించి రాస్తూ 'ముకేష్' అని రాసి అతని పాటలు బాగుండవు, ఎక్కడో తప్ప అన్నారు రఫీపాటలు (మంచివి) లెక్కపెట్టాలంటే వంద చేతులు కావాలన్నారు. కాని రఫీ పాటల్లో బోరుకొట్టేవి లేవా? 'ఆవారా', 'ఆజాదీ', 'దిల్ భీతెరా హంభీ తెరే' 'జిస్ దేశ్‌మె', 'సంగం', 'మిలన్' సినిమాలలో పాటలు వింటే తెలుస్తుంది. 'ముకేష్' ముక్కుతో పాడతాడో, నోటితో పాడతాడో. లతామంగేష్కర్ వంటి ప్రసిద్ధ గాయని మణి కూడా ముఖేష్ కంఠంలో సైగల్ పోలికలున్నాయని అన్నట్టు గుర్తు.

కె. శేషు,
కాకినాడ.

శ్రీ సవ్యసాచిగారు 'రాగరంజని' శీర్షికలో అమర గాయకుడు స్వర్గీయ కుందన్ లాల్ సైగల్ గురించి యెంతో బాగా వ్రాశారు. కాని తలత్ గురించి కొంచెం వ్యంగ్యంగా వ్రాశారు. టాక్సీడ్రైవర్, పతిత, దాగ్, సోనే కి చిడియా, ఏక్ గాఁవ్ కీ కహానీ, సుజాత, జహనారా, తెలుగు చిత్రం 'మనోరమ' లలో యెంతో తీయని కంఠాన్ని వినిపించిన తలత్ నిజంగా అసమానుడయిన గాయకుడు. 'ముఖేష్' ముక్కులో యెంత అందముయిన పాట వుందో, శ్రీ తలత్ వణుకులోనూ అంత మాధుర్యముంది. 'యెహ హవా, యెరాత్, యెచాందనీ' అన్న 'సంగ్ దిల్'లోని పాటను రచయిత మెచ్చుకోవడం బాగుంది. అందరిగురించి వ్రాస్తూ కనీసం ఒక మాటయినా ప్రఖ్యాత గాయకుడు 'మన్నాడే' గురించి వ్రాయకపోవడం విచారకరం. రచయిత మంచి వ్యాసాలు అందించగలరని ఆశిదాం. ఆయనకు మా ధన్యవాదాలు.

సి. కృష్ణమాచారి,
వరంగల్లు

రాజకీయాలు

నాగార్జున సాగర్ వ్యవహారం

మానవులమధ్య కలహానికి, కార్పణ్యాలకీ కాంతా కనకాలు ప్రధాన కారణాలంటారు. వీటికి నీటిని కూడా చేర్చాలి. వీధిలో కుళాయిల దగ్గిర్నించి, పొలాల మధ్య బోదెల దగ్గిర్నించి, రాజ్యాలమధ్య నదీజలాల వాటాకం దాకా ఎన్నిరకాలుగానైనా నీటి తగాదాలు రావచ్చు.

కాని, విచిత్రమేమిటంటే, కృష్ణానదీజలాల గురించి మైసూరు, మహారాష్ట్రలు ఆంధ్రప్రదేశ్‌తో తీసుకొస్తున్న తగవులు ఒకే దేశంలోని ఇరుగు పొరుగు రాష్ట్రాల మధ్య వివాదాల మాదిరిగా లేవు. పొరుగు దేశంతో కయ్యానికి కాలు దువ్వుతున్న పద్ధతిలో వున్నాయి.

కృష్ణా గోదావరి నదుల నీటి పంపకంపై 1951లో కుదిరిన ఒప్పందాన్ని రద్దు చెయ్యాలని 1961లో మైసూరు, మహారాష్ట్రలు పేచీ పెట్టాయి. 1951 లో తమకు అన్యాయం జరిగిందని వాటి వాదం. ఈ పేచీని పరిష్కరించడానికి 1963లో కేంద్రప్రభుత్వం కృష్ణానది నీటిని కొత్త పద్ధతిలో ఆంధ్ర, మైసూరు, మహారాష్ట్రలకు కేటాయించింది. ఈ కేటాయింపులో ఆంధ్ర వాటా తగ్గి, ఆ రెండు రాష్ట్రాల వాటాలు పెరిగాయి.

అయినా, ఆ కేటాయింపులను కూడా మైసూరు, మహారాష్ట్రలు అంగీకరించలేదు. తమకు ఇంకా ఎక్కువ వాటాలు రావాలని వాటి పేచీ.

ఈ వివాదమలా వుండగా, ఇప్పుడు నాగార్జునసాగర్ ప్రాజెక్టు రెండవ దశను అమలు జరపడానికి వీలు లేదని ఆ రెండురాష్ట్రాలు అభ్యంతరం లేవదీశాయి. కేంద్రంపై ఒత్తిడి తెచ్చాయి. ప్రాజెక్టు రెండవదశకు అనుమతి ఇవ్వబోమని కేంద్రం హామీ ఇచ్చింది.

ఇంతేకాకుండా, ఆంధ్రప్రదేశ్ తనకు కేటాయించిన నీటివాటాకు అనుగుణంగానే ప్రాజెక్టు డాం ఎత్తును పెంచగోరుతున్నప్పటికీ, అదికూడా వీలులేదని మైసూరు మహారాష్ట్రలు పేచీ పెడుతున్నాయి. డాం ఎత్తును పెంచే విషయంలో లీగల్ నోటీసు ఇచ్చ

కోర్టుకు ఎక్కుతామని కూడా మహారాష్ట్ర బెదిరిస్తున్నది.

ఇది ఇలా వుండగా అసలు ప్రాజెక్టు నిర్మాణానికే మొదట్లో కలిగిన పరిస్థితులు వచ్చాయి. ప్రారంభమైనప్పటి నుంచి యీ వ్యవహారం నత్తనడక గండంగానే వుంది. మొదట దానికి వేసిన ఖర్చు అంచనా సుమారు 91 కోట్ల రూపాయలు. ఇప్పుడది 160 కోట్లదాకా దేకింది.

నిర్మాణం ప్రారంభమై పుష్కరం దాటింది కనుక, వస్తువుల ధరలూ, కూలి ఖర్చులు పెరగడంవల్ల వ్యయం అంచనా కూడా కొంత పెరగడం సహజమే. కాని, మరీ ఇంతగానా? అసలు మొదటి అంచనాలు వెయ్యడంలోనే ఎక్కడో లోపం జరిగి వుండాలి. మొదట అనుకున్నట్టు ఏ 91 కోట్ల రూపాయలలో అయితే యీపాటికే ప్రాజెక్టు పూర్తి అయివుండేది. కాని, దగ్గిర దగ్గిరగా రెట్టింపు వ్యయమనేసరికి, ఇటు రాష్ట్రానికి, అటు కేంద్రానికి కూడా ఈ ప్రాజెక్టు పెద్ద తలనొప్పిగా తయారైంది.

మరీ రెండు మూడేళ్లుగా ప్రాజెక్టు నిర్మాణం అతికష్టం మీద జరుగుతోంది. ఏ నెలకి ఆ నెల డబ్బుకు వెనకా ముందూ చూసుకోవలసి వస్తోంది.

ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిదిన్నర కోట్లు ప్రాజెక్టు నిమిత్తం కేటాయించింది. ఇది చాలదు. కేంద్రం అదనపు సహాయం చెయ్యనిదే పని ఆగిపోయే పరిస్థితి వచ్చింది.

ఈమధ్య ఆంధ్రప్రదేశ్ వచ్చిన ఉపప్రధాని శ్రీ మొరార్జీదేశాయి ప్రాజెక్టును స్వయంగా చూసి దివ్యంగా వుందన్నారు. అది పూర్తి కావడం చాలా అవసరమని ఒప్పుకున్నారు. అయితే అదనంగా పైసా కూడా విదల్చడానికి ఇష్టపడలేదు. కేంద్రంవద్ద డబ్బు లేదన్నారు, ఆయకట్టు రైతుల నుంచే ఎకరానికి ఇంతా అని వసూలు చేసి నిర్మించుకోండి అని సలహా ఇచ్చారు.

ఇది చాలా విచిత్రమైన విడ్డూరమైన పరిస్థితి. ఇప్పటికి ఏ నూట పాతిక కోట్లో ఖర్చయింది. ఇంకొక 50-60 కోట్లు ఖర్చుచేస్తే కాలువలతో సహా అంతా ఓ రెండు మూడేళ్ళలో సిద్ధమౌతుంది. సుమారు 22 లక్షల ఎకరాలు సాగులోకి వస్తాయి. పది,పదిహేను లక్షలటన్నుల ధాన్యం అదనంగా పండుతుంది. దేశంలోని తిండికొరత తగ్గిపోతుంది. ఏటేటా ఆహార ధాన్యాల దిగుమతికి ఖర్చవుతున్న కొన్ని వందలకోట్ల ధనం ఆదా అవుతుంది.

మరి, ఈ దశలో మొండిచెయ్యి చూపించడంలో ఔచిత్యం ఏమిటో ఉపప్రధానికే తెలియాలి. ఇలాగైతే ఇంకో పుష్కరం గడిచినా ప్రాజెక్టు పూర్తి అవుతుందో కాదో?

* * *

మద్యనిషేధ ప్రహసనం

శాసనాలద్వారా ప్రజల్ని నీతివంతులుగా చెయ్యడం సాధ్యపడుతుందా శ

దీనికి సమాధానం మన దేశంలో మద్యనిషేధ విధానం చరిత్రే ఇస్తుంది.

ఈ విధానం ఏనాడో విఫలమైంది. దానికి పురిటిలోనే సంధికొట్టింది.

మద్యపాన దురాచార నిర్మూలనం గాంధీగారి తారక మంత్రాలలో ఒకటి. ఆయన నిర్మాణ కార్యక్రమంలో అది ఒక ముఖ్యాంశం. అయితే ఆయన దాన్ని ప్రచారం ద్వారా, ప్రబోధం ద్వారా సాధించాలన్నారు, కాని స్వాతంత్ర్యం వచ్చిన కొత్తల్లో మంత్రి పదవులలోవున్న మన కాంగ్రెసు ప్రభుత్వాలు గాంధీగారికంటె రెండాకులు ఎక్కువ చదవాలనే ఆబలో రాజ్యాంగంలో మద్యనిషేధ ధ్యేయాన్ని చేర్చాయి ఎక్కడికక్కడ శాసనాలు చేసి పారేశాయి.

ఆ తరవాత జరిగినదేమిటో గడిచిన ఇరవై ఏళ్ళలో మనం రోజూ చూస్తున్నదే. ప్రభుత్వాలకు బోలెడు ఎక్సైజ్ ఆదాయం నష్టమైంది. శాసనాన్ని అమలుచేసే యంత్రాంగం కింద బోలెడు అదనపు ఖర్చు పెరిగింది.

వ్రతంచెడ్డా ఫలం దక్కినా బావుండును. అదేలేదు. మద్యనిషేధం ఏ రాష్ట్రంలోను సరిగా అమలు జరిగిన పాపాన పోలేదు. పైగా మద్యపాన వ్యసనం పూర్వంకంటె ఎక్కువైపోయింది. నిషిద్ధ వస్తువు ఎప్పుడూ ఆకర్షణీయంగా వుంటుందన్న సూత్రం

ప్రచారం ఇంతవరకెన్నడూ లేనంతగా ఈ వ్యసనం మితిమీరి పోయింది.

కాపుసారా తయారీ, అమ్మకం దేశంలోని ముఖ్య కుటీర పరిశ్రమల జాబితాలోకి ఎక్కింది. చూస్తుండగా చాలమంది దీనివల్ల బాగుపడ్డారు, ఎందరో లక్షాధికార్లయ్యారు, పోలీసు, ఎక్సయిజ్ శాఖలలో అవినీతి తామర తంపరగా పెరిగి పోయింది.

మద్యనిషేధం జాతికి, నీతికి చాలా యోగ్యమైందని, దాన్ని ఇంకా కట్టుదిట్టంగా అమలు జరపాలని వాదించే వారిలో కనీసం కొందరు ప్రొహిబిషన్ వల్ల బాగుపడుతున్నవారి ప్రతినిధులుండవచ్చుననే అనుమానం కూడా ప్రజలలో కలిగింది.

కేరళలో లెఫ్టిస్టు ప్రభుత్వం మద్యనిషేధాన్ని ఎత్తివేసింది. పశ్చిమ బెంగాల్‌లో అది మొదటినుంచీ లేదు. హర్యానాలో ఎత్తివేశారు. మధ్యప్రదేశ్‌లో ఈ మధ్యనే మద్యనిషేధాన్ని రద్దుచేస్తూ నిర్ణయం జరిగింది. మైసూరు కూడా ఇదే నిర్ణయం చేయనున్నది. మహారాష్ట్ర ప్రభుత్వం ఇదివరకే నిషేధశాసనాన్ని సడలించింది. ఆంధ్రప్రదేశ్ కూడా సడలించాలని చెబుతున్నది, కాని పూర్తిగా ఎత్తివేయడానికి ఎందుకో మొగమాటపడుతున్నది.

కొందరికి అక్రమ ధనాన్ని ఆర్జించి పెట్టడానికి, అవినీతి పెరగడానికి, లక్షలాది ప్రజలకు చట్టంపట్ల గౌరవం లేకుండా చేయడానికి, ప్రభుత్వానికి అనవసర వ్యయం ఆదాయ నష్టం కలిగించడానికి తప్ప ఎందుకూ పనికిరాని ఈ మద్యనిషేధాన్ని ఇంకా కొనసాగించడంలో అర్థం లేదు. ఒక పక్క శాసనాన్ని సడలిస్తూ, సగం రాష్ట్రంలో విచ్చలవిడిగా మద్యపానాన్ని అనుమతిస్తూ మిగతా సగంలో చాలా కఠినంగా అమలు చేయదలచినట్టు బీరాలు పలకడంకంటె ఆత్మవంచన మరొకటిలేదు.

బురదవాడ

విజయవాడ బెజవాడగా వున్నప్పుడే బావుండేదని కొందరు పెద్దలు చెబుతారు. ఇప్పుడున్నంత అధ్వాన్నంగా, ఇంతకంటె అధ్వాన్నంగా వుండడానికి అవకాశంలేదు. కనుక, ఈ పెద్దలు చెప్పే మాట నిజమే కావచ్చు.

కావడానికి విజయవాడ గొప్ప పట్టణమే; చాలా పురాతన పట్టణమే. ఎన్ని శతాబ్దాల చరిత్రో దానిది.

ఒక ప్రక్కన జీవవాహిని కృష్ణానది. చుట్టూరా కొండలు. వాటిలో ఒకటి సాక్షాత్తు ఇంద్రకీలాద్రి. కనకదుర్గగుడి. పట్టణం మధ్యనుంచి పారే కాల్వలు, పట్టణాన్ని రెండుగా విభజిస్తూ పెద్ద రైల్వేస్టేషను. ఊరుచుట్టూ పచ్చనిపొలాలతో కలకలలాడే భాగ్యవంతమైన పల్లెలు. ఆంధ్రదేశానికి రాజధాని కాని రాజధాని. రైలుమార్గాలకు, రోడ్డు మార్గాలకు కూడలి. కొన్ని పరిశ్రమలు, ఎన్నో వ్యాపార సంస్థలు; ముఖ్యమైన ప్రభుత్వ కార్యాలయాలు;

బోలెడు సినిమాహాల్సు, పాఠశాలలు, కళాశాలలు, రేడియో స్టేషను,పత్రికా కార్యాలయాలు, మూడు లక్షల పైచిలుకు జనాభా

ఇన్ని హంగులు, సదుపాయాలు, అవకాశాలు కలిగిన పట్టణం ఆంధ్రప్రదేశ్ రాజధాని తర్వాత మరోటిలేదు. కావాలంటే దీన్ని అత్యంత శోభాయమానంగా తీర్చిదిద్దుకోవచ్చు. కాని; ఇంత అధ్వాన్నంగావున్న పట్టణం ఆంధ్ర ప్రదేశ్‌లో మరోటి కనిపించదు. వ్యాపారం నిమిత్తమో, చుట్టపు చూపుగానో రెండు మూడురోజులుండి పోవడానికి వచ్చే పొరుగూళ్ళవారు కూడా ఇదే మాటంటారు. ఏలూరు వారు కానివ్వండి, గుంటూరువారు కానివ్వండి, రాజమండ్రి, విశాఖ పట్టణాల వారు కానివ్వండి, మరేవూరు వారైనాసరే,—తమ పట్టణాల దురవస్థను అంగీకరిస్తూనే విజయవాడతో పోల్చి చూసుకుని సంతృప్తి పడతారు.

వానలు కురిస్తే నేలాంతి పడగ. విజయవాడప మాత్రం బెడద. వాన వస్తే ఈ వూరు వూరుకాదు (ఆ మాట కొస్తే ఎండలుకాసినా వూరుకాదు) ఒక్క చినుకుపడితే మోకాల్లోతు బురద. రోడ్లన్నీ పాడు, సందులన్నీ బాడి.

విజయవాడ రోడ్లపై, సందులలో వానకాలంలో నడవాలంటే సర్కస్‌లో "రోప్ వాకింగ్" చేసినట్టు బ్యాలెన్స్ చేస్తూ నడవడం నేర్చుకోవాలి. ఖర్మచాలక ఏగోతిలోనో పడితే మునిగిపోకుండా ఈతవేస్తుకునివుండాలి యోగీశ్వరులవలె ముక్కుమూసుకునినడవాలి. రెప్పపాటులో ఏప్రమాదమైనా జరగవచ్చు కనక కళ్ళు మాత్రం పూర్తిగా తెరుచుకుని నడవాలి. రిక్షాలోపోతున్న వారైనా ఎగిరి కిందపడకుండా విమానాలలోవలె "సేఫ్టీ బెల్టు" కట్టుకుని మరీ ప్రయాణం చేయాలి. ప్రధాన వీధులలో కూడా నడిచేటప్పుడు అసభ్య, అసహ్య దృశ్యాలు కంట పడకుండా ముక్కుకుసూటిగా చూస్తూ పోవాలి, ఇంకా ఇలాంటివి చాలా చేయాలి.

విజయవాడకు ఒక మునిసిపాలిటీ వున్నట్టే గుర్తుమరి !

***

"జ్యోతి" చందా దార్లకు

మనవి

పాత చందా దారులు తిరిగి చందా పైకం పంపేటప్పుడు తమ చందా నంబరు, అడ్రసు వివరంగా వ్రాసి మాతో సహకరించ ప్రార్థన.

కె. వి. రామ చంద్రమూర్తి



నాలో నేను

ఒంటరితనం తుంటరితనానికి దారి తీయుందని పెద్ద లంటారు.

నేను ఆ పెద్దలకంటే పెద్దవాణ్ణి. అంచేత ఆ మాట నేను నమ్మను.

Man is a social animal అని ఎవరూ అంది? అరిస్టాటిలా?

నేను అరిస్టాటిల్‌కంటె గొప్పవాణ్ణి. కనక, ఇది కూడా కొట్టేస్తాను

No man is an island unto himself అని మహాకవి జాన్ డన్ అనుండచ్చు. కాని నా సిద్ధాంతం ప్రకారం Every man is an island.

నాకు గుంపులంటే పరమ అసహ్యం

కాంగ్రెసు మహాసభలకి నేనెప్పుడూ పోను.

“నేడే బ్రహ్మాండమైన విడుదల” సినిమాలకి మొదటిరోజు నేనెప్పుడూ వెళ్ళను

ఏ స్వదేశీ ప్రముఖుడో, విదేశీ ప్రధానమంత్రో మద్రాసు వస్తే రోడ్డ ప్రక్కన బార్లుతీర్చి నిలబడి హర్షధ్వానాలు చేసే జన సమూహంలో మీరు నన్నెప్పుడూ చూడలేరు.

అలాగే మౌంట్ రోడ్డులో

సాయంకాలం కూడా కనబడను, బెజవాడ బిసెంట్ రోడ్డు సాయంత్రాలకి కూడా నేను సాధ్యమైనంత దూరంగా వుంటాను.

నేను సాధారణంగా ఒంటరిగా వుంటాను. ఇద్దరికంటె ఎక్కువ మందిని గుంపుగా పరిగణిస్తాను.

నన్నడిగితే ఒంటరితనమంత మంచి వస్తువు లోకంలో లేదు. ఏకాంతంలోనే మనిషి వ్యక్తిత్వం మూడు పువ్వులు పూస్తుంది, ఆరు కాయలు కాస్తుంది.



నాకు నేను ఒక ద్వీపాన్ని. దాలో నేను లంకేశ్వరుణ్ణి.

* * *

కానీ, ఒక చిక్కు.

పూర్వకాలంలో జనాభా బాగా తక్కువగా వుండే రోజుల్లో చదరపు మైలుకు బహుశా ఒకడూ అరా మనుషులుండేవారు; ఈ రోజుల్లో అలాకాదు. చదరపు మైలుకు అయిదారు వందలమంది వుంటున్నారు.

ఒంటరిగా వుందామన్నా వీల్లేకుండా పోతోంది. నాలుగడుగులు ముందుకు వేసినా, వెనక్కి, పక్కలకి వేసినా ఒకో మనిషి తగుల్తున్నాడు.

ఈ జనంనుంచి తప్పించుకోవటమెలా?

Far from the madding crowd అన్నాడు థామస్ గ్రే.

థామస్ హార్డీ ఒక నవల కూడా రాశాడు అదే టైటిల్‌తో.

కాని ఎక్కడికి పోవడం? ఎంత దూరం పోయినా, మనుష్యుల్నించి ఎలా తప్పించుకోవడం?

నాకు అప్పుడప్పుడు అనిపిస్తుంది: ఏ పసిఫిక్ మహాసముద్రం మధ్యలోనో ఒక పెద్ద నౌకా గృహం ఏర్పాటు చేసుకుని అందులో వుండిపోవాలని. నేను ఎక్కువ సౌకర్యాలు కోరను: నా ఇష్టమైన పుస్తకాలు, సమృద్ధిగా ఆహారం, వీలైతే కొన్ని రకాల పానీయాలు చాలు నాకు. "ఆసవపూర్ణమౌ కలశమూ మిషఖండము..." అంటూ ఒమర్ ఖయ్యాం పాపం చాలా తీయటి కలలు కనలేదా?

లేకపోతే, వింధ్య పర్వతాలలో ఒకచోట పర్ణకుటీరం వేసుకుని, సెలయేటి జలజలార్భటులు వింటూ వుండిపోదా మనిపిస్తుంది.

కాని, అదీ కుదిరేదికాదు, ఇదీ కుదిరేదికాదు. చచ్చినట్టు జనం

మధ్య వుండాల్సిందే. వాళ్ళతో కుస్తీపట్లు పట్టాల్సిందే.

అందుకే నేనొక ఉపాయం కని పెట్టాను. నా ఆఫీసు గదిలో మేజా బల్ల మీద ఒక గాజు పేపర్ వెయిట్ వుంది. దానిలో దూరిపోతాను.

నా దగ్గిరికి ఎందరెందరు మనుషులు వచ్చినాసరే, ఏమేమి వాగుతున్నాసరే, జీవితంలో ఎన్నెన్ని కష్టనష్టాలు భరించాల్సి వచ్చినా సరే, ఆ పేపర్ వెయిట్‌లో దూరిపోయి అన్నీ మర్చిపోతాను.

అందులో రంగురంగుల పూల మొక్కలు, గాలి బుడగలతో చేసిన చంద్రకాంత శిలావేదికలు, చల్లని సరోవరాలు, కొన్ని హంసలు వున్నాయి. వాటిమధ్య తిరుగుతూ ప్రపంచాన్నంతటి దూరంగా పారి పోతాను.

* * *


నన్ను "ఎస్కేపిస్టు" — (పలాయనవాది) — అంటారని నాకు తెలుసు.

కాని, ఎస్కేపిజంలో గొప్ప మనశ్శాంతి పొందుతాను నేను. అప్పుడప్పుడు మనిషి పారిపోతూ వుండాలి. ఊహాలోకాల్లో తిరిగితిరిగి, ధైర్య సాహసాలను పెంచుకుని, జీవిత రణరంగంలోకి తిరిగి రావాలి.

* * *

గాజు పేపర్ వెయిటు నా మేజా బల్ల మీద నేకాదు నాలో కూడా వుంది

తరుచుగా దానిలోకి దూరి పోతాను. అక్కడ నేను సాధించే



అద్భుత విజయాలు నేను చెబితే మీరు విని తీరవలసిందేగాని, చూడలేరు, ఊహించలేరు.

ఒకసారి ఏం జరిగిందో తెలుసా?

పాండీబజారు బస్సుస్టాప్‌లో క్యూలో నుంచున్నాను. నా వెనకాల ఆరున్నర అడుగుల పొడుగు, నాలుగున్నర అడుగుల వెడల్పుగల ఒక "పెద్ద" మనిషి నుంచున్నాడు. క్యూ కొంచెం పెద్దదే. ఆఫీసుకు టైము అయిపోతోంది. ఎంతకీ రావలసిన బస్సురాదు. చాలా చిరాగ్గా, కోపంగా వున్నాను. వాటీజ్ కామరాజ్ డూయింగ్? వాటీజ్ నెహ్రూ డూయింగ్? ఏమిటి వాళ్ళ ఉద్దేశం? బస్సు లెందుకు ఎక్కువ చెయ్యరు? అని కోపంగా లోలోపల కూకలేస్తున్నాను.

ఇంతలో బస్సు రావడం, నా ముందు జనమంతా ఎక్కి,

నే నెక్కబోతుండగా నా వెనకాల 'పెద్ద' మనిషి నన్ను తోసేసి బస్సెక్కి పోవడం, బస్సు కదిలి పోవడం క్షణాల్లో జరిగిపోయింది.

మళ్ళీ ఇంకో బస్సు వచ్చేలోగా ఆవేశ మొచ్చుకొంది, ఆ ఆగ్రహమగ్గన నేనేం చేశానో!

నాలో గాజు పేపర్ వెయిట్ ఒకటి వుందన్నాను గదూ? దానిలో దూరిపోయాను. నా పొడుగు పది అడుగులు, వెడల్పు అయిదడుగులు పెరిగిపోయాయి. ఆ మనిషిని బస్సు లోంచి కిందికి ఈడ్చేశాను. పొండి బజారు బజారు యావత్తూ మా ఇద్దరి చుట్టూ పోగైంది.

"ఏమిటి మీ వుద్దేశం? క్యూలో నేను ముందుండగా నువ్వెవడివి బస్సెక్కటానికి?" అన్నాను.

"కోకే పెళ్ళారే తుంటా" అన్నాడు వాడు.

"నే నెవణ్ణో? చెబుతా నాగు వెధవకానా!" అంటూ అని వాణ్ణి పూచి పుచ్చుకుని లెంపకాయ కొట్టాను. వాణ్ణి రెండు చేతుల్తో ఎత్తి రోడ్డుమీద పడేశాను. వాడి గుండెలమీద కూర్చుని, ఆ దేవో సినిమాలో చూసినట్టు ఆ దవడా ఈ దవడా వాయగొట్టేను. వాడు స్పృహా తప్పిపోయేటట్టు కొట్టేశాను. ఇహ చూసుకోండి. పోలీసు విజిల్ వూదుతూ నాకు తొలగి దారి ఇచ్చింది. దర్జాగా బస్సులో



ఎక్కాను. బస్సులో వాళ్ళంతా నాకు జేజేలు చెప్పారు.

ఇది కేవలం ఒక సంఘటన మాత్రమే. ఇలాంటివి నాకు ఎన్నో సార్లు జరిగాయి. వాటిలో కొన్ని మటుకే మీకు నివేదించ దలుచుకున్నాను.

సాధారణంగా నేను చాలా నెమ్మదస్తుణ్ణి, మర్యాదస్తుణ్ణి. పైకి చూడ్డానికి పరమ సాధువుగా కనిపిస్తాను. కాని నా లోకి నేను వెళ్ళిపోయినప్పుడు మాత్రం త్రివిక్రమావతారం దాలుస్తాను.

ఒకసారి మా ప్రొప్రయిటర్ని ఇంక్రిమెంటు అడిగాను. ఆయన ఇవ్వనన్నాడు. అప్పుడేం చేశానో తెలుసా? నా లోంచి గాజు పేపర్ వెయిట్ తీసి అతని మీదికి విసిరేశాను. వెంటనే మెడ పట్టుకుని ఒక్క చేత్తో పైకెత్తాను. "ఏమిటండీ మీ వుద్దేశం? ఎన్నాళ్ళు నాకు జీతం పెంచకుండా వుందామని?

"జీతం పెంచకపోతే నేనేమై పోవాలని? మర్యాదగా ఇస్తారా, ఇవ్వరా?" అని అడిగాను. ఇస్తానని ఒప్పుకున్న తర్వాతే అతన్ని నేలమీదికి దించాను.

* * *

చెప్పాలంటే ఇలాంటివి చాలా వున్నాయి. అవన్నీ చెప్పి మిమ్మల్ని విసిగించను.

కాని, నేను చెప్పొచ్చేదొకటే. ఇలాంటి ఘన విజయాలు ఎప్పుడు సాధ్యమవుతాయి? మనిషి ఒంటరిగా వున్నప్పుడే. పదిమందిలో ఉండగా ఏమీ సాధించలేము. మన లోకి మనం పోయినప్పుడే మన పూర్తి వ్యక్తిత్వాన్ని మనం డిస్కవర్ చేసుకోగలుగుతాము

మనలో ప్రతి ఒక్కడిలోను ఒక Superman వుంటాడు. వాణ్ణి మనం కనుక్కొని పైకి తీసుకు రావాలి. "షెజామ్" అంటే వాడు పైకొస్తాడు. అరేబియన్ నైట్స్ కథల్లో అలీబాబా "సెసామ్" అంటే తలుపులు తెరుచుకుంటాయి చూడండి. అలాగే మనం "షెజామ్" అంటే మనలో తలుపులు తెరుచుకుని Superman బైటికి వస్తాడు. వాడిచేత మనం అద్భుతమైన పనులూ చేయించుకోవచ్చు.

* * *

నేనెప్పుడు ఒంటరిగా వున్నా Superman అయిపోతాను. మామూలు మనిషిగా వున్నప్పుడు చేయలేని పను లెన్నో చేసేస్తూ ఉంటాము.

ఉదాహరణకి—

దనుకోండి. హిట్టు కొట్టాడనుకోండి.

నాకు వెంటనే దాన్ని తిప్పి కొట్టడం చాతకాదు. వాడు వెళ్ళిపోయాక అద్భుతమైన జవాబు స్ఫురిస్తుంది. అప్పుడు వాణ్ణి నాలోకి పిలుస్తాను "ఏమిటోయ్ నిన్న ఏదో కూశావ్?" అంటూ బ్రహ్మాండంగా వాడికి రిపార్టీ ఇస్తాను. వాడు చిత్తైపోతాడు.

నా చిన్నప్పుడు — అంటే మరీ చిన్నప్పుడు కాదనుకోండి — పద్దెనిమిదోయేట గావును, ప్రపంచంలోకల్లా అందమైన అమ్మాయిని ప్రేమించాను. ఆమె నవ్వితే మల్లెపువ్వులు పూసేవి. ఆమె మాట్లాడితే లతా మంగేష్కర్, ఆమె నడిస్తే మేరిలిన్ మన్రో సిగ్గుపడేవాళ్ళు. మొత్తమ్మీద ఆమె చాలా అందగత్తె. ఆమెను నేను ప్రేమించాను. కాని, అమాంతంగా ఆమెను ఇంకోడు పెళ్ళాడేశాడు.

అప్పుడు నేనేం చేశానో తెలుసా? అప్పుడేమిటి? ఇవాళ్టికి కూడా నేనేం చేస్తూ వుంటానో తెలుసా? ఒక్క అయిదు నిమిషాలు వ్యవధి లభిస్తే చాలు. నా గాజు పేపర్ వెయిట్‌లో దూరిపోయి, వాణ్ణి— అంటే నా ప్రేయసిని పెళ్ళాడిన వాణ్ణి పిలుస్తాను. నాకు చాతైన ఊతపదం వుందిగా? "ఏమిటి నీ వుద్దేశం?" అని అడుగుతాను. వాడు "నా యిష్టం" అంటాడు. వెంటనే వాణ్ణి సవాల్ చేస్తాను. చుట్టూ జనం పోగవుతారు. రెండు

దూకేసి పద్మనాభంలా "జా—బో—య్" అనిపించేస్తాను. ఆ తరవాత నా ప్రేయసిని గుర్రంమీద ఎక్కించుకుని వింధ్య పర్వతాలమధ్య నా పర్ణ కుటీరానికి వెళ్ళిపోతాను. (రెండు నిమిషాల్లోనే మల్లయుద్ధం పూర్తి అయినందుకు నా ప్రేక్షకులు ఆశాభంగం చెందితే, దానికి బాధ్యత నాది కాదు. టికెట్లు రుసుం ఎట్టి పరిస్థితుల్లోను వాపసు చేయబడదు.)

♦ ♦ ♦

ఇంతేకాదు. ఇంకో విషయం మీకు చెప్పాలి. నేను సాయంకాలం లప్పుడు మౌంటురోడ్డులో పేవ్‌మెంట్లమీద నడిచేప్పుడు కూడా ఒంటరిగానే వుంటాను. నా చుట్టూ కొన్నివేలమంది జనం వుండనీ నేను మాత్రం తామరాకుపై నీటిబొట్టులా కదిలిపోతూ వుంటాను. నా జేబులో ఒక పర్సు వుంటుంది. అందులో కౌంట్ ఆఫ్ మాంట్ క్రిస్టోకు వున్నట్టు పదివేల రూపాయిల పాకెట్ మనీ రెడీగా వుంటుంది. ఎవరడిగినా లేదనకుండా ధనసహాయం చేస్తాను. బిచ్చగాళ్ళకి రూపాయికి తక్కువ కాకుండా ధర్మం పడేస్తూ వుంటాను.

బజార్లో నడుస్తూ వుంటానా? అందరి చూపులూ నా మీదే. ధగ ధగ మెరిసిపోతూ ఉంటాను కదండీ. కాలేజీ అమ్మాయిలూ, సింధీ, పంజాబీ యువతులూ "ఎంత అందగాడో! అచ్చం దేవానంద్‌లా వున్నాడు కదూ?" అని వెనక్కి నేను మాత్రం అదేమీ గమనించనట్టు ముందుకు పోతాను. నాకిలాంటి పొగడ్తలు ఓ లెఖ్ఖా, పత్రమా? నా మనస్సు ఎప్పుడూ చాలా ఉన్నత, ఊర్ధ్వలోకాల్లో విహరిస్తూ వుంటుంది. షేక్స్పియర్ కంటె, టాల్‌స్టాయ్ కంటె, జార్జి బెర్నార్డుషా కంటె గొప్ప గొప్ప పుస్తకాలు పబ్లిష్ చేస్తుంటాను. సెసిల్ బి డిమిల్ కంటె అద్భుత చిత్రాలు తీస్తుంటాను. ఆస్కార్ వైల్డ్ కంటె విట్టీగా మాట్లాడతాను. మైకేల్ ఏంజిలో, రాఫేల్, బోటిచెల్లీ, పాల్ గోగన్, పికాసో— వీళ్ళ పెయింటింగులు నేను వేసే వాటిముందు బలాదూరు. సితార్ హాయిద్యాన్ని రవిశంకర్ కూడా నా దగ్గర నేర్చుకోవలసిందే! ఒకటేమిటి, నాకు రాని కళలేదు, విద్య లేదు.

అప్పుడప్పుడు నేను ఇండియాకి ప్రధానమంత్రి నవుతూ వుంటాను. ప్రజల్ని కన్నబిడ్డల్లా చూసుకుంటాను. నాగార్జునసాగర్ ప్రాజెక్టుల్లాంటివి డజన్లకొద్దీ కట్టించి, పంటలు పుష్కలంగా పండించి, బోల్డు పరిశ్రమలూ అవీ స్థాపించి ..

చూడ్డానికి మామూలుగా ఏమీ ఎరగనట్టుంటాను గాని, "తలుచుకుంటే" నేను చెయ్యలేని పని వుందా గురూ!

జర్మన్ ఫిలాసఫర్ "నీచే" Superman - Superman అని కలవరించాడు. నేనే ఆ సూపర్‌మాన్!



స్వామి రామతీర్థ అమెరికా వెళ్ళినపుడు కొందరు యువతులు ఆయన్ని చుట్టుముట్టారు. శ్రీ కృష్ణుని గురించి చర్చ వచ్చింది. గోపికలు శ్రీకృష్ణుని చుట్టూ ఎప్పుడూ ఉంటారు కాబట్టి శ్రీకృష్ణుడు అపవిత్రుడని అన్నారా యువతులు. స్వామి రామతీర్థ వారి మధ్యనుంచి వెళ్ళి దూరంగా నిలుచున్నాడు.

మళ్ళీ ఆ యువతులు స్వామి రామతీర్థ దగ్గరకు వెళ్ళి చుట్టూ గుంపుగా నిల్చున్నారు.

"నేనిప్పుడు అపవిత్రుడినయ్యానా?" అని అడిగారు స్వామి. అమెరికన్ యువతులు జవాబివ్వలేక నిరుత్తరులయ్యారు.



బాబ్‌హోప్ ప్రసిద్ధి పొందిన హాలీవుడ్ హాస్యనటుడు. అతన్ని ఒకసారి ఒక మిత్రుడు ఇలా ప్రశ్నించాడు.

"మీ బాల్యమెలా గడిచింది?"

'బాగానే గడిచింది. ఒక్క విషయం మాత్రం నాకింకా బాగా జ్ఞాపకముంది. మా నాన్న నన్ను బాగా కొట్టేవాడు. అలా కొట్టినప్పుడల్లా నా చెంపలు



బూరెల్లా ఉబ్బేవి. ఆ ఉబ్బిన చెంపల మీద నాన్నగారి హస్తరేఖలు కనిపించేవి. సాముద్రికులు ఆ రేఖల్ని చూపి మా నాన్నగారి భవిష్యత్తు నేను చెబుతానంటే నేను చెబుతానని కొట్టేవాడు" అన్నాడు బాబ్‌హోప్.

* * *

ఇటాలియన్ కవి రోజినీ ఒకసారి ఫ్రాన్స్ వెళ్ళాడు. అతని అభిమానులు అతని ప్రతిమను స్థాపించాలని అనుకున్నారు. రోజినీకి ఇది తెలిసి వారిని అడిగాడు. "నా ప్రతిమను స్థాపించాలంటే ఎంత ఖర్చు అవుతుంది?"

"సుమారు కోటి ఫ్రాంకులు" అన్నారు.



"కోటి ఫ్రాంకులా? దాంట్లో సగమిస్తే నేనే ఆ ప్రతిమ స్థానంలో వెళ్ళి నిల్చుంటాను" అన్నాడు రోబిసీ.

★ ★ ★

పండిట్ మోతీలాల్ నెహ్రూకు జలుబు చేసింది. ఖద్దరు కర్చీఫ్‌తో ముక్కు తుడుచుకోవడంతో ముక్కు ఎఱ్ఱగా అయింది. ఒక స్నేహితుడు "జలుబు చేసిందా, మోతీలాల్‌జీ?" అని అడిగాడు.



"అవును. కాని ఇది రెండు మూడు రోజుల్లో తగ్గిపోతుంది."

"మీకెలా తెలుసు?"

"గాంధీజీ రాజ్యంలో ఖద్దరు రుమాలతో ముక్కు తుడుచుకోవడంవల్ల ముక్కే మాయమయేటప్పుడు జలుబు ఇంకా ఎలా ఉంటుందయ్యా?" అన్నారు మోతీలాల్‌జీ ముక్కు తుడుచుకుంటూనే.



డాక్టర్ రాంగేయ రాఘవ్‌కు సిగరెట్లు బాగా అలవాటు. రాజేశ్వర్ ప్రసాద్ చతుర్వేది అనే రచయిత పొగత్రాగడంవల్ల కలిగే నష్టాలను గురించి ఒక వ్యాసం వ్రాశాడు. దానిని అతడు రాంగేయ రాఘవ్‌కు చూపించాడు. డాక్టర్ రాంగేయ రాఘవ్ దాన్ని చదివి "వ్యాసం చాలా బాగుంది. ఈ సిగరెట్ ఒక్కసారి త్రాగిచూడు. వ్యాసం కంటె బాగుంటుంది" అని అన్నాడు.

— సి. నాగేశ్వరరావు

★ ★ ★

చిలక చెప్పిన జోస్యం

కప్పగంతుల మల్లికార్జునరావు

సోమనాథం దుప్పటిపరిచి "ఉస్సు" మంటూ కూర్చున్నాడు. మూట విప్పి పంజరాన్ని బయటికి తీశాడు. మూటలోనుంచి బయటపడ్డందుకు సంతోషంతో, పంజరంలోని చిలక పకపక నవ్వింది.

అదృష్టం చెప్పే కాగితాలను మట్టిదులిపి వరసగా తనముందు పేర్చుకొన్నాడు సోమనాథం. ఆ తర్వాత ఓ డబ్బీ తెరిచి, అందులో నుంచి రాగిరేకుతో చేసిన ఒక యంత్రాన్ని తీశాడు. కళ్ళకద్దుకొని, దాన్ని అదృష్టం చెప్పే కాగితాలకు ముందు భాగంలో వుంచి కుంకుమతో అలంకరించాడు. ఆ పూజా కుంకుమను తన నుదుట బొట్టుగా పెట్టుకొని, మిగిలిన సరంజామాను ఒక వైపు శుభ్రంగా సర్దాడు. రాగిరేకు యంత్రానికి నమస్కరిస్తూ "ఇవాళైనా పదిమందిని నా దగ్గరకు పంపించు అంబా, నాలుగు రూపాయలు ప్రసాదించు" అని ప్రార్థించాడు మనసులో. చెట్టుమీది ఆకులు గాలికి గలగల లాడుతూ రాలాయి.

ఆ ఊళ్లో కల్లా పెద్ద సెంటరు అది. దాన్ని "కోర్టు సెంటరు" అని పిలుస్తారు. కారణం ప్రక్కనే కోర్టు వుండటం. సెంటరుకు ఒక పక్క కోర్టు అయితే, మరోప్రక్క సినిమా హాలు వుంది. ఇంకో వైపు పెద్ద హోటలు. దానికెదురుగా పండ్ల దుకాణాల దగ్గర్నించి, రేడియో షాపులదాకా వున్నాయి. అక్కడికి కాస్త దూరంలోనే రెండు హాస్పిటల్సు వున్నాయి. ఊళ్లోని జనంతోనే కాకుండా, కోర్టుపనులమీద, వ్యాపార నిమిత్తం పట్టణానికి వచ్చే పల్లెటూరి ప్రజల రాకపోకలతో ఆ సెంటరు కళకళ లాడుతుంటుంది.

హోటలుకు ముందున్న పెద్ద వేపచెట్టు, కోర్టులోవున్న రావిచెట్టు రోడ్డుమీద కలుసుకొని ఆ, ప్రాంతంలో నిల్చున్నవాళ్ళకి గొడుగుల్లై నీడని ప్రసాదిస్తుంటాయి. వేపచెట్టు

చెప్పులు కుట్టేవాళ్ళకి, తాళాలు బాగుచేసేవారికి, మూలికలు అమ్మే కోయవాళ్ళకి, జోస్యాలు చెప్పే వారికి, బిచ్చగాళ్ళకి, రక్ష. ఆ వేప చెట్టుక్రింద ఆరు గజాల మేర సోమ నాథానిది. అత నే కారణంవల్లనైనా అక్కడికి రాకపోతే ఆ శాస్త్రమేరా ఖాళీగా వుండాల్సిందేగాని, ఎవరూ ఆక్రమించటానికి వీల్లేదు.

సోమనాథం ఎదురుగా వున్న టీ దుకాణం వైపు చూశాడు. అతను తన సరంజామాను సర్దుకోగానే, అక్కడి కుర్రాడు టీ పట్టుకొచ్చి యివ్వటం అలవాటు. అయితే రెండు నెల్లా డబ్బు బకాయి పడటంతో ఆ అలవాటు ఆగిపోయింది.

హోటలులో గాజుగ్లాసులు గలగల లాడుతున్నాయి. పెనంమీద దోసెలు "చుయ్ చుయ్" మని బాధతో మూలుగుతున్నాయి. "మసాలాదోసె-ఫిల్టర్ కాఫీ లాంటి అరుపులు సోమనాథాన్ని వూరిస్తున్నాయి.

ఎండాకాలం ప్రథమ భాగం. అప్పుడప్పుడే వడగాల్పులు మొదలవుతున్నాయి. పనుల మీద మనుష్యులు రావడం మొదలయింది. వచ్చే పోయే వారివైపు ఆశగా చూస్తున్నాడు సోమనాథం. కడుపులో పేగులు కరకరలాడుతున్నాయి. కడుపునిండా తిని ఎన్నిరోజులయిందో అని అనుకుంటుండగా ఎవరో తనవైపు ఆసక్తిగా చూస్తూ వెడుతున్నట్లు కనిపెట్టేడు

"అదృష్టం బాబూ ... మీ అదృష్టం తెలుసుకోండి. చిలక చెప్పే జోస్యం తెలుసుకోండి. కోర్టులో కేసు గెలుస్తావో లేదో, పరీక్షలో ప్యాసవుతావో లేదో, అనుకొన్న పనులు అవుతాయో లేదో, చిలక చెప్తుంది బాబూ-అబ్బ పలుకుతుంది- మీ మనసులోని ప్రశ్న ఈ చిలుక నోటి ద్వారా తెల్సుగోండి. రండి బాబూ ... రండి."

వెడుతున్న పెద్దమనిషి ఆగేడు.

"ఆలోచించండి బాబూ. అదృష్ట జాతకులు మీరు. చిలక జోస్యం తెలుసుకోండి. బాబుగారిని రమ్మని పిలువు చిలకమ్మా!"

"రాం ... డీ ... రాం ... డీ ..." చిలకమ్మ చిలక పలుకులు పలికింది.

పెద్దమనిషి సోమనాథం దగ్గరి కొచ్చాడు.

"బాబుగారిని కూర్చోమని చెప్పు చిలకమ్మా."

"కూ ... చోం ... డి ... కూ ... చోం ... డి ... బాబూ ..."

తటపటాయిస్తూనే ముక్కాళ్ళ మీద కూర్చున్నాడా పెద్దమనిషి.


"ఏం బాబూ? ఓ అర్ధరూపాయి అంబ ఈ యంత్రంమీద వుంచండి. మీ మనసులోని మాటను, అంబ చిలక ద్వారా చెబుతుంది. అవునా చిలకమ్మా?"

"అవును ... అవును ..." చిలక నాజూగ్గా తలతిప్పింది.

కర్థరూపాయా?' పెద్దమనిషి లేచాడు.

'లేవకండి బాబూ. మీ మొహంలో అదృష్టరేఖ కన్పిస్తోంది. మీ రనుకొన్నపని అయి తీరుతుంది.'

'అయితే కేను నా పక్షమవుతుందా? శివాయి దగ్గరికి లేచిపో



యిన సుబ్బులు నాదగ్గరికొస్తుందా?' ఆత్రంగా అడిగాడు పెద్దమనిషి.

'మీ పెళ్ళాం మీ దగ్గరికి రాకుండా ఎక్కడికి పోతుంది బాబూ?'

'పెళ్ళాం! అయితే సుబ్బులు నాకు పెళ్లాం అవుతుందా?'

సోమనాధానికి కేసు అర్థమయింది 'తెల్సుకోండి బాబూ. చిలక నడిగి తెల్సుకోండి. అయ్యగారి

అదృష్టం చెప్పాలి ఆ చిలకమ్మా–"

"చె...ప్తా...ను...చెవుతాను..." ముద్దుముద్దుగా అంది చిలకమ్మ.

"పావలా యిస్తా. చెప్పింది నిజమైతే సాయంత్రం పది రూపాయలిస్తా."

"దేవి యంత్రం మీద ఆ కానుక నుంచి మీరిలా కూర్చోండి."

పెద్దమనిషి యంత్రం మీద పావలా వుంచి కూర్చున్నాడు.

"అంబా ... చిలకలో ప్రవేశించావా జగదంబా ..." పంజరంలో చిలక తలవూపింది – ప్రవేశించానన్నట్లు.

"ఈ పెద్దమనిషి నీ భక్తుడు. అదృష్టం తెల్సుకోవాలను కొంటున్నాడు. అనుగ్రహించి అతని అదృష్టం చెప్పు అంబా ... జగదంబా ..."

సోమనాథం పంజరం తలుపు తీశాడు. చిలక ఎగురుతుంటూ తల వూపుకొంటూ బయటికొచ్చింది. పెద్దమనిషి ఎదురుగా నిల్చుని కాస్సేపు అతని మొహంలోకి చూచింది.

"కదలకు బాబూ–అంబ నీ అదృష్టాన్ని చిలక కళ్ళల్లోనుంచి నీ మొహంలో చూస్తోంది" సోమనాథం హెచ్చరించాడు పెద్దమనిషిని.

చిలక చెంగు చెంగున ఎగురుకొంటూ చప్పటి మీద నున్న కాగితాల కట్టలదగ్గరి కొచ్చింది. ఒకటి రెండు కాగితాలను ముక్కుతో తీసి మళ్ళీ పెట్టేసింది. ఆవరి సారిగా ఒక కాగితం కట్టను బయటికి తీసి, ముక్కుతో దాన్నలాగే పట్టుకొని తీసుకెళ్ళి ఆ పెద్దమనిషి చేతిలో పెట్టింది. ఆ తర్వాత యంత్రం దగ్గరి కెళ్ళి పావలా కానును ముక్కున కరుచుకొని సుతారంగా నడిచి పంజరంలో కెళ్ళి బందీ అయింది.

"చిలక ఏమీ చెప్పకుండా వెళ్ళిందేం?"

"అన్నీ చెప్తుంది బాబూ – మీ అదృష్టాన్ని ఆ కాగితంలో వ్రాసి మీ చేతిలో పెట్టింది. చదువుతారా? చదివి చెప్పమంటారా?"

"చదివి చెప్పు" పెద్దమనిషి కాగితాన్ని సోమనాథానికిచ్చి ఆత్రుతగా చూస్తున్నాడతని మొహంలోకి.


"నువ్వు అదృష్టవంతుడివి. అనుకొన్న పనులన్నీ సవ్యంగా అవుతాయి. కాలయాపన కావటం మీ మేలుకే కాని కీడుకు కాదు. కోరుకొన్న కోర్కెలు తీరుతాయి."

ఓరకంటతో పెద్దమనిషి వైపు చూచాడు సోమనాథం అతని మొహం చాటంత అయింది.

"కొన్నాళ్ళుగా శనిగ్రహం మిమ్మల్ని పట్టి పీడిస్తోంది. ఆ శని మిమ్మల్ని త్వరలో వదులుతుంది. కోరిక లీడేరి సుఖపడ్తారు."

చదవటం ముగించి పెద్దమనిషి వైపు చూచాడు సోమనాథం.

"అయితే శివయ్యగాడు ఛస్తాడన్నమాట!"



లేదు సోమనాథం. కళ్ళు తెరిదాక అతని కళ్ళకంతా చీకటిగా కన్పించింది. ఇటూ బయటూ విలువ లేక పోవటంతో తను చేసిన పొరపాటు క్షమయింది. కానీ కాలం మించి పోయింది. చేయటానికి పనెవరూ యివ్వలేదు-తనకి చాతకాదు కనుక. తండ్రి మిగిల్చిపోయిన గ్రంథాలను అర్ధం చేసుకొనేశక్తిని అతను సంపాదించలేడు. దిక్కుతోచక - మనస్తాపంతో కుమిలిపోయాడు కొన్నాళ్ళు

ఆ రోజు ... తల్లి చనిపోయిన మరుసటి రోజు - భవిష్యత్తు అంధకారం కాగా, సమస్యలు తలలో సాలీడులు కాగా-తిరిగి తిరిగి అప్పు దొరక్క-రేపు గడిచే మార్గం ఎరక్క యింటికొస్తున్నాడు

'అదృష్టం-అదృష్టం తెల్సుకోండి బాబూ భవిష్యత్తు తెలుసుకోండి !'

మొట్టమొదటి సారిగా సోమనాధానికి తన భవిష్యత్తుపై ఆశకలిగింది. అదృష్టం తెల్సుకోవాలన్న ఆలోచన వచ్చింది చిలక జోస్యం దగ్గరికి నడిచాడు. జేబులు తడుముకొంటే పది పైసలు కనిపించాయి.

త్వరలో అదృష్టం కలిసివస్తుందని, కష్టాలు గట్టెక్కుతాయని చిలక జోస్యాన్ని విని, ఆశతో, తృప్తితో యింటికొచ్చాడు.

"అప్పు దొరికిందా?" అంది భార్య. తల అడ్డంగా తిప్పాడు. తల్లి ఉత్తర క్రియ ఎలా జరిపించాలో అర్ధంకాలేదిద్దరికీ.

భార్య మెళ్లో మిగిలిన ఒక్క గొలుసుతో తల్లి ఉత్తరక్రియలు జరిగి పోయాయి.

ఆ యింటి ఈ యింటి పని చేయటానికి భార్య సిగ్గుపడటంలో, సోమనాథంలోని మనిషి పూర్తిగా మేల్కొన్నాడు. అతనిలోని పౌరుషం విజృంభించింది. చిలక జోస్యం గుర్తుకొచ్చింది "నా కష్టాలు గట్టెక్కుతాయ్" అన్న చిలక మనిషి మాటలు గుర్తుకొచ్చాయి. కానీ ఎప్పటికీ గట్టెక్కుతాయో అతని కా మాటలు స్మృతిలో కాలేదు. చటుక్కున ఓ ఆలోచన తట్టింది.

వెళ్ళి ఒక చిలకని, పంజరాన్ని కొన్నాడు. చిలక్కి చిలక పలుకులు నేర్పాడు. చేయాల్సిన పనులు తర్ఫీదిచ్చాడు ఎందరో అదృష్టాలో కాగితాలమీద, కాస్త మాటల తేడాతో ఒకేవిధంగా వ్రాసి తయారు చేసుకొన్నాడు. మంచిరోజు చూసుకొని ఆ ఊరితో బంధం తెంచుకొన్నాడు.

"ఓయ్– మాట్లాడవేం?" ఉలిక్కి పడ్డాడు సోమనాథం. ఎదురుగ్గా నిల బడివున్న ఓ వ్యక్తి అడుగుతున్నాడు– "జోస్యం చెప్తావా?" ఆ వ్యక్తి మొహంలో ఏదో ఆందోళన, ఆత్రుతా కనిపిస్తున్నాయి.

"అంబ చెప్తుంది. చిలకలో అంబ చెప్తుంది బాబూ అడగండి బాబూ– అడిగి తెల్సుకోండి–

"హాస్పిటల్‌లో దానికి ఆపరేషన్ సవ్యంగా జరుగుతుందా? అది బ్రతుకుతుందా? చెప్పమను చిలకను–" రూపాయినోటు విసిరేస్తూ అన్నాడు ఆ వ్యక్తి.

భార్య.... బ్రతకట.....! సోమనాథం గుండె కొట్టుకొంది. తన భార్య.... తన సీత – తన కొడుకు సత్యం.... అతని బుర్రలో ఆలోచనలు గిరగిరా తిరగసాగేయి. ఎదురుగా రూపాయినోటు రెపరెపలాడింది. ఆలోచనలు నణిచిపెట్టి రూపాయిని తీసుకొని యంత్రం మీద వుంచాడు.

చిలక బయటికొచ్చింది. ముక్కుతో కాగితాన్ని తీసింది. రూపాయినోటుతో పంజరంలో కెళ్ళింది. తలుపులు మూసుకొన్నారు.

చిలక యిచ్చిన కాగితాన్ని ఆ వ్యక్తే మడతవిప్పి చదువుకొన్నాడు. "పట్టిన పీనవదలిపోతుంది. అదృష్టం కల్సివస్తుంది. అనుకొన్న విషయాలు సాధిస్తాయి. మీ సంసారం ఆనందంతో కళకళలాడుతుంది."


"నా భార్య సంగతి లేదేం?"

"పీన వదులుతుంది. సంసారం ఆనందంతో కళకళలాడుతుంది. అంటోంది. చిలక ముక్కులోని అంబ" సోమనాథం జవాబిచ్చాడు.

"అంటే నా భార్య బ్రతుకుతుందనేనా"

"అలాగే అంటోంది చిలకమ్మ."

"నా భార్య బ్రతుకుతుంది.... నా భార్య బ్రతుకుతుంది ...." సంతోషంతో గొణుక్కుంటూ వెడుతున్న ఆ వ్యక్తి వైపలాగే చూస్తూ వున్నాడు సోమ



"నాథం".... అణచిపెట్టిన ఆలోచనలు ఒళ్ళు విరుచుకొని ఉవ్వెత్తుగా లేచాయి.

తను ఆకలితో బాధపడుతూ కూడా వున్నకాస్తా తనకు పెట్టి పడుకొనే సీత, యివాళ ఆకలి జబ్బుతో బాధపడుతూ మందులేక మంచంలో పడింది. ముగ్గురు పుట్టిపోయాక మిగిలిన ఆ ఒక్క నలుసూ, సత్యం, ఆకలికి నకనకలాడుతూ "అమ్మా" అన్నం అంటూ ఆమెను అర్థిస్తున్నాడు. "వస్తాడు బాబూ మీనాన్న బియ్యం తీసుకొస్తాడు వండిపెడతాను" అంటు సరిచెప్తోంది సీత హీనస్వరంతో.... సోమనాథం మనసు బాధతో మూలిగింది. హృదయం "సీతా....సత్యం" అంటూ తల్లడిల్లింది.

చిలక పంజరాన్ని చేతపట్టి, వూరు వదిలిన్నాడు నిర్ణయించుకొన్నాడు – భార్యనింక బాధపెట్టకూడదని. కాని యిక్కడికొచ్చి జీవితాన్ని చిలక జ్యోతిష్యుడుగా స్థిరపర్చుకొన్నాక ఆమెనలాగే సాఫీగానే సాగిపోయింది కొన్నాళ్ళు.

పుట్టిన బిడ్డలు ముగ్గురు వరసగా పుట్టిపోవడంతో ఆ సంసారంలో తిరిగి బాధకే చోటు దొరికింది. మానసిక వేదనతో సీత ఆరోగ్యం దిగజారిపోయింది. ఆ తర్వాత పుట్టిన సత్యం రోగాలను వెంటపెట్టుకొనే పుట్టేడు. తల్లీకొడుకుల మందుల ఖర్చులు – ఆకాశాన్నంటుతూ పెరుగుతున్న ధరలు – తనవృత్తికి తరుగుతున్న విలువ–అతని స్థితిని తల్లక్రిందులు చేశాయి.

మూడు రోజులుగా సీత మంచాన పడింది. తనకు సంపాదన లేదు. ఎవ్వరికీ తిండి లేదు.

"తన భార్య బ్రతుకుతుందా? తన భవిష్యత్తేమిటి?" ఆలోచనతో అతనికి భయమేసింది. ఎవరైనా అయితే ఆ ప్రశ్నలు తనని అడిగి తృప్తిపొందుతారు. కాని తానెవరి నడగటం?

"నా భార్య బ్రతకాలి...బతుకు

డాక్టరు రాసిచ్చిన మందులతో బియ్యంతో కాని యింటి కెళ్ళ కూడదు' అతని ఆశ నిర్జీవమై కళ్ళ ముందు నిల్చింది.

* * *

యన్. జి. ఒ గుమాస్తులా సూర్యుడు క్రమంగా పడమట క్షీణిస్తున్నాడు. జీవితంలోని అస్థిరంగా లోకి అవినీతి వ్యాపించినట్టు చీకటి లోకమంతటా వ్యాపించింది. ధరలు తగ్గుతాయేమోనన్న సామాన్య మానవుడి ఆశలా గుడ్డి దీపాలు వెలుగుతున్నాయి.

సోమనాధం బీడీ ముట్టించి పొగ జోరుగా వదలసాగాడు. హుషారుగా ఈలవేసుకొంటూ సరంజామాను సర్దుకోసాగాడు. పంజరం తీస్తుండగా "రామా ... ఆకలి ..." అంది దీనంగా చిలక.

జాలి వేసింది సోమనాధానికి. తలుపు తీసి బైటికి తీశాడు చిలకను. 'కొన్న కొత్తల్లో ఎంత బాగుండేది చిలక? ఎంత హుషారుగావుండేది? తిండిలేక బాగా చిక్కిపోయింది' అనుకొన్నాడు మనసులో.

"పాలు కావాలా? పండ్లు పెట్టనా?" అన్నాడు సోమనాధం ప్రేమగా. అది నిజమో, హేళనో అర్ధం కాలేదు చిలక్కి. కళ్ళప్పగించి చూస్తోంది అతనివైపు

"ఇవాళ నువ్వెంతో కష్టపడ్డావు. నీ క్కావల్సినవన్నీ పెడ్తా. సరేనా" అంటూ మిగతా సామాను సర్దేసి, పంజరంలో చిలకనువుంచి, మూట చంకకు తగిలించుకొని పంజరాన్ని చేత పట్టుకొని బయలుదేరాడు.

సీతకు పళ్ళు కొన్నాడు. చిలక్కి పెట్టాడు తను టీ తాగుతూ చిలక్కి చిక్కటి పాలు తాగించాడు. మదుపుకొని రేషన్ షాపువైపు నడవసాగాడు హుషారుగా.


"పదిహేను రూపాయలు... అబ్బ ... పదిహేను రూపాయలు!"

"నిజమే! పదిహేనురూపాయలు ఒక్కరోజునఅతడుఅంతవరకేనాడూ సంపాదించలేదు. ఏ క్షణాన ఇవాళ బాగా సంపాదించాలన్న నిర్ణయానికి తను వచ్చాడో, ఆ క్షణాన్నే అదృష్టం తిరిగింది. ఊపిరి సలువుకో నివ్వనంతమంది జనం. కోర్టు కేసులు-వ్యాపారం-పరీక్షలు - ఉద్యోగాలు-ఒకటేమిటి-రకరకాల సమస్యలవాళ్ళు వచ్చారు. అడిగినంత యిచ్చి సంతృప్తిని కొనుక్కు వెళ్ళారు.

తృప్తిగా ఆలోచించుకొంటూ నడుస్తున్న సోమనాధం చటుక్కున ఆగిపోయాడు ఎదురుగా ఇవాళ తన దగ్గరికి మొదట వచ్చిన పెద్ద మనిషి!

"ఏం? జ్యోతిష్యం బాబూ? నీ చిలక చెప్పేదంతా అబద్ధమే కాదా?' కటువుగా అన్నాడా పెద్దమనిషి.

"అబద్ధమా!" ఆలోచిస్తూ అన్నాడు సోమనాధం.



"ఆ శివయ్యగాడు కేసుగెల్చేడు"

"నన్నేం చేయమంటావ్ ?"

"ఓడిపోతాడని చెప్పిందిగా చిలకా ?"

"శని వదుల్తుంది నీకు అదృష్టం వస్తుందన్నది."

"శనెక్కడ వదిలేదు ? అదృష్టం ఎక్కడ వచ్చింది ? కేసుపోయింది. డబ్బు పోయింది" అతని మొహంలో కోపం తాండవించింది.

"ఆవేశపడకు బాబూ. చిలక చెప్పింది అబద్ధం ఎన్నటికీ కాదు. కేసుపోతేనేం ? శివయ్య కేసు గెల్చినంత మాత్రాన బ్రతకాలని ఎక్కడుంది ? నీ సుబ్బులు నీది కాదన్న అపనమ్మకం ఎందుకు ?"

"అంటే శివయ్య చస్తాడా ?"

"చిలక చెప్పిన మాట లేమిటో తెలుసుకో."

"అవును. శివయ్య చస్తాడు. సుబ్బులు నాదవుతుంది..." ఆశగా గొణుక్కుంటూ వెళ్ళాడా పెద్ద మనిషి.

సోమనాథం మొహం నల్లగా మారి చీకట్లో కలిసిపోయింది.

* * *

రేషన్ షాపు తెరిచేవుంది. జనం ఎవ్వరూ లేకపోవటం ఆశ్చర్యంగా వుంది! సోమనాథం లోపలికి వెళ్ళాడు.

కొత్త పన్నులు మీదపడ్డ సామాన్య మానవుడి మొహంలా కొట్టు వెలతెలా పోతూ నీరసంగా వుంది. కొట్లోవున్న ముగ్గురు ఉద్యోగస్తులు ఒకచోట చేరి నవ్వుకొంటూ కబుర్లు చెప్పుకొంటున్నారు.

"బియ్యం కావాలి, ఇస్తారా బాబూ ?"

"లేవు."

"పోనీ గోధుమలు."

"లేవు."

"కనీసం జొన్నలు"

"ఏమీలేవు. స్టాకు లేదు" అన్న బోర్డు చూడలేదుటయ్యా! అన్నీ లేవని నూ నోట చెప్పించుకొంటేనే గాని తృప్తి లేదా ఏమిటి?"

"పోవ్వడకండి బాబూ, మూడు రోజు బట్టి తిండిలేదు."

"సరే... సరే... ఇక కట్టిపెట్టా పో..."

'డబ్బిస్తాను బాబూ...' నోట్లు

అనావృష్టికి
గురియైన
మన దేశ ప్రజలకు
తోడ్పడండి
విరాళాలను
నగదురూపంలో కానీ
వస్తురూపంలో కానీ
ప్రధాన మంత్రి
కరువు సహాయకనిధి
క్యాబినెట్ సెక్రటేరియట్,
రాష్ట్రపతి భవన్,
న్యూ ఢిల్లీ–4 కు పంపండి.
DA 66/F 1

తీశాడు సోమనాథం. చిత్రంగా చూచారతన్ని ముగ్గురూ.

"అయితే డబ్బివ్వకుండా తీసుకుపోయే దారికూడా వుందా ఏమిటి?"

"డబ్బిస్తాట్ట – డబ్బు! డబ్బు మొహం చూడనివాడికి చెప్పినట్లు చెప్తున్నాడు!"

"డబ్బిస్తే సరుకు దొరుకుతుందనుకుంటున్నాడు పిచ్చోడు!"

వాళ్ళ నవ్వులా నాగుపాములై నాట్యం చేశాయి సోమనాథం ముందు! ఇన్నాళ్లు అతను డబ్బుకే బాధ పడ్డాడు డబ్బుంటే తిండి దొరుకుతుందనుకొన్నాడు. కాని డబ్బున్నా, తిండిగింజలకోసం పాట్లు పడక తప్పదన్న విషయం మరిచి పోయాడు.

"వెళ్ళు... వెళ్ళు... సరుకు రెండు రోజులు పోయాక వస్తుంది. అప్పుడు రా పో—"

తల వంచుకొని దీనంగా నడిచి వెళుతున్న అతన్ని పక్క షాపు వర్తకుడు కేకేసి పిల్చాడు.

"బియ్యం కావాలా?"

"ఊ..."

"డబ్బుందా?"

"ఉంటే యిస్తారా?"

"కిలో రెండు రూపాయలు. కావాలా?" రహస్యంగా అడిగాడా వర్తకుడు.



రెండు రూపాయలు! కిలో !. ... కిలో అంతే తమకో పూటకు సరి పోదు. తన తండ్రి రూపాయికి రెండు మానికలు కొనటం, తను రూపాయకు మానిక కొనటం గుర్తు కొచ్చింది సోమనాథానికి. "కాలం ఎంత మారింది." అనుకొన్నాడు విచారంగా! ఎందుకు మారింది? ఎవరివల్ల మారింది?—అన్న ఆలోచన రాలే దతనికి!

"ఏం కావాలా? త్వరగా చెప్పు. మళ్ళీ ఎవరైనా చూస్తే మాట వస్తుంది—"

బ్లాక్ మార్కెట్! చీకటి వ్యాపారం! నిలువు దోపిడి!!!

అవసరంముందు, ఆకలిముందు నీతి నిలువునా తలవంచింది.

అన్యాయం, ఆశల ఎదుట, న్యాయం నాలుగు పల్టీలు కొట్టింది.

స్వార్థంతో పోరాడలేని నిజాయితీ సాష్టాంగ దండప్రణామం చేసింది.

వెలుగును చూచి చీకటి వికృతంగా నవ్వింది!

* * *

ఎంగిలి విస్తరాకు దగ్గర పేచీ వచ్చి రెండు కుక్కలు పెద్దగా అరుస్తూ కొట్టుకొంటున్నాయి. 'అమ్మా—వో కవళం వేయి తల్లీ' అని ఎవరో బిచ్చగాడు దీర్ఘాలు తీస్తు

న్నాడు. ఎవరో వో స్త్రీ రోడ్డు పక్కన నిల్చుని వచ్చే పోయే వాళ్ళని 'వస్తావా' అని వయ్యారంగా అడుగుతోంది. పంపు దగ్గర నీళ్ళకోసం తన్నుకుంటున్నారు కొందరు.

సోమనాధం చకచకా నడుస్తున్నాడు. ఊరికి చివరన అతని నివాసం. గమ్యం దగ్గరికొస్తోంది. ఆత్రుత ఎక్కువ కాసాగింది.

'ఇంట్లో సీత ఎలా వుందో? సత్యం ఏం చేస్తున్నాడో?' ఇదే ఆలోచనలతో యిల్లు చేరేడతను.

'అమ్మా ఆకలి—' గడప తొక్కుతుండగానే సత్యం మాటలు వినిపించాయి.

'వచ్చానురా బాబూ, బియ్యం తీసుకొచ్చా. అన్నం వొండి పెడ్తా' అంటూ లోపలి కెళ్ళాడతను.

'వచ్చారా...' అంటూ బాధగా మూలిగింది సీత.

సోమనాథం చేతిలో పంజరం నేల జారింది.

'ఏమిటి సీతా ఏమయింది? ఎలాగుంది?' భార్య దగ్గరి కెళ్ళేడతను.

పంజరంలోంచి బయట కొచ్చిన చిలక స్వేచ్ఛగా గాలి పీల్చి రెక్కలు 'టపటప' లాడించింది.

సీత మాట్లాడలేదు.

'ఇవిగో సీతా, నీకు పండ్లు. డాక్టరు రాసిచ్చిన టానిక్కు—'

సీత ఆశగా అతనివైపు చూడలేదు. నిరాశగా, నిస్సహాయంగా చూచింది. ఆ తర్వాత సత్యంవైపు చూచింది 'అమ్మా ఆకలే' అన్నాడు తల్లి స్థితి తెలుసుకోలేని వాడు.

సీత కళ్ళల్లోనుంచి నీళ్లురాలేయి

'ఏడవకు సీతా. అన్నీ తీసుకొచ్చాను. చూడు వొక్కమారు.'

సీత వాటిని చూడలేదు. ఇంటి కప్పులోనుంచి దేన్నో చూస్తూ అంది—'ఆకలి ... భయం ... అన్నం ... సత్యం ...'

అంతే. అవే చివరి మాటలు! 'సత్యం' అనేమాట సగంలో వుండగానే ఆమె కళ్లు మూసింది.

ఎందరి భవిష్యత్తులనో చెప్పిన సోమనాథం, తన భార్య యిలా చనిపోవటాన్ని ఊహించలేదు రెండు నిమిషాలు నమ్మలేదు. భార్య చనిపోయిన మాట సత్యము అనే నమ్మకం కలగగానే అతని గుండె బద్దలయింది.

'సీతా ... సీతా ...' అంటూ ఆక్రోశించాడు సోమనాథం.

'ఆకలీ ... ఆకలీ ...' అని బిగ్గరగా అరిచింది అయిదేళ్ళ దిగంబర సత్యం అంతరాత్మ.

'రామా ... రామా ...' అంటూ కిందపడ్డ పండును ముక్కున కరుచుకొని ఎగిరిపోయింది చిలకమ్మ!

***

పొట్టి కథలు

లలిత : నిన్న ఆనంద్ తన్ను పెళ్ళి చేసుకోమనీ, సుఖ పెట్టమనీ బతిమాలాడు.

సుశీల : అలాగా? అయితే, ఆ రెంటిలో ఏది చెయ్య దల్చుకున్నావ్?

* * *

ఒక రైలు పెట్టెలో "దొంగలున్నారు, జాగ్రత్త" అని రాసివున్న చోట దానికింద ఎవరో కొంటె కుర్రాడు "మరి పోలీసులేం చేస్తున్నట్టు" అని రాసి దిగిపోయాడు.

— ఎన్. వి. ఎస్. ఎస్. మూర్తి,
బరంపురం.

* * *

టీచరు కుర్రాడితో :- "నువ్వు ఇంజనీరయ్యేవనుకో. ఏం చేస్తావ్?"

కుర్రాడు :- "వెంటనే చదువు మానేస్తానండి."

* * *

"ఆయన 1942 లో జైలుకెళ్ళాట్ట"

"ఏం? క్విట్ ఇండియా మువ్‌మెంటులో పాల్గొన్నాడా?"

"అబ్బే. ఎవరివో నగలు కొట్టేశాట్ట."

— జి. భాస్కరరావు, తణుకు.

* * *

కొడుకు తండ్రితో :- "నాన్నా, అరణ్యరోదనం అంటే ఏమిటి?"

తండ్రి :- "రోజూ నేను మీ అమ్మ దగ్గిర ఖర్చు తగ్గించమని మొత్తుకోటంలా? అదీ!"

— ఎన్. కె. రామారావు,
నల్లగొండ.

* * *

కోపరేటివ్ స్టోర్సు గుమాస్తాతో ఒక ఆసామీ :—

"సెనగపప్పుందా?"

"లేదు."

"పెసరపప్పు?"

"లేదు."

"కందిపప్పు?"

"లేదు."

"చింతపండు?"

"లేదు."

"మిరపకాయలు?"

"లేవు."

"తాళం కప్పలు?"

"ఉన్నాయి సార్!"

"అమ్మయ్య. అవితీసి స్టోర్సుకు వేసి హాయిగా ఇంటికి పోరాదా నాయనా?"

— కె. జానకిరాం, గుంటూరు.

* * *

"ఎన్నో నెలమ్మా?" అంది పక్కింటావిడ.

"నాకా? పిల్లాడికా?"
"అదేమిటండి?"
"పిల్లాడికి అయిదో నెల నాకు రెండో నెల"

* * *

క్రిక్కిరిసిన బస్సులో ఒకాయనకి తన ప్యాంటు జేబులో ఎవరో చెయ్యి పెట్టినట్టు అనుమానం వచ్చి చటుక్కున ఆ చెయ్యి పట్టుకుని "దొంగ — దొంగ" అని అరిచాడు అంతా "ఏడీ-ఏడీ" అన్నారు తీరా చూస్తే ఆ చెయ్యి ఆయనదే

— సోమిన శివరామప్రసాద్,
రాజమండ్రి

* * *

క్లాసు గోడమీద ఎవరో బొగ్గుతో పెద్దగా "సుబ్బారావు మేష్టారు పిచ్చి వాడు" అని రాశాడు
అది చూసిన ఇద్దరు కుర్రాళ్ళలో ఒకడు "ఎవర్రా, ఇంత మర్యాద లేకుండా రాశాడు?" అన్నాడు
రెండోవాడు "నువ్వే! 'పిచ్చి వారు' అని రాసి వుండాల్సింది" అన్నాడు

— ఎస్ ఎ జి, నూజివీడు

* * *

ఒక పాత ఖైదీని పోలీసు పట్టుకున్నాడు ఖైదీ గొల్లపిల్లాడి పోలీసుతో స్టేషన్‌కి వెళ్ళడానికి ఇష్టపడలేదు "నా ప్లీడరుకు పోలీసు స్టేషనుకు రమ్మని ఫోను చేసి వస్తా" అని పక్క హొటల్లోకి దూరాడు ఆ తరవాత పరారీ అయ్యాడు

ఆర్నెల్ల తరవాత ఆ దొంగనే అదే చోట దొంగతనం చేస్తుండగా ఆ పోలీసే మళ్ళీ పట్టుకున్నాడు. దొంగ మళ్ళీ "నా ప్లీడరుకు" అని మొదలు పెట్టాడు
"ఛత్ నోరుముయ్యి ఈసారి కూడా తప్పించుకుపోదామని చూస్తున్నావా? నీ ఎత్తు? నీ పప్పులు నా దగ్గర ఉడకవ్ నువ్విక్కడే నుంచో నేనే ఫోన్ చేసి వస్తా" అని పోలీసు హొటల్లోకి వెళ్ళాడు

— సి నాగేశ్వరరావు,
చా.. పూర్

* * *

ఒక ఆసామీ హొటల్లో భోజనం ముగించి కౌంటరు ముందు నుంచి వెడుతూ "అబ్బ అన్నంలో రాళ్ళు బాగా వున్నాయండీ" అన్నాడు
"సారీ మీకైనా దొరుకున్నాయ్ థాంక్స్ సార్" అన్నాడు మేనేజరు

— బి కుటుంబరావు, బెల్లంపల్లి

* * *

అడిదం సూరకవి ఒక నాడు వాహ్యాళికి వెడుతుండగా ఒక కుక్క కరవబోయింది వెంటనే పరిగెత్తి, ముందు వెడుతున్న స్నేహితులతో కలుసుకున్నాడు "ఏమిటిలా, గాడిదలా పరుగెత్తుకొచ్చారు" అన్నారు స్నేహితులు
"మందలో కలవటానికి" అన్నాడు సూరకవి

— పసుపులేటి సుధాకరబాబు,
పలమనేరు

***

పనికిరాని పరిజ్ఞానం

మనకి అన్నిటిలోకి దగ్గరగావున్న నక్షత్రం "ఆల్ఫా సెంటారి." ఎప్పుడన్నా అలా షికారెళ్ళి వద్దామనుకుంటే గంటకి ఏడు వందల మైళ్ళచొప్పున ప్రయాణించేసే జెట్ విమానంలో బయలుదేరండి. పదిలక్షల సంవత్సరాలలో చులాగ్గా అక్కడికి చేరుకోవచ్చు.

*

అంగుళం ఎంత పొడుగో తెలుసా? అమెరికాలో అయితే 2.54 సెంటిమీటరు కాని ఇంగ్లండులో 2.53996 సెంటిమీటర్లు మాత్రమే.

*

ఏనుగులు నూట యాభై, రెండువందల ఏళ్ళవరకు కూడా జీవిస్తాయని కొందరు శాస్త్రవేత్తలు చెబుతారుగాని, నూరేళ్ళకు మించి ఏ ఏనుగూ బతికినట్టు దాఖలా లేదు.

*

రోజుకి సుమారు నూరుకోట్ల ఉల్కలు భూమి వాతావరణంలోకి ప్రవేశిస్తున్నాయి. దాదాపు అన్నీ గాలిలోనే మండి బూడిదైపోతాయి.

*

దోమలు బయలుదేరిన చోటునించి 150 గజాల దూరం మాత్రమే ఎక్కడా ఆగకుండా ఎగరగలవు. కాసేపు ఆయాసం తీర్చుకుని, ఏజంతువో, మనిషో దొరికితే కాస దాహం పుచ్చుకుని మళ్ళీ బయల్దేరుతాయి. అందుచేత దోమలకెప్పుడూ 150 గజాల దూరంలో వుండకండి...

*

విజయవాడ రైల్వే ప్లాట్‌ఫారం పొడుగు 2,210 అడుగులు. ప్రపంచంలో దానికంటె పొడుగైనవి నాలుగు మాత్రమే. (కాని, ఇక్కడికి రైలు బళ్ళన్నీ లేటుగా రావడానికి ఇది కారణం కాదుట)

*

ప్రపంచ జనసంఖ్య పెరగకుండా, సరిగ్గా ఇప్పుడున్నంతే వుంచడానికి ఒకటే మార్గం. వందేసిమందికి సరిపోయే రోదసీ నౌక

లను నిర్మించి, ఏమి షానికి ఒకటి చొప్పున ఇతర గ్రహాలకి పంపిం చెయ్యాలి.(ఆ రేటులో మన జనసంఖ్య పెరుగుతోంది మరి!)

*

జంతువులన్నిటిలో అతివేగంగా పరిగెత్తేది చిరతపులి. దాని వేగం గంటకి 84 మైళ్ళు. అతి వేగంగా పోయే పక్షి "స్విఫ్ట్" దాని వేగం గంటకి 200 మైళ్ళు.

*

986
818
969
989
696
616

ఈ సంఖ్యలని మామూలుగాకూడినా పుస్తకాన్ని తల కిందులుగా పట్టుకుని కూడినా 5074 వస్తుంది.

*

బైబిల్‌లో కుక్క ప్రసక్తి 18 సార్లు వస్తుంది. పిల్లి ప్రసక్తి అసలు లేదు.

*

స్పానిష్ భాషలో భార్యకీ, సంకెలకి ఒకటే మాట — "ఎస్పోజా."

*

సంస్కృతానికీ, రష్యన్ భాషకీ దగ్గరి చుట్టరికం. రష్యన్‌ల వోడ్కా ("వొద్‌కా") "ఉదకం" నుంచి వచ్చిన మాటే. వొద్‌కా అంటే చిన్న నీరు అని అర్థం. ఎటొచ్చీ ఉదకం రష్యన్‌లో మద్యపానీయంగా మారిపోయింది రష్యన్‌లో మామూలు నీటిని "వొద్" అని మఱికే అంటారు. ఇది సంస్కృతం "ఉదః" (నీరు) అనే మాట నుంచి వచ్చిందే

ఆ మధ్య వ్యోమగామి కర్నల్ కొమరోవ్ మరణానికి కారణమైన అంతరిక్ష నౌకపేరు "సోయుజ్" ఈ మాటకు కలయిక అని అర్థం. అది "సాయుజ్యం" అనే సంస్కృత శబ్దంనుంచి వచ్చిందే.

*

మన సౌర కుటుంబానికి చెందిన గ్రహాలన్నిటిలోకి చిన్నది బుధగ్రహం (మెర్క్యురీ). దాని వ్యాసం మూడువేల మైళ్ళు. అది సూర్యుడికిఅన్నిటికంటె దగ్గరగా వున్న గ్రహం

అన్నిటిలోకి పెద్ద గ్రహం గురుడు(జూపిటర్) దాని వ్యాసం 88,700 మైళ్ళు.

సూర్యుడికి అన్నిటికంటె దూరంగావున్న గ్రహాలు వరసగా యురేనస్, నెప్ట్యూన్, ప్లూటో. సూర్యుడిచుట్టూ ఒకసారి తిరిగి రావడానికి యురేనస్‌కు 30,687 రోజులు, నెప్ట్యూనుకు 60,127 రోజులు, ప్లూటోకు 90,400 రోజులు పడుతుంది. అంటే అన్నేసి రోజులైతేగాని ఆ గ్రహాలలోని వాళ్ళకి ఒక సంవత్సరం కాదన్నమాట అందుకే అక్కడ దేవతలుంటారని మన వాళ్ళు కల్పించి వుంటారు.

— సేకరణ : బొజ్జా

తీరని వెతలో తీయని గాథలు

సి. ఆనందారామం

[గతసంచిక తరువాయి]

"సంఘం! గుడ్డి సంఘం! ఏదీ అర్థంకాదు. దీనర్థం చేసుకోలేదు."

సంఘాన్ని విమర్శిస్తూ సాగిపోయింది సాయంకాలం

లాభంలేదు. ఈ పని తన ఒక్కదాని వల్లా కాదు. ఇంకొకరిని సాయం తెచ్చుకోలేదు. ఎవరిని పిలవాలి? సిగ్గు విడిచి తన మంచి చెడ్డలు ఎవరికి చెప్పుకోగలదు? అందులోనూ ఇలాంటి విషయాలు!

ఆడపడుచు! ఆ! అదీ! తన ఆడపడుచు రమణిని పిలవాలి తను అనుకోకూడదు, కాని తన ఆడపడుచు రమణి నోరు మహాగట్టిది. ఎక్కడెక్కడి వాళ్ళనూ గడగడలాడించేస్తుంది. అందులోనూ మహా అనుమానపు మనిషి. వాళ్ళాయన పక్కింటావిడని కిటికీలోంచి చూశాడని గొడవ పెట్టుకుని పుట్టింటికొచ్చేసింది అప్పుడెప్పుడో! ఒక్కసారి రమణి నిక్కడికొచ్చి పది రోజుల పాటుండమని ఉత్తరం వ్రాయాలి వస్తుంది తప్పకుండా! వాళ్ళన్నయ్యకి ఆ చెల్లెలంటే తగని ముద్దు అపరిమిత గారాబం.

రమణి కేమీ సిగ్గువిడిచి చెప్పుకోనక్కర్లేదు. అంతా తనే అర్థం చేసుకుంటుంది. అందులో పూర్తిగా మొహమాటం లేని మనిషేమో, మొహం మెదరుగానే ఝాడించేస్తుంది. రమణి ధాటికి కృష్ణవేణి నిశ్చయంగా తోక ముడవాల్సిందే!

ఇంత బ్రహ్మాండమయిన ఆలోచన వచ్చినందుకు తనను తానే అభినందించుకొని వెంటనే ఉత్తరం రాసింది రమణికి

"డియర్ రమణీ!

నాకు నిన్ను చూడాలని చాలా కోరికగా ఉంది. ఎప్పుడూ నువ్వే, నీ మాటలే గుర్తొస్తున్నాయి. నువ్వొస్తే నా ప్రాణానికి ఎంత హాయిగా ఉంటుందో అనిపిస్తుంది. నా దిగుళ్ళన్నీ తీరిపోతాయనిపిస్తుంది. వీలయినంత త్వరలో రా!

సీరియల్

నీ కోసం ఆత్రుతతో ఎదురు చూస్తుంటాను. తప్పకుండా రావాలి.

నీ

వదిన

సరళ...'

ఉత్తరం చదువుకుని పొంగిపోయింది రమణి. వదిన అంత చదువుకున్నా గర్వంలేదు. తనంటే ప్రాణం విడుస్తుంది. సమాధానం వ్రాసింది వెంటనే!

'మహాలక్ష్మి సమానురాలైన వదినకు నమస్కారాలు. నీ ఉత్తరం అందింది. ఇక్కడ నాకి ఇంట్లో క్షణం కూడా తీరికుండదు. నేను లేకుండా ఒక్కరోజు గడవదు. అయినా సరే! నువ్వు రమ్మని రాశాక రాకుండా వుండలేను. చింతకాయ పచ్చడిలో గింజ తీసుకోవాలి. నిమ్మకాయ తిరగ కలపలేదు. స్టోరు రూంలో బూజు అలాగే వున్నాయి. ఏదెలా ఉన్నా సరే, రేపే బయలుదేరి వచ్చేస్తున్నాను.

నీ మరదలు

రమణి...'

జరిగిన కథ

సరళ పేరు పొందిన రచయిత్రి. సాహిత్యాభిరుచి కలిగిన రావును ఆమె ప్రేమించింది కాని అతనికి ఆమెపట్ల రచయిత్రిగా పెద్ద గౌరవంలేదు. అతని విమర్శలకు ఆమె అహం దెబ్బతింటుంది. రావుమీద కసి తీర్చుకోవడానికి సుదర్శనాన్ని పెళ్ళి చేసుకుంటుంది సుదర్శనం ఆమెను స్త్రీగా కాక రచయిత్రిగానే చూస్తాడు పత్రికలు చదవనివ్వడు ఏ పనీ ముట్టుకోనివ్వడు. ఇంట్లోంచి కదలనివ్వడు. ఎప్పుడూ ఏదో రాస్తూ వుండాలంటాడు. ఇంట్లో పని చేయడానికి అందగత్తె కృష్ణవేణి వుంది. ఆమె, తన భర్త చనువుగా వుండడంచూసి సరళ మనస్సు మండిపోతూ వుంటుంది. రాను రాను జీవితమే దుర్భర మవుతుంది.

సంతోషంతో ఉక్కిరిబిక్కిరవుతూ ఉత్తరం సుదర్శనానికి చూపించిందిసరళ.

సుదర్శనం వెలవెల పోయాడు.

'రమణి ని రమ్మని వ్రాశావా?'


'అవును వ్రాశాను. ఏం?'

'దానిదంతా చాదస్తం. అదొస్తే నువ్విలా వ్రాసుకుంటూ కూర్చుంటే సహించలేదు.'

సరళ లోలోపల పొంగిపోయింది.

'పోనిస్తురూ! కొన్ని రోజులపాటు నా రచన పోతే పోయింది లెండి ఏం చేస్తాం?'

సుదర్శనం స్టేషన్ కెళ్ళి రమణిని వెంటపెట్టు కొచ్చాడు.



రమణి, సరళ నాప్యాయంగా కౌగలించుకుంది. వెంటనే కృష్ణవంక తిరిగింది.

"కృష్ణా! ఎన్నాళ్ళకు చూశానే, నిన్ను!"

"రమణీ! ఇన్నాళ్ళకు గుర్తొచ్చాన కదూ!"

"ఎప్పుడూ గుర్తొస్తూనే ఉంటావే!"

"నాకు ఎప్పుడూ నీ ధ్యాసే!"

"అబ్బ! ఇప్పటికి చూట్టం పడింది."

"ఇన్నాళ్ళకయినా చూడగలిగాను."

"ఎంత చిక్కిపోయావ్ ?"

"బొత్తిగా నీరసపడిపోయావ్!"

సరళ బొమ్మయిపోయింది రమణీ, కృష్ణవేణీమధ్య ఇంతటి ప్రేమాభిమానాలున్నాయా? . .

"కృష్ణాదిన మా ఇంట్లో కొంత కాలం ఉందోదినా! నేన బలవంతపెట్టి ఉంచుకన్నానే! ఎంత మంచి

దనుకున్నావ్! నూరు మందిలో ఒక్కళ్ళు కూడా ఉందరు అలాంటి వాళ్ళు. నేను చెప్పటమెందుకే నీకూ తెలునుగా!"

"అవునవును-తెలును - తెలును."

నవ్వరాని నవ్వుతో అంది సరళ:

రమణి ఏదో గలగల మాట్లాడేస్తోంది.

పక్కింటి సత్యవతిని గురించీ. ఎదురింటి అల్లరి పిల్లాడు రా

బాబును గురించీ గింజ తియ్యని చింతకాయ పచ్చడి గురించీ — వింటోంది సరళ ఓపిగ్గా.

ఆ మరువాడు ఆదివారం

సరళ వంటింట్లోకి రాబోయింది. యధాప్రకారం కృష్ణవేణి అడ్డు తగిలింది.

"నీకెందుకు సరళక్కా! నేను చూసుకుంటాలే! నువ్వు ప్రాముకో!"

రమణి రంగంలో కొచ్చింది.

"చాల్చాలే కృష్ణాది...! ఆవిడ సంసారం ఆవిడని చేసుకోనివ్వక నీ ఇదేమిటి మధ్యలో? ఎన్నాళ్ళు చేస్తావిటి?"

కృష్ణ ఒక్కసారి సరళవంక చూసి పక్కకు తప్పుకుంది.

సంతోషంగా సరళ వంటింట్లో కొచ్చింది. రమణితో ఏవేవో కబుర్లు చెప్పుతూ వంట మొదలు పెట్టింది.

"రమణీ! పేకాడతావా..."

ఏం తోచని సుదర్శనం పిలిచాడు.

"ఓ వదినూ" రమణి బయటికి వెళ్ళిపోయింది. కృష్ణవేణి ఒక్కదే ఊరుకుని సరళకెంత చికాగ్గా వున్నా "అదలా య్యి ఇదిలా చెయ్యి" అని ఉపదేశాలు ఇస్తూనే ఉంది.

అంతలో రమణి "కృష్ణా!" అని కేక పెట్టింది. కృష్ణవేణి వెళ్ళిపోయింది.

సరళ తేలిగ్గా ఊపిరి పీల్చుకుంది

కాస్సేపట్లోనే రమణి వంటింట్లో కొచ్చింది.

"వచ్చేశావేం?"

"ఏం చెయ్యమంటావ్? నేనోడిపోతున్నాను అందుకే నా ఆట కృష్ణాదిన్నాడమని వచ్చేశాను. కృష్ణాదిన పేక భలే ఆడుతుంది! ఇంక అన్నయ్య ఓడిపోక తప్పదు. ఒకసారి మా వూళ్ళో నేను కృష్ణాదినా పేకాడాం—అప్పుడు [illegible]"

సరళ జ్ఞాపకం [illegible] పని చెయ్యటం [illegible] నేరాయి [illegible] తరువాత రమణి [illegible] ఒనవడలేదు.

* * *

"ఎక్కడికీ [illegible] వన్నయ్యా! రేపెళ్ళిపోవాలి" దిగాలుగా అంది రమణి


"రేపే వెళ్ళిపోవాలా?"

"అవును రేపే వెళ్ళిపోవాలి. మళ్ళీ వస్తాగా! వస్తూనే ఉంటాను! అన్నయ్యోయ్! ఇప్పుడు [illegible] కు చీరా గిరా ఏం కొనబోకు. అక్కడ మా అత్తగారు వాళ్ళూ 'మా అన్నయ్య ఏం పెట్టాడని అడుగుతారు [illegible]! ఏదో చెప్తాములే! [illegible] బోలెడు ఖర్చులు. చీటికీ మాటికీ వచ్చేవాళ్ళకి ఎంతకని కొంటావే!"

సుదర్శనం కంగారుగా లేచాడు.

"అవసరమని గిరకదూ! నీకు చీర కొనాలి. రా కొనుక్కుందాం!"

"ఎందుకన్నయ్యా! చెప్తేవినవు. పరేలే! నీమనను కష్టపెట్టుకుంటావ్.



కృష్ణాదిన్నీ తీసికెళ్ళు – నేను సరళాదినతో ఉంటాలే! పాపం సరళాదిన నా కోసం బెంగ పెట్టుకుని రమ్మని రాసింది. నా మాటలే విని పిస్తున్నాయట! నేనొస్తే తన ప్రాణానికి హాయిగా ఉంటుందట! పాపం. మళ్ళీ ఎలాగూ రేపెళ్ళి పోతున్నాను, ఇవాళైనా నేనూ, సరళాదినా కబుర్లు చెప్పుకుంటాం. నువ్వూ కృష్ణాదినా వెళ్ళిరండి."

"నా ఎన్నిక నువ్వు మెచ్చుతావో లేదో!" అంది కృష్ణ–

"సరి! సరే! నువ్వెన్నటం నేను మెచ్చుక పోవటమూనా? నా కంటె నీకే బాగా తెలుసు వెళ్ళు–వెళ్ళు."

సుదర్శనం కృష్ణా వెళ్ళిపోయారు.

"వదినా! మళ్ళీ ఎన్నాళ్ళకు చూస్తానో నిన్ను – నాకోసం వాచి పోయావని నీకోసం ఉండిపోయాను వదినా! చీరదేముందిలే! అయినా కృష్ణ మంచిచీరే కొంటుందిలే, దాని కన్నీ తెలుసు–ఆ మధ్య ఏమయిందను కొన్నావొదినా! మా ఇంటి పక్క కొక అభినవ మధురవాణి వచ్చి చేరిందిలే! ఇంక చూసుకో నా అవస్థ. ఈయన బయటుంటే ఆవిడ బయట. ఆవిడ దొడ్లో వుంటే – ఈయన దొడ్లో. ఒకరిని చూసి మరొకరు చిరునవ్వులు, ఈలలు! తలపగిలి పోయిందనుకో కృష్ణను పిలిపించాను పాపం నా అవస్థ విని చూసి జాలిపడింది. ఆ మరునాటినుంచీ

ఆ మధుర వాణిని పిల్లిమీన పెట్టి ఎలుకమీద పెట్టి తిట్టడం మొదలు పెట్టింది. కృష్ణ భలే ఉడుకుతుందిలే! దెబ్బలాట్టానికి వీలుండ కూడదు. స్పష్టంగా అనదు. భలే దారుణంగా తిట్టేది, నాకే ఆశ్చర్య మయ్యేది. దాంతో వాళ్ళు ఇల్లే ఖాళీ చేసి వెళ్లి పోయారు. పీడవదలి పోయి ది, నా చర్మం వలిచి చెప్పులు కుట్టిచ్చినా, కృష్ణాదివ ఋణం తీర్చుకోగలనా, సరళాదినా?"

"గుండె తొలిచి చెప్పులు కుట్టిచ్చినా తీర్చుకోలేవు."

"గుండె తొ ల వ టం ఏ వి టొదినా?"

"అదే! చెప్పులు—చర్మం—మధుర వాణి—బాధ."

"నువ్వు భలే దాని వొదినా!"

పకపక నవ్వింది రమణి.

10

రావు వచ్చాడు.

"కంగ్రాచ్యు లేషన్స్ సరళా! నీ నవల చాలా బా గుం ది ఇంత త్వరలో నువ్వింతగా ఇంప్రూవవు తావని అనుకోలేదు. చక్కగా నీ లోపాలన్నీ నవ్వే అర్థం చేసుకుని సవరించుకుంటున్నావు. ఒకనాడు నీ రచన బాగాలేదని అన్నంత మాత్రాన కోపం తెచ్చుకునే నువ్వు; ఈనాడు నీ రచనలో మంచి చెడ్డలని నువ్వే విమర్శించు కోగలుగు తున్నావంటే చాలా సంతోషంగా ఉం ది. ఒక రకంగా నీ సక్సెస్‌కి ఈ ఆత్మ విమర్శే కారణం—ర చ యి త ల కు "అహం"తోపాటు ఆత్మవిమర్శకూడా ఉండాలి.

సరళముఖం వెలిగి పోయింది. అంత క్రితంవరకూ మనసును దొలి చేస్తున్న సమస్యలన్నీ మటుమాయ మయి పోయాయి.

"థాంక్యూ రావ్! థాంక్యూ — ఇంతవరకూ నువ్వు నా రచన నొక్క టైనా మెచ్చుకోలేదు. ఇన్నాళ్ళ కయినా నీ మెప్పు పొంద గలిగిన రచన చెయ్యగలిగాను."

"కానీ, సరళా!..."

"అదిగో! మళ్ళీ కాని... అంటున్నావా?"

అని ఊరుకుంది సరళ.

నవ్వాడు రావు.

"ఏం లేదు, సన్నివేశానికి తగి నట్లు శైలి మార్చుకోవటంలో ఇంకా నువ్వు బాగా ఇంప్రూవ వ్వాలి. నీ శైలి ఇంచుమించు అన్ని సన్ని వేశాల్లోను ఒకలాగే ఉంటుంది."

ఏదో సమాధానం చెప్పబోయిన సరళ హాల్లోంచి గట్టిగా వినిపిస్తూన్న రమణి గొంతు విని ఆగిపోయింది.

"—అయితే మాత్రం? ఏదైనా రక్తసంబంధమా? ఒక ఆఫీసులో కలిసి పనిచేసినంత మాత్రంచేత ఇ త చను వొచ్చేస్తుందా? ఇంకా ఆ ఆఫీసులో బో లె డు మం ది పనిచేస్తున్నారు!

వాళ్ళందరితోనూ ఈవిడకి చనువు లేదేం? ఈయనొక్కడూ ఇంత స్నేహితుడెలా అయ్యాడు? అలా చొరవగా సరాసరి ఆ గదిలోకెళ్ళి పోవటమేమిటి? మిగిలిన వాళ్ళ లక్ష్యమే లేకుండా వాళ్ళిద్దరూ అలా కబుర్లాడేసుకోవటమేమిటి?"

"నీకు తెలీదు రమణీ! ఆ రావు రచనల్ని చక్కగా విమర్శిస్తాడు. సరళ అతనితో రచనల్ని గురించి చర్చిస్తూ ఉంటుంది అప్పుడప్పుడు — గట్టిగా అనకు. వింటే బాగుండదు."

నెమ్మదిగా నచ్చచెప్పటానికి ప్రయత్నిస్తున్నాడు సుదర్శనం.

"అవునవును. చెయ్యటానికి బాగుంటుంది. వినటానికి బాగుండదు. పెద్ద ఆయన విమర్శించేదేమిటన్నయ్యా! నేనూ విమర్శిస్తాను. రచనల్నే కాదు. బ్రతుకుల్నే విమర్శిస్తాను నువ్వు మెత్తని వాడివి గనుక ఆవిడగారి ఆటలు సాగుతున్నాయి. మరో మొగాడయితే మక్కెలు విరగదన్నును. నా కెందుకులే! మీరూ మీరూ ఒకటి మధ్యన నేనే పరాయిదాన్ని. కానీ అన్నయ్యా! నీ మేలు కోరేదాన్ని గనుక చెప్తున్నాను కావాలంటే వాళ్ళిద్దర్నీ వేరే కాపురం పెట్టమను కాని, ఇలా నిన్ను అల్లరి పెట్టొద్దను."

"అబ్బబ్బ! ఊరుకో రమణీ! ఆయనకు వినపడుతుంది" గాభరాగా అన్నాడు సుదర్శనం.

"వినపడనీ! బుద్ధొస్తుంది. స్వతహా బుద్ధిలేని వాళ్ళకి పరోకళ్ళు బుద్ధి చెప్పాలి."

రావు చటుక్కున లేచాడు. అతని పెదవులు ఉద్వేగంతో వణికి పోతున్నాయి.

"గుడ్‌బై సరళా! నేను రానంటూంటే తీసుకొచ్చావు! పోనీలే! నిన్నేమీ అనను. నాదే తప్పు. గుడ్‌బై! ఇంక మీదట మనం కలుసుకోము..." విసురుగా వెళ్ళిపోయాడు రావు. కసికసిగా మెటికలు విరిచింది రమణి. తెల్లబోయి కూచున్నాడు సుదర్శనం. తన కాగితాల కేసి తల కొట్టుకుంది సరళ.

ఆ సాయంత్రమే ప్రయాణమయి పోయింది రమణి.

ఎలాగో గొంతు పెగుల్చుకొని

ఒక పిసినారి మొగుడు భార్యకి జబ్బుచేస్తే డాక్టరు దగ్గిరికి తీసికెళ్లాడు. డాక్టరు ఆమెని పరీక్షచేసి "ఈవిడకి చిన్నప్పుడే టాన్సిల్స్ తీసేసి వుండాల్సింది" అని చెప్పాడు.

ఆపరేషన్ తరవాత మొగుడు బిల్లును మామగారికి పంపించాడు

"ఇంకో రెండు రోజులుండు రమణీ!" అంది సరళ

"ఎందుకమ్మా! నే నేమైనా రచయిత్రినా? విమర్శకురాలినా? నే నుంటే ఏం లాభం? బుద్ధి తక్కువదాన్ని గనుక నువ్వు రమ్మని రాయగానే చింతకాయ పచ్చడో గింజ అయినా తియ్యకుండా వచ్చాను. బుద్ధొచ్చిందమ్మా! బుద్ధొచ్చింది."

టపటపలెంపలు వాయించుకుంది రమణి. మాట్లాడలేక బొమ్మలా నిలుచుండిపోయింది సరళ.

దక్షిణాఫ్రికాలో ఒక తెగ వారికి దీర్ఘోపన్యాసాలంటే అసహ్యం. వారి సమావేశాలలో వక్తలు ఒంటి కాలి మీద నిలబడి ఉపన్యాసాలిస్తారట. అలా నిలబడ గలిగినంతసేపే వక్తలు ఉపన్యసించాలి. నిలబడలేక పొరపాటునైనా రెండో కాలు నేలమీద ఆనించారా, ఉపన్యాసాన్ని ఆపు చేయవలసిందే.

మన రాజకీయ నాయకులకి కూడా ఇలాంటి నిబంధనే ఏదో పెడితే బావుంటుంది.

బయలు దేరబోతూ, అన్నను కౌగిలించుకుని బావురుమంది రమణి

"నీ బ్రతుకిలా అయిపోతుందని ఎన్నడూ అనుకోలేదన్నయ్యా!"

గుడ్లప్పజెప్పి నిల్చున్నాడు సుదర్శనం. రమణి కృష్ణవేణివైపు తిరిగింది చటుక్కున. కృష్ణవేణి పైటచెంగు కళ్ళకడ్డం పెట్టుకుంది.

"వదినా! కృష్ణా! నువ్వు దేవతలాంటి దానివి. మా అన్నయ్యను నీకప్పజెప్పుతున్నాను. మిగిలిన వాళ్ళందరికీ రచనలూ, విమర్శలూ, విమర్శకులతో చర్చలూ—అన్నయ్య వచ్చాడో, బ్రతికాడో చూసేటందుకు తీరిక ఉండదు. కాస్త ఓ కంట కనిపెట్టి చూడమ్మా! పాలముంచినా, నీటముంచినా నీదే భారం. నాకూ ఇక్కడే ఉండి పోవాలనుంది అన్నయ్యమీద జాలితో. కానీ, అందరూ సంసారాలు వదులుకోగలరా? అది కొందరికే చెల్లింది."

పైట చెంగుతో ముఖమంతా తుడుచుకుంది రమణి.

"అంతగా చెప్పాలా రమణీ! నాకు మాత్రం బావ పరాయివాడా? నాలుగువేళ్ళు విడిచిన మేనత్త కొడుకేగా! ఈ జన్మకి ఈ బరువు మొయ్యక తప్పదు రమణీ!"

బరువుగా వాగ్దానమిచ్చింది కృష్ణవేణి.

రమణిని దగ్గరుండి సాగనంపి సరళ దగ్గిరకొచ్చాడు సుదర్శనం.

సరళ వెక్కి వెక్కి హృదయ విదారకంగా ఏడుస్తోంది.

సుదర్శనానికి చాలా జాలేసింది

"ఏడవకు సరళా! ఏడవకు! నీ బాధ నాకు తెలుసు ఇంకోసారి నీకిలాంటి బాధ కలగనియ్యను"

సరళ రివ్వున తలెత్తింది

"నా బాధ మీకు తెలుసా? నా ఆవేదన మీ రర్థం చేసుకున్నారా?"

"ఎందుకు తెలీదు సరళా? రచయిత్రికి తన రచన కాటంకం కలగటం కంటె ఎక్కువ బాధవుంటుందా? ఈవారం రోజులుగా నీరచన సాగనే లేదు. మరి నీకు బాధగా ఉండదూ?

నన్ను నమ్ము ఇంకమీద నీ రచనకెలాంటి ఆటంకమూ"

సుదర్శనం మాటలు పూర్తికాకుండానే అక్కణ్ణుంచి పారిపోయింది సరళ

11

"వంకాయకూర చాలా బాగుంది కృష్ణా! ఎంత చక్కగా వండుతావ్! అందుకే నువ్వెక్కడికైనా వెళ్తావంటే నాకు భయం"

భోజనాల దగ్గిర కృష్ణవేణిని మెచ్చుకున్నాడు సుదర్శనం

మరే, "పాపం ఎక్కడికీ వెళ్ళకుండా, ఇక్కడేఉండి నీకు వంటలు వండి పెడ్తూ కూర్చుంటాను"

వెక్కిరించింది కృష్ణవేణి.

"ఎక్కడికెనా వెళ్తానంటే మాత్రం వెళ్ళనిస్తానా?"

"అంతా నీ యిష్టమే!"

"కాకపోతే?"

"సరే అయితే! రేపే వెళ్ళిపోతున్నాను ఎలా అవుతావో అనుకో!" గంభీరంగా అంది కృష్ణవేణి


"ఆ! ఆ! తమాషాకన్నాను కృష్ణవేణీ! నీకు పుణ్యం ఉంటుంది— నువ్వెళ్ళకు వెళితే వంటెవరు చేస్తారు? చేసినా, ఇంత రుచిగా ఎలా ఉంటుంది?"

"అవీ, అలాగా ప్రతిమాలు పోవాలి కాని..."

"ఒకసారి కాదు. కోటి సార్లు ప్రతిమాలుకుంటాను."

కృష్ణ విజయ గర్వంతో, పక పక నవ్వింది.

సరళ మనసు కుత కుత ఉడికింది.



సుదర్శనానికి కృష్ణపట్ల ఇంతటి వ్యామోహానికి కారణం వంటకూడా నన్నమాట! ఒకసారి కృష్ణవంటంతా తగలబెడితే, అప్పుడేమంటాడు సుదర్శనం? కానీ. అదెలా సాధ్యం? తనకు కృష్ణంటే ఎంతకోపంగా ఉన్నా, కృష్ణవంట బాగుండదని అన లేదు ఎలా? ఒక పని చేస్తేసరి. అదేదో సినిమాలోలా కృష్ణకు తెలియకుండా కృష్ణ వంటలో ఉప్పు కలిపేస్తే? అవకాశం దొరకాలి. కాచుకోగా కాచుకోగా ఒకనాడు అవకాశం దొరికింది సరళకి - గబగబ కూరలలో, పచ్చళ్ళలో అన్నింట్లోనూ కాస్త ఉప్పు కలిపేసింది సరళ -

భోజనాల దగ్గర అన్నం కలిపి తింటూన్న సుదర్శనం ముఖంలోకి చూస్తూ భోజనం చెయ్యటం మరిచి పోయింది సరళ

ఒక్క కేక పెట్టాడు సుదర్శనం.

పొంగిపోయింది సరళ.

విస్తుపోయింది కృష్ణ

"నేనే గెలిచాను కృష్ణా! నేనే గెలిచాను. నువ్వే ఓడిపోయావు" సంతోషంతో గట్టిగా అంటున్నాడు సుదర్శనం.

తనూ కొంచెం కూర తిని తెల్లబోయింది కృష్ణవేణి.

ఏదీ అర్థంకాక తెల్లబోయింది సరళ.

"సరళా! నిన్న ఏం జరిగిందో తెలుసా! కృష్ణ పేకాటంతా దొంగాట చేసింది. నాకు కోపమొచ్చి తన ముక్కలన్నీ చింపేశాను." కృష్ణ కూడా కోపమొచ్చింది"

"నీకు మరీ కారం పాలెక్కువవుతోంది. ఉండు. రేపట్నుంచీ చప్పిడి

వంటలు చేస్తాను" అంటూ బెదిరించింది.

"నీ తరంకాదు. నువ్వు చెయ్యాలనుకున్నా వంట పాడు చెయ్యలేవు" అన్నాను.

"అలాగేం! అయితే చూడు! రేపు రెండింట్లోనూ ఉప్పుండదు."

"పందెం!"

"సరే పందెం! ఎంతెంత?"

"నే నోడిపోతే, నీకు మంచి కంచి పట్టుచీర కొంటాను. నువ్వోడిపోతే, మళ్ళీ పోతాను, పోతానని బెదిరించకుండా ఇక్కడే ఉండిపోయి బుద్ధిగా వంట చెయ్యాలి."

"సరే!"

—అలా పందెం వేసుకున్నాం. తిని చూడు! ఎందులో నయినా ఉప్పు తక్కువయుందేమో? నేనే గెలిచాను. నాకు కంచి చీర కొనటం తప్పిపోయింది. కృష్ణకు వంట తప్పలేదు."

మళ్ళీ పక పక నవ్వాడు సంబరంతో సుదర్శనం.

"నా కర్మ అసలు వెయ్యకూడదనుకున్నాను. పోనీ, ఒక్కవిసరేద్దామని మళ్ళీ వేశాను. అలవాటయిపోయినచెయ్యి, సమంగా పడిపోయినట్టుంది. నా నుదుట వంట రాసిపెట్టుంటే అలాకాక ఇంకెలా జరుగుతుంది?"

కులాసాగా నవ్వేసింది కృష్ణవేణి.

నవ్వటానికి ప్రయత్నిస్తే గుండెల్లో ఏడుపు బయటికొచ్చేస్తుందేమోనని తలవంచుకుని గబ గబ తినేసింది సరళ.

తన గదిలోకి పారిపోయింది. కాగితాలు ముందుకు లాక్కుంది. తన భర్తను వలలో వేసుకున్న జాణ నుండి తన భర్తను చాకచక్యంతో విడిపించుకొన్న ధీరవనిత గాథ వ్రాయటం ప్రారంభించింది.

12

ఆలోచించి ఆలోచించి సరళ అలిసిపోయింది. లాభంలేదు. ఇక ఈ ఇన్‌డైరెక్ట్ మార్గాలు వదిలెయ్యాలి. డైరెక్ట్‌గా కృష్ణని అడిగెయ్యాలి. అభిమానం వదులుకొని తన స్థానం తన కియ్యమని అడగాలి.

"కృష్ణా!"

"ఏం సరళక్కా?"

"నేనూ ఆడదాన్నే కదూ!..."

"ఆ అనుమానం ఎందుకొచ్చింది సరళక్కా! కాస్త బక్కపలచగా ఉంటావంతేకాని..."

"అదికాదు..."

కోపంగా అడ్డుతగిలింది సరళ.

"ఏమిటి సరళక్కా!"

"నాకు వంట చెయ్యాలనీ, ఇల్లు చూచుకోవాలనీ ఉంటుంది. ఈ పనులన్నీ నువ్వుచేస్తుంటే చాలా కష్టంగా ఉంటుంది. నేనే చూసుకుంటాను. నువ్వు కల్పించుకోకు"

(సశేషం)

చిట్టికధలు

గొప్ప సిద్ధాంతం

షేక్స్పియర్ నాటకాలు షేక్స్పియర్ రాయలేదని చాలా కాలంగా కొంతమంది నమ్ముతున్నారు. ఈ విషయమై ఎన్నో ఉద్గ్రంథాలు వెలువడ్డాయి కూడా.

సర్ ఫ్రాన్సిస్ బేకన్ రాశాడని కొందరంటారు.

సర్ వాల్టర్ ర్యాలీ రాశాడని ఇంకా కొందరి నమ్మకం.

క్రిస్టఫర్ మార్లో రాసివుంటాడని మరికొందరి విశ్వాసం.

ఇలా ఎవరికివారు ఎన్నోరకాలుగా అభిప్రాయాలు వెలిబుచ్చారు.

ఏ విలియం షేక్స్పియరో రాశాడని మనం అనుకుంటున్నామో ఆ విలియం షేక్స్పియర్ ఆ నాటకాలు రాయలేదని, అదేపేరుగల ఇంకో రచయిత రాశాడని నమ్మేవాళ్ళుకూడా వున్నారు.

పాతికేళ్ళపాటు షేక్స్పియర్ నాటకాలని, అతని కాలాన్ని గాఢంగా పరిశోధించిన ఒక ప్రొఫెసరు ఆ మధ్య ఒక కొత్తసిద్ధాంతం లేవదీశాడట. షేక్స్పియర్ నాటకాలను మొదటి ఎలిజబెత్ రాణి రాసిందని అతని థీసిస్

ఈ సంగతి విన్న మరొక ప్రొఫెసర్ నిర్ఘాంతపోయాడు.

"హామ్లెట్, లియర్, ఒథెల్లో, మెక్బెత్ లాంటి మహత్తర నాటకాలను ఒక స్త్రీ రాసిందంటే ఎవరు నమ్ముతారు?" అని ఈ ప్రొఫెసరు ఆ ప్రొఫెసరుని నిలేసి అడిగాడు.

మొదటి ప్రొఫెసరు "ఆ. అక్కడే వుంది, నా సిద్ధాంతంలోని గొప్పదనం; ఎలిజబెత్ రాణి అసలు స్త్రీ కాదనే నిరూపించబోతున్నాను" అన్నాడట

* * *

ఎవరు రైటు?

1873 ప్రాంతాలలో అమెరికాలో ఒక బిషప్ ఒక కాలేజి ప్రిన్సిపాల్తో మాట్లాడుతూ "శాస్త్రవేత్తలు కనిపెట్టదగిన కొత్త విషయాలన్నీ కనిపెట్టేశారు. ఇక కనిపెట్టవలసిన యంత్రాలు గాని, కొత్త విజ్ఞాన రహస్యాలు గాని లేనేలేవు" అని మొండిగా వాదించాడట.

కాలేజీ ప్రిన్సిపాలు మాత్రం "మీరన్నది సరికాదు. మరొక యాభై ఏళ్ళలో మానవులు పక్షులవలె ఆకాశంలో ఎగరగలరు" అన్నాడు

వినరాని మాటలు వింటున్నట్లు బిషప్ విభ్రాంతిపోయాడు. "ఆకాశంలో ఎగరడం దేవతలు మాత్రమే చేయ దగినవని మీరు పాపపు మాటలు మాట్లాడుతున్నారు" అని ఆయన ప్రిన్సిపాల్‌ను మందలించాడు.

ఆ బిషప్ పేరు మిల్టన్ రైట్. అతని కొడుకులిద్దరు అప్పటికి చిన్న పిల్లలు. ఒకడి పేరు ఆర్విల్ రైట్, మరొకడి పేరు విల్బర్ రైట్.

* * *

డిప్లొమసీ

కిందటి శతాబ్దంలో బ్రిటిష్ ప్రధాన మంత్రులుగా పనిచేసిన గ్లాడ్‌స్టన్, డిస్రేలీలు రాజకీయంగా బద్ధశత్రువులు. ఒకనాడు గ్లాడ్‌స్టన్ ఒక అందమైన యువతిని తనతో డిన్నర్‌కు తీసుకు వెళ్లాడు. ఆ మర్నాటి రాత్రి ఆమెకు డిస్రేలీ డిన్నర్ ఇచ్చాడు. వారిద్దరిని గురించి ఆమె అభిప్రాయాన్ని ఒకరు అడగగా ఆమె ఎవరిని నొప్పించడానికి ఇష్టంలేక ఇలా అన్నదట :-

"నేను గ్లాడ్‌స్టన్ పక్కన కూర్చున్నంతసేపు అంత తెలివైనవాడు ఇంగ్లండులో లేడనిపించింది. మర్నాడు డిస్రేలీ పక్కన కూర్చున్నప్పుడు నా అంత తెలివైంది ఇంగ్లండులో లేదనిపించింది.

***

క్షేమంగా యిబ్బంది లేదని తొత్ప ం బకోటలో చేదబావి వుంది. నిక్షేపంగా స్నానం చేయవచ్చు. పైగా నాకు వార్డ్ అప్పగించి రిటైరైపోయిన ప్రధానోపాధ్యాయుడు, పై అధికారులకు సుష్టుగా భోజనం పెట్టి, చక్కగా ఆతిథ్య మర్యాదలు నెరపే సత్సంప్రదాయాన్ని ఇక్కడ సుస్థిరం చేసిపోయాడు.

గొర్రెల గోత్రాలుగొల్లవాళ్ళకు,



గొల్లల గోత్రాలు గొర్రెలకు తెలిసి వుండడం సముచితమే! ఈ పరస్ప రావగాహనకు తోడ్పడవలసినవాడు రంగసామి. ఆ రోజు మధ్యాహ్నం భోజనమైన తరువాత మెల్లగా అతణ్ణి ముగ్గులోకి దించి చూదాను.

"అయ్యగారు అగ్గిరాముడటగా! హత్రం లోపం కనిపించిదా యిక అగ్గిపైన గుగ్గిలమేనట! తెన్నకోగా విన్నాను. నిజమేనా రంగసామీ!"

"అబ్బే అగ్గిరాముడూ కాదు,

డార్విన్ మహాశయుడైనా యింతటి మహత్తర సత్యాన్ని కని పెట్టి వుండడు!

"మనిషే ననుకో! నేను కాదన్నానా రంగసామీ! ఆకారాన్ని బట్టి చూస్తే మనుషులందరూ ఒకటే! కానీ గుణాన్ని బట్టి చూచినప్పుడు తేడాలుండక తప్పవు. నేను స్వయంగా తెలుసుకున్న విషయం కాదనుకో! కానీ మేష్టరీ వృత్తిలో తలనెరసిన పెద్దలు చెప్పగా చెప్పగా, నేను వినగా వినగా ఇన్‌స్పెక్టర్లను నాలుగు వర్గాల క్రింద విభజించవచ్చునని తెలుసుకున్నాను. ఇన్‌స్పెక్టర్లలో కొందరికి పిల్లలు తమ ప్రశ్నలకు తడుముకోకుండా జవాబులు చెబితే చాలు. మరికొందరు పిల్లల చదువు గురించి పట్టించుకోరట! వాళ్ళకు రికార్డులు అద్దంలా పరిశుభ్రంగా వుంటే పరమసంతోషం. ఇంకా కొందరుంటారుట! వారికి అగ్గిముట్టుకున్న అడివిలో సగంకాలి సగం కాలకుండా వున్న మోళ్ళ పొదల్లా పిల్లలు చీకిరిబాకిరీగావున్నా సరే, రికార్డులు చిత్తుకాగితాల్లావున్నా సరే, పుష్టిగా భోజనం సమకూరితే ఆ బడి శారదాదేవి తూగుటుయ్యాలేనని వ్రాసేస్తారట! చివరి వర్గం వారున్నారే, వాళ్ళది హిరణ్యాక్షుడి సంతతి. వాళ్ళ కోరికల నన్నింటినీ నెరవేర్చేసరికి పంతులుగారి ప్రాణం తలనుంచీ తోకకొస్తుందట..."

రంగసామి నవ్వాడు.

"బాగానే వుంది బాబూ! కానీ నేనూ ఒకమాట చెబుతాను. మీ బడి కట్టడం బాగుంది. బడితోట చూడచూడ ముచ్చటగా వుంది. ఇక్కడ పిల్లలున్న తీరు, వాళ్ళు చదువుకుంటున్న పద్ధతీ చూస్తుంటే మీరు బడిపైన ఎలాంటి శ్రద్ధ తీసుకుంటున్నారో తెలిసిపోతోంది. ఇక ఇన్‌స్పెక్టర్లకు ఒకటి రెండు పూటలు భోజనం పెట్టడానికైనా మీరు వెనుదీస్తారని నే ననుకోను. మరైతే వచ్చిన ఇన్‌స్పెక్టరు ఎలాంటి వాడైనా మీ కెదురయ్యే యిబ్బంది ఏముంది?"

రంగసామి అన్న ఈ వ్యక్తి కొరకరాని కొయ్యలాంటి వాడని నాకు తెలిసింది అప్పుడే! ఇసుకలో నుంచి నూనె తీయడం ఎంత సులువో రంగసామి దగ్గరినుంచి మనకు కావలసిన సమ్మానాన్ని రాబట్టడం అంత సులువు!

అలాగని రంగసామి వాచాలుడు కాకపోలేదు. ధరల పెరుగుదల, రైలు ప్రయాణాలు, క్షేత్రాటన, వివిధ ప్రాంతాలలోని విచిత్రాచారాలు మున్నగువాటిని గురించి అతడు కూలంకషంగా మాటాడగలడు. కానీ విద్యాశాఖ ప్రస్తావన దగ్గరికి వచ్చేసరికి అసంతా అటడి వంగతో! ఎక్కడ బావా అన్నా వంకాయలతోట దగ్గర బావా అనగూడదు.

పొద్దు గూకింది. [illegible] ఇన్‌స్పెక్టర్ గారు వచ్చేశారు.

అయ్యగారు రాకమునుపటి రంగ



సామి వేరు. ఆయనవచ్చిన తరువాత కనిపించిన రంగసామి వేరు.

ఇప్పుడతని నోటివెంట మాట రావడమే అబ్బురమైపోయింది. అథవా వచ్చినా అది గుసగుసలాడడం కన్నా మెరుగ్గా లేదు.


ఇన్‌స్పెక్టర్‌గారు తల పైకెత్తి చూస్తారు. ఎట్టయెదుట రంగసామి కనిపించడు. అతడు తనంతట తానుగా ఆయన ఎదుటకు వెళ్ళడు. కానీ పిలుపుకందుబాటుగా మరుగున్నే నిలబడి వుంటాడు. ఏదైనా పనిబడి "రంగసామీ" అని పిలవడమే ఆలస్యం; "అయ్యా" అంటూ ఆయన ఎదుట ప్రత్యక్షమైపోతాడు. ఆ మాటకొస్తే ఇన్‌స్పెక్టరుగారు సాధారణంగా "రంగసామీ" అని పిలవవలసిన అవసరమే వుండదు. ఆయన ఎప్పుడెప్పుడు ఏదేది కావలసివుంటుందో రంగసామికి క్షుణ్ణంగా తెలుసు. ఇంగితమెరిగిన అదృశ్య దేవత తన ఐంద్రజాలికశక్తితో పక్వాన్నాలు పరిచరించి, పానీయాలు అమరించి, వింజామరలు వీచే విచిత్రోదంతాలను నేను పుక్కిటి కథల్లోనే చదివాను. తరవాత అందుకు తార్కాణంగా రంగసామినే చూచాను.

మరునాటి సాయంకాలం పాఠశాల తనిఖీ ముగిసిన తరవాత నేను ఇన్‌స్పెక్టరుగారిని నాగుశెట్టి ఒడ్డుకు షికారుకు తీసుకెళ్ళాను. అయ్యగారిని రంగసామి నీడలా వెన్నంటి వున్నాడని చెప్పడం అనవసరం! నీడ ఆకారంతో బాటుగా తానూ నడుస్తుంది. మిట్టలెక్కుతుంది, పల్లాలు దిగుతుంది. కానీ దాని అడుగుల సవ్వడిమాత్రం

వినిపించదు అలాంటి దొకటి అక్క డున్న దన్న విషయం చూస్తేగాని తెలియదు

నాగులేటి ఒడ్డున తాతలకాలం నాటి కొబ్బరిచెట్లు నిటారుగా నిల బడి వున్నాయి. కొబ్బరి దంబాల వైపు చూడగానే నోరూరిందేమో, ఎడ నీరు త్రాగితే బాగుండునన్నారు ఇన్‌స్పెక్టరుగారు. అంటూ రంగ సామి వైపు చూచి 'చెట్టెక్కగలవా రంగస్వామీ' అన్నారు.

[illegible] ఎలా వున్నాడో [illegible] వెళ్ళి, రంగస్వామి చెట్టును [illegible] కున్నాడు. [illegible] ఒరవున తా చెట్టుపైనే మోపి



ఒక్క పెట్టున కళ్ళుమూసుకుని సగం దూరంవరకు ప్రాకిపోయాడు. ఆ పాటికే అతడి దుస్తులు కాస్తా ఖరా బైపోయినట్లు తోచింది. అక్కడ కాసేపాగి బిక్కుబిక్కుమన్న చూపు లతో క్రిందికి చూచాడు.

"అయ్యో పాపం! ఇతనికి చెట్టె క్కడం తెలిసినట్టులేదు. ఎందుకెక్కి వన్నానయ్యా మేష్టారూ!" అన్నారు ఇన్‌స్పెక్టరుగారు.

'అబ్బే, మీరెక్కడ ఎక్కమన్నా రండీ! నువ్వెక్కగ[illegible] అన్నారు, అందుకే ఎక్కాను' అన్నాను.

'ఇకనతో వచ్చిన చిక్కే యిది! [illegible]ను అపమానమనుకో, వెళ్ళి బస్సు కెదురుగా రోడ్డుపైన నిల్చుంటాడు. బస్సు ఆగనన్నా ఆగాలి, లేదు తనపైన్నయినా వెళ్ళి పోవాలి…'

ఆ రోజు సాయంకాలం ఆఫీసు నుంచీ అరిటాకుండరు టపా తీసుకొ చ్చాడు. లాంతరు వెలుగులో టపా చూస్తూ కూర్చున్న ఇన్‌స్పెక్టరు గారు 'ఈ కాకర్లపూడి టీచరెవరో ఎరుగుదువటయ్యా రంగనాథం' అన్నారు.

కాకర్లపూడిమా రేంజి శివార్లలో వున్న గ్రామం. రోడ్డుకు దూరంగా అడవుల్లోకి విసిరివేయబడి వుంటుందది. అక్కడొక స్కూలుందని మాత్రమే తెలుసు, అక్కడి టీచ రెవరో తెలియదు. నాకు తెలిసిన

న త్రమూనం ఇన్స్పెక్టరు గారికి సివేసించాను.

"అతగాడు బడిలోనే పేకాట సమాజం నడుపుతున్నాడట! ఊరివాళ్ళెవరో అర్జీ పెట్టారు బహుశా రంగసామికి తెలిసేవుండాలి. ఇదిగో రంగసామీ!"

"అయ్యా!"

"[illegible] కాకప్పూరి టీచరెవరో [illegible]మా!"

"[illegible] చాన [illegible] [illegible] చూ[illegible]..."

"[illegible] విశేషాలు [illegible] [illegible] సామీ! ఇక్కడెవ[illegible] అతనికి పిల్ల[illegible]త్తనం చేయడం లేదు అసలు నడవడి ఎలాంటిదని అడుగుతున్నాను..."

"నడవడి మాటా బాబూ!" నీళ్లు నములుతూ దిక్కులు చూచాడు రంగసామి— "ఏడాదికొకటి రెండు సార్లు వెళ్ళేవాణ్ణి, నడవడిని గురించి ఏం చెప్పగలనండీ! ఎప్పుడు వెళ్లినా స్కూల్లోనే కనిపిస్తాడు..."

"బడి పేకాట మఠంగా మార్చినవాడు స్కూల్లోగాక మరెక్కడ కనిపిస్తాడు? నీ అంతర్యం నాకు తెలుసు లేవోయ్ రంగసామీ! ఎవడి డ్యూటీ వాడు గమనించుకోవాలన్నది నీ వుద్దేశం. సర్లే అసలు సంగతేమిటో నేను తేల్చుకుంటాను గానీ, నువ్వెళ్ళు..."

> మేతకోసం వెతుక్కుంటూ రెండు మేకలు ఒక సినిమా హాలు వెనకాల సందులోకి వెళ్ళాయి. వాటి కక్కడ ఒక పాత ఫిలింరోల్ కనిపించింది. ఒక మేక దాన్ని తినడం మొదలు పెట్టింది. పూర్తిగా తిన్న తరువాత రెండో మేక అడిగింది:
>
> "ఎలా వుంది?"
>
> "[illegible] అసలు నవలంతో బా[illegible] మొదటి మేక [illegible]."

పంగలోడు దగ్గర టీవర్లేగాడు, ఇన్స్పెక్టర్లు గూడా రంగసామిని బావా అనకుండా పిలువున్నట్టు లేదు.

"ఎవరెవరు ఎంతవరకు ఆలోచించాలో అంతవరకే ఆలోచించడమూ, ఎంతవరకు మాట్లాడాలో అంతవరకే మాట్లాడమూ తెలిసిన మిత ప్రవర్తన మంచిదేనయ్యా రంగనాథం! కాదనను. నా ఉద్యోగ జీవితంలో నేనూ పదిపన్నెండుగురు ప్యూనుల్ని చూచాను. అందరిలోనూ, అన్నివిధాలా నాకు నచ్చినవాడు రంగసామి ఒక్కడే! ఆదర్శం మంచిదే కావచ్చు. కానీ అది నూరైనా, నూరు ఆరైనా, కచ్చితంగా దానికే అంటిపెట్టుకుని వుండడం అంతమంచిదిగాదు. మనిషికి కాస్త పట్టూ, విడుపూ అవసరం.


రెమి
పౌడర్

రంగసామికి లేనిదదే! ఇందువల్ల అతడికెప్పుడైనా చిక్కులు రావచ్చునని అనుమానం..."

ఆ ఇన్‌స్పెక్టరుగారి పేరు రంగధామరావు. పుస్తక జ్ఞానమూ ప్రపంచానుభవమూ, గొప్పా తక్కువ అన్న తేడా లేకుండా నీతి నిజాయితీలను బట్టే మనిషిని మనిషిగా మన్నించే సౌజన్యమూ, ఈ మూడు గుణాలే వ్యక్తిత్వానికి నిండుదనాన్ని ఇచ్చేవి. పదపాళ్ళలో ననడం అతిశయోక్తి కావచ్చునేమోగానీ, ఆ మూడు గుణాలు ఎంతోకొంత మేరకు రంగధామరావుగారిలో లేకపోలేదు, కానీ అనాథ అయిన రంగసామిని గురించి చెప్పిన మాటల్లో గోరంతలను కొండలుగా చేసి చూచుకునే భూతద్దపు మనస్తత్వముందేమో ననుకున్నాను, కానీ ఆ అనుకోడంలో నేను పొరబడ్డానన్న విషయం అయిదారేళ్ళ తర్వాత రుజువైంది.

రంగధామరావుగారు ప్రమోషను పైన బదిలీ అయిపోయారు. ఆ తరువాత నలుగురైదుగురు ఇన్‌స్పెక్టరు వచ్చారు, వెళ్ళిపోయారు. వాళ్ళను గురించి మంచిగాగానీ, చెడుగాగానీ పెద్దగా చెప్పుకోవలసిందేమీలేదు. ఇక్కడ చెప్పవలసింది ధనరాయుళ్ళ గురించి!

ధనరాయ లెక్కడివాడో తెలియదు! గ్రుడ్లగూబ లెక్కడ పుడ్తాయో, ఎక్కడ పెరుగుతాయో ఎవరికి తెలుసు? అది వ్రాలితే ఆ కొంపకు అరిష్టం చుట్టుకుంటుందనేది లోకానికి తెలిసినసంగతి. ధనరాయలెందుకొచ్చాడంటే, విద్యావ్యవస్థ యొక్క నడుము విరగ్గొట్టడానికి వచ్చాడన్నదే జవాబు. అతని హయాంలో టీచర్లు బడికి వెళ్ళవలసిన అవసరంలేదు. కనీసం నెలసరి జీతాలైనా పంపుకో నక్కరలేదు. నెలవారీ మామూళ్లు సమర్పించుకుంటే చాలు!

అలాకాదు. నేను బడికే వెళ్తాను. పిల్లలకు పాఠాలే చెబుతాను. పాఠశాల అభివృద్ధికే పాటుపడతాను అంటే అది ధనరాయల దృష్టిలో వితండ వాదం.

ధనరాయలు నెలకొకటి రెండు సార్లయినా రేంజిపైన దిగ్విజయయాత్ర సలిపేవాడు. ఆ యాత్రల్లో అతడు రంగసామిని వెంటబెట్టుకుని వచ్చేవాడు కాదు. అతడి యాత్రల్లోని వుద్దేశం పాఠశాలలను తనిఖీ చేయడమే వుండదు. ధనరూపంగానో, వస్తురూపంగానో తన మామూళ్ళను తాను వసూలు చేసుకోడమే ప్రధానోద్దేశం. అప్పటికప్పుడు అవి వసూలు కాకపోతే, వాయిదాల ప్రకారం వాటిని తీసుకెళ్ళడంకోసం రంగసామి ప్రత్యేకంగా బస్సు దిగేవాడు.

ఈ పరిస్థితులో ఇన్‌స్పెక్టర్‌గారికి రేంజిలో హితులు, అహితులు కూడా పెరుగుతూ రావడంలో ఆశ్చర్యం లేదు. కానీ రంగసామి మాత్రం అయ్యో

గారికి హితుడుగా గానీ, అహితుడుగా గానీ వుండదలచుకోలేదు. అతడు కేవలం తనొక జవానుగానే ఉండిపోదలచుకున్నాడు. ఎవరో యిచ్చేవాళ్ళు యిస్తున్నారు, పుచ్చుకునే వ్యక్తి పుచ్చుకుంటున్నాడు. ఇన్‌స్పెక్టర్‌గారు చెప్పిన పని చేయడం తన కర్తవ్యం. అందులో పాపమేదైనా వుంటే అది తన కర్తవ్యం. అందులో పాపమేదైనా వుంటే అది తనకంటదు. ధర్మవ్యాధుడు కసాయిపని కొప్పుకోలేదా?

ఈ వర్యటల్లో ఒకసారి రంగసామి పోలీసులకు పట్టుబడ్డాడు. పట్టుబడినప్పుడు బస్సుటాపుపైన బెల్లం, వేరుశనగ, చింతపండు వగైరా మూటలు నాలుగైదున్నాయి. జేబులో కొంత డబ్బు కూడా వుంది. పోలీసులు జరిపిన ప్రాథమిక విచారణలో రంగసామి తప్పు చెప్పకుండా నిజం చెప్పేశాడు. కాని చట్టం నడిచే దారివేరు! ఈ కేసులో యిచ్చిన, పుచ్చుకున్న వాళ్ళిద్దరూ ఒకటై నేరాన్ని రంగసామిపైకి త్రోసేశారు. ఇచ్చినందుకు ఇచ్చినవాడు సాక్ష్యం పలుకుతున్నాడు. కాని పుచ్చుకున్నవాడు తనకే పాపమూ తెలియదని, తన పేరు చెప్పుకుంటూ రంగసామి క్రింది ఉద్యోగుల దగ్గర ఇలా ఏది దొరికితే అది గుంజేస్తున్నాడని చెప్పగలిగాడు. అబద్ధం ఎదుట నిజం వెలవెలపోయింది. రంగసామి ఉద్యోగం కాస్తా వూడిపోయింది.

♦ ♦ ♦

తప్పనిసరిగా ఒక స్నేహితుని పెళ్ళికి వెళ్ళవలసి వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లోని పెద్ద పట్టణాల్లో అదొకటి. ఆడపెళ్ళివారు గొప్ప స్థితిమంతులు. పెళ్లి వైభవంగా జరిగింది. వధూవరులను ఊయలపైన కూచోబెట్టడం, పన్నీటి చిలకరింపులు, గంధం పూతలు, పేర్లు చెప్పుకోడాలు, పెళ్లి పాటలు మొదలుగాగల తతంగమంతా జరగనున్నది గనుక ఆరోజు రాత్రికి వుండిపోవలసిందని పెళ్ళిపెద్దలు పట్టుబట్టారు. సినిమాల్లో తప్పితే నిజజీవితంలో అలాంటి వేడుకలు చూచి చాలా కాలమైంది గనుక ఆగిపోవడమే సబబనిపించింది.

ఆ వూరు కర్బూజాలకు, దోసపళ్ళకు ప్రసిద్ధి. కోసుకున్న పళ్ళను ఓ బుట్టలో వేసి మూతతో కలిపి కట్టి ఓ పార్సిల్లా చేతికివ్వడం ఆ వూరి ప్రత్యేకత. ఓ బుట్ట పళ్ళు కొనుక్కునే ఉద్దేశంతో ఆనాటి సాయంకాలం బజారుకు వెళ్ళాను. మరనొక్కగానే కార్ఖానాలో యంత్రాల కదలిక ప్రారంభమైనట్టుగా, పళ్ళ బజారులో కాలు పెట్టగానే జ్ఞానేంద్రియాలకు జోరుగా పని తగిలింది. వీధి కిరువైపులా వున్న దుకాణాల్లో పళ్ళను ఆవిష్కరించి ఉన్న తీరు నయనానందకరంగా ఉంది. మాగిన పళ్ళ సువాసనల్లో పరవశించి

పోతున్న జ్ఞానేంద్రియానికి జన్మకల్లా శివరాత్రి ఎదురైనట్టుంది. 'ప్రళ్ళు కావాలా బాబూ! రండి, రండి. అనాసపళ్ళిప్పుడే వచ్చాయి. కాబూల్ ద్రాక్ష, కారు చౌక. అమిరసాళీ అరటి పళ్ళు. కొనకపోతేమానే, వచ్చి వెళ్ళండి బాబూ' అంటూ కొట్లలో నుంచి వెలువడుతున్న కేకలతో చెవులు దిమ్మెక్కి పోతున్నాయి. ఇక జిహ్వ సంగతి సరేసరి! ఆ పళ్ళలో కొన్నింటినైనా చవి చూడకపోతే తన పుట్టుకకి సార్థక్యమేమిటంటూ అదొకటే మారాం చేస్తోంది.

ఓ దుకాణంఎదుట నిల్చున్నాను.

బజారులో ఎన్నో అంగళ్ళుండగా వెళ్ళివెళ్ళి ఆ కొట్టు దగ్గరే ఎందుకు నిల్చున్నానంటే అందుకు కారణం లేకపోలేదు. చల్లటి పందిరి, క్రింద నీళ్ళు చల్లిన ఇసుకనేల, మెట్లకివలా అవలా బెంచీలపైన పళ్ళ దొంతరలను అమర్చిపెట్టిన తీరు, బహుశా ఈ హంగులన్నీ నన్ను ఆకర్షించి వుంటాయి. బెంచీల కావల జయవిజయుల్లా వున్న కుర్రవాళ్ళిద్దరు నేను వెళ్ళి నిల్చోవడమే తడవుగా తమ పళ్ళ బేరానికి దోహద క్రియలు ప్రారంభించేశారు.

"రండి, రండి బాబూ!"

"సిద్దవటం దోసకాయ లిమ్మంటారా?"

"కమలాపురం కర్బూజా కొనుక్కుంటారా?"



డాక్టర్ పరమేశం కొత్తగా ప్రయివేటు వైద్యశాలని ప్రారంభించాడు. ఒక మిత్రుడు ఎదురుపడగా, 'ఏమోయ్! మా ఆస్పత్రి నువ్వు చూడలేదనుకుంటా! అన్నీ మోడర్న్‌గా వుంటాయి. అన్ని సదుపాయాలు ఏర్పాటు చేశాను. ఓ సారొచ్చి చూసిపోగూడదూ?' అన్నాడు.

"అయ్యగారికి మాసలా కొక్క ముక్క ఇవ్వరాదుట్రా..."

"ఇదిగో తీసుకోండి బాబూ!"

"పంచదార దీని ముందర బలాదూరు!"

ఆ జంట కవిత్వం అలా ఎంత సేపు కొనసాగేదో గాని, ఇంతలో "ఆసందర్భా, [illegible] అంటూ" ఎవరో [illegible] వినిపించింది. తల పైకెత్తాను. [illegible] ఇంకా చీకటి [illegible] కొట్టులో [illegible] క్రమ్ముకున్నాయి ముక్కుముక్కలై

పోయి, చెల్లాచెదరైపోయిన స్మృతి శకలాలన్నీ మళ్ళీ ఒక దాని కొకటి చేరువగా వచ్చి కలిసిపోతున్నట్టుగా తోచి, ఆ కలయిక వెనుక ఓ పరిచిత వ్యక్తి రూపం పొడగట్టే సరికి నాలుగైదు క్షణాలు గడచి పోయాయి.

"ఏమండీ మేష్టరుగారూ! పోల్చుకోలేదా నన్ను? నేనేనండీ రంగసామిని!"

కొద్దిక్షణాల క్రిందట నువ్వు రంగసామివా అన్న ప్రశ్న నాలుక చివరిదాకా వచ్చింది. ఆ తరువాత నువ్వు రంగసామివేనా అంటూ ఆ ప్రశ్నను కాస్తా సవరించుకుందా మనిపించింది. నువ్విక్కడున్నావా అనబోయాను. ఇక్కడేం చేస్తున్నావు అని అడగబోయాను. కానీ ఇవన్నీ నా మట్టుకు నాకే చొప్పదంటు ప్రశ్నలుగా తోచాయి.

రంగసామి మెట్లుదిగి ఎట్టెదుటకు వచ్చేశాడు. "ఒరేయ్, అయ్యగారికొక కుర్చీ తెచ్చివేయరా" అంటూ ఓ కుర్రవాడికి ఆనతిచ్చి మళ్ళీ నా వైపు తిరిగాడు.

"క్షేమంగా ఉన్నారా మేష్టరుగారూ! ఆ వైపు మన టీచర్లనందరినీ నేను తలచుకోని రోజులేదు. ఇలా వచ్చేసి నేను పదిహేనేళ్ళు కావస్తున్నాయి. ఓసారి ఆ ప్రాంతం వచ్చి మన వాళ్ళనందరినీ చూచి రావాలని అనుకుంటూనే వున్నాను. వీలు చిక్కడం లేదు. మీరే యింత కాలానికి కనిపించారు. కూచోండి, కూచోండి. కారణం లేకుండా ఇంత దూరం రారుగదా! ఎందుకొచ్చారు, ఏం కథా!"


"ఎందుకొస్తే నేమిలే, రంగసామీ! వచ్చినందుకు నిన్ను చూడగలిగాను. అంతేచాలు..." అన్నాను.

రంగసామి ఒక పట్టాన నన్ను వదిలిపెట్టాడు కాదు. అయిన వళ్ళన్నీ కోసిపెట్టి అన్నీ తినేయమన్నాడు. వళ్ళెంలో సగం ముక్కలైనా ఖాళీ గాకముందే కాఫీ తెప్పించమంటూ గ్గా అన్నాడు. అప్పే పళ్ళకి కాఫీకి సరిపడదు లెమ్మన్నాను. "ఐతే కూల్ డ్రింక్ పుచ్చుకోండి" అన్నాడు. "వద్దు బాబూ! నీ ఆదరణ ఒక్కటే నూరు కూల్ డ్రింక్స్ పెట్టు! అసలు మధ్యాహ్నమే పెళ్ళి భోజనం తిని ఉన్నాను" అన్నాను. అంతటితో ఆదరణ కార్యక్రమం కట్టిపెట్టి, తన ఉద్యోగానుభవాలను ఏకరువు పెడుతూ మధ్యమధ్య అక్కడి వ్యక్తులను గురించి పేరు పేరునా అడిగి తెలుసుకోసాగాడు.

పూర్వస్మృతులను త్రవ్వి తల కెత్తుకో సాగితే కాలం గడిచిపోయినట్టే వుండదు. ఉన్నట్టుండి గడియారం చూచుకున్నాను. గంట ఎనిమిదిన్నర కావస్తోంది.

"వెళ్ళొస్తాను రంగసామీ! పెళ్ళివారు కాచుకుని వుంటారు రేపు ఉదయం తొమ్మిది గంటల బస్సుకు వెళ్తాను" అన్నాను.

"ఇక్కడికొచ్చి నాకు కనిపించి



వెళ్ళాగా మేష్టరుగారూ! బస్‌స్టాండు దాకా వచ్చి మిమ్మల్ని బస్సెక్కించే పూచీ నాదీ. తప్పకుండా రావాలి...'

అలాగే వస్తానన్నాను.

కానీ మరునాటి ఉదయంకూడా నా ప్రయాణం వాయిదా పడింది. ఆ పట్టణానికి పాతిక మైళ్ళ దూరంలో రెండుకొండల నడుమ ఓ ఏరు ప్రవహిస్తుందట. ఆ లోయలో ఏటి ఒడ్డున ఆంజనేయస్వామి దేవాలయం ఉందిట. ఆ ప్రకృతి దృశ్యాలను చూచి తీరవలసిందేగానీ, వర్ణించడం సాధ్యం కాదని చెప్పి, వెళ్ళడాని కంగీకరించిన బంధుమిత్రుల నందరినీ కార్లలో కెక్కించి, మధ్యాహ్న భోజనంతోసహా రవాణా చేసేశారు పెళ్ళిపెద్దలు.

తిరిగి వచ్చేసరికి సాయంకాలమైంది.

నా తలపులన్నీ ఒక్కుమ్మడిగా రంగసామిపైకి వెళ్ళాయి. తనను కలుసుకోకుండానే నేను వెళ్ళిపోయి ఉంటానని అతడు భావించాడేమో! ఆ అపోహను తుడిచిపెట్టడానికైనా అతడినొకసారి కలుసుకోవాలి...

వెళ్ళాను. దుకాణంలో రంగసామి లేడు. సిసింద్రీల్లాంటి ఆ ఇద్దరు కుర్రవాళ్ళు మాత్రం కనిపించారు. ఉదయం పది పదకొండు గంటల వరకు రంగసామి నా కోసం వేచి చూచాడట. అప్పుడొక మనిషిని పంపించి నా ఆచూకీ తెలుసుకుందామంటే, పెళ్ళివారి యిల్లెక్కడో తెలిసిందిగాదట! 'కూచోండి బాబూ కూచోండి. గూడ్సుబండిలో నుంచీ పళ్ళు దిగాయంటే స్టేషనుకు వెళ్లారు. అరగంటసేపట్లో వచ్చేస్తారు. ఆ లోగా మీరు కాఫీ

తీసుకోకపోతే మానె, పళ్ళరస మైనా పుచ్చుకోండి" అంటూ ఆ యిద్దరూ ఏకగ్రీవంగా నాకు స్వాగత సత్కారాలు మొదలు పెట్టారు.

పది పదిహేను నిమిషాల వ్యవధిలో వారి మూలంగా బోలెడన్ని వివరాలు తెలిశాయి. ఆ యిద్దరిలో ఒకడి పేరు హరి. రెండోవాడి పేరు పతి. వాళ్ళకు దినవారీ జీతం రెండు రూపాయలే! కానీ జరిగిన వ్యాపారాన్నిబట్టి నెలకు పదో, ఇరవయ్యో ఒక్కోసారిగా లభిస్తుంది. ఇదిగాక సంవత్సరం పొడుగునా దుస్తులు, రోజుకొక టిఫిను ఉచితం. ఆ కొట్టులో వాళ్ళది నౌకర్ల హెూదా కాదు. గల్లాపెట్టె దగ్గరినుంచీ టోకుగా చిల్లరగా పళ్ళ ఖరీదు నిర్ణయించి చెప్పేదాకా అన్ని బాధ్యతలనూ వాళ్ళే నిర్వహిస్తున్నారు. ముఖ్యమైన విషయమేమిటంటే వాళ్ళ దృష్టిలో రంగసామి కేవలం కొట్టు యజమానుడులా భాసించడంలేదు. ఒకటి స్వామి, రెండోది రంగసామి— ఆ యిద్దరిని తప్పిస్తే యిక ఈ లోకంలో తామెవరికీ జవాబుదారీ వహించవలసిన అవసరంలేదు—అన్నట్టుంది వారి ధోరణి!

హరి జీంగిలాగేసున్నాడు. పతి తబలాలా మ్రోగుతున్నాడు. మధ్య మధ్యలో ఎవరో కొందరు వ్యక్తులు వచ్చి తమకు కావలసిన పళ్ళేవో తాము కొనుక్కుపోతున్నారు. అంతలో ఒక వ్యక్తి తక్కుతూ, తారుతూ మెల్లమెల్లగా వచ్చి పందిరి క్రింద ఒక వారగా నిలుచున్నాడు. వాలకాన్నిబట్టిచూస్తే అతడు పళ్ళు కొనుక్కోడానికి వచ్చిన వాడిలా లేడు. ఎగుడుదిగుడుగా ఓ నాలుగు మూరల పంచ కట్టుకున్నాడు. చొక్కా చిరుగులు కనిపించకుండా వుండడానికే కాబోలు ఓ పాత కోటు తొడుక్కున్నాడు. దుబ్బులా పెరిగి మట్టి కొట్టుకుపోయిన తల వెంట్రుకలు అతడిముఖంలో ఎక్కువ భాగాన్ని కప్పివేస్తున్నాయి. గడ్డం బాగా మాసింది. కళ్ళు లోపలికి పోయాయి. అతడు మామూలు మనిషిలా లేడు. అలాగని యాచకుడను కోడానికీ వీలవ్వడంలేదు. అందుకూ, యిందుకూ గూడా తప్పి అలదొక బాంధవికుడులా గోచరిస్తున్నాడు.

ఆ వ్యక్తి పందిరి క్రిందకి రాగానే హరి తన మిత్రుడి వైపుతిరిగి "లేదీ ఏమిట్రా ఈ రోజు?" అన్నాడు.

"చూస్తే తెలియడంలా! వారే అనగాలా? నువ్వూ నేనూ మరచిపోయినా ఆయన లేదీమరచి పోతాడ్రటూ?"

"ఐతే అయ్యగారు రొచ్చేదాకా ఈయనిక్కడ ఒడిగాపులు పడడమెందుకూ? అయిచ్చేదేదో ఇచ్చేస్తే వెళ్ళిపోడూ?

"ఎవరొద్దన్నారు ? తన కోసం చూడకుండా ఈయనగారు రాగానే దబ్బిచ్చి పంపమనే గదుటా అయ్యగారు చెప్పింది !"

"ఇస్తానే ! నువ్వు సాక్ష్యంగా వుండడం ఎందుకైనా మంచిదిగదా అని..." కొంటెగా నవ్వుతూ లోపలికి వెళ్ళాడు హరి గల్లా పెట్టి తెరచి ఓ నోటు తీసుకొచ్చి అగంతకుడి చేతిలో పడేశాడు. కళ్ళకద్దుకున్నంత అప్యాయంగా ఆ నోటు వైపొకటి రెండుసార్లు చూచుకుని ఆ అగంతకుడు పెదవైనా కదపకుండా ఎలా వచ్చాడో అలాగే వెళ్ళిపోయాడు

ఆశ్చర్యాతిరేకంతో నేను బిరబిగుసుకుపోయి రెండు నిమిషాలైంది.

నా ఆశ్చర్యాన్ని యిట్టే పసిగట్టాడు హరి.

"ఎవరోగాని బాగా బ్రతికినవాడేనట - డీ మేష్టరుగారూ ! గవర్నమెంటు ఉద్యోగం చేసుండేవాడట! ఏవో తప్పుడు పనులు చేశడని పించనీ పుచ్చుకోడానికి రెండేళ్ళుందనగా ఉద్యోగం నుంచి తీసేశారట ! ఇద్దరు కొడుకులున్నారట గానీ, వాళ్ళి తడి జోలీ, మంచీ పట్టించుకోలేదట ! ఏం చేసాడు పాపం ! ఇలా వీధులపైన పడ్డాడు."

"కావచ్చు. కానీ అతనికి మీరు డబ్బివ్వడమెందుకూ ?"

ఓహో, అదా ! ఆ వివరం మాకూ తెలియదు. మా అయ్యగారే ఒకసారి చెప్పారు . ఎప్పుడోగానీ ఆయనగారు మా అయ్యగారికి గొప్పసాయం ఒకటి చేశాడట ! మేలు చేసినవాడికి మేలు చేయడంలో విడ్డూరమేముంది? అందుకని మా అయ్యగారు నెలనెలా కొట్లోంచి అతడికో క అయిదు రూపాయలిచ్చే ఏర్పాటు చేశారు "

చరచరా వెళ్లి పేవ్‌మెంటు పైన నిల్చుని రోడ్డంతటా కలయజూచాను. కనుచూపుమేరలో అతడెక్కడా కనిపించడంలేదు.

"అతడి కోసం చూస్తున్నారా బాబూ ! ఊహూ, లాభంలేదు. మళ్ళీ అయిదో తేదీ దాకా అతడీ ప్రాంతంలో కనిపించడు" అన్నాడు హరి.

"అతడి పేరేమిటో ఎరుగుదురా ?"

తిరిగివస్తూ ప్రశ్నిచాను.

'అబ్బే, తెలియదండీ" అన్నాడు పతి

కానీ నాకు తెలుసు. ఎంతగా ఆకృతిలో మార్పు వచ్చినా అతణ్ని నేను పోల్చుకోగలగాను. అతడు ధనరాయులు.

***

విద్యార్థుల చిన్నకథలపోటీలో

ఋణ విముక్తుడు

మొదటి బహుమతి (రు.50) కథ

ఉదయం ఏడు గంట లయింది.

స్కూలు పిల్లలు కబుర్లు చెప్పుకుంటూ కేరింతలతో స్కూలుకు వెడుతున్నారు రంగురంగుల గౌనలతో సీతాకోక చిలుకల్లా ఉన్నారు. వారి ముద్దుముద్దు మాటలు ఎంతో ముచ్చటగొలుపుతున్నాయి రోడ్డుమీద కార్లు రిక్షాలు, సైకిళ్ళు వేగంగా, అతివేగంగా పరుగెత్తుతున్నాయి.

పాప లేత ఆకుపచ్చ రంగు గౌనుతో చక్కగా వేసుకున్న రెండుజడలతో కాళ్ళకు బూట్లతో చందనపు బొమ్మలా ఉంది. ఆమె విశాలమయిన కళ్ళు ఎవరికోసమో వెతుకుతున్నట్టు అటు ఇటూ కదులుతున్నాయి. పేవ్ మెంటుమీద నడుస్తున్న పాప "అరుణావిలాస్" దగ్గర ఆగిపోయింది. ఒక్కరొక్కర్నే పరికించి చూస్తున్నది. హోటల్ ముందుఉన్న కిల్లీకొట్టు ప్రక్కనిలబడి ఉన్న ముష్టివాణ్ణి చూచి "తాతా" అంటూ అతడివైపు నడిచింది.

ఆతగాడికి ఒకకాలులేదు. ఓచెక్క కాలు దానిస్థానాన్ని కొంతవరకు పూరి చేసింది. చేతిలోని కర్రను వేయండి. మీ బిడ్డలు చల్లగుంటారు" అంటూ వచ్చేపోయేవాళ్ళను హృదయవిదారకంగా అడుగుతున్నాడు.

పాప అతన్ని సమీపించగానే తన పుస్తకాలపెట్టె తెరిచి అందులోనుంచి ఓ పదిపైసలబిళ్ళ తీసి అతని డబ్బాలో వేసింది. ఇది పాపకు దినచర్య. "ఎందుకమ్మా ఈ ముసలివాడిమీద నీకింత దయ? వద్దు తల్లీ. నీ రుణం ఇట్టా రోజూ, రోజూ పెంచుకోలేను. నామీద కొండంత దయచూపి చావు అదే నాకు పదేలు తల్లీ" అని ఆ పదిపైసలబిళ్ళ తీసి ఇవ్వబోయాడు

"పో, తాతా. నీవు మరీను. నాకు ఈ పదిపైసలెందుకు, నేను ఉదయాన్నే కడుపునిండా కాఫీ, టిఫిన్ పట్టిస్తా. పాపం నీపొట్ట చూడు ఎలా లోతుకుపోయిందో. ఏదైనా కొనుక్కొని తింటే జబ్బులు వస్తాయని అమ్మ చెప్పింది. ఇది నీకోసమే తెచ్చాను మా అమ్మ చాలామంచిది. అమ్మ నడిగే తెచ్చానులే! ఇదిగో ఇలా రోజూ నీవు డబ్బులు తీసుకోకుండా మొండికేస్తే నాకు కోపం వస్తుంది తెలుసా" అని పాప బుంగమూతి పెట్టింది.

అది చూచిన అతడి ముఖం కాంతివంతంగా మెరిసింది. అదే అతని జీవితానికి వెలుగునిచ్చే క్షణం. "నీ రుణం ఎట్టాతీరుసుకుంటానో తల్లీ. బడికి గంటయినట్టుంది. బడికిపోయిరా తల్లీ. జాగరతగా పోయిరామ్మా. కార్లు రిక్షాలొత్తుంటాయి". పాప వడివడిగా ముందుకు పోయింది రోడ్డు మలుపు

రోడ్డు మలుపు తిరగగానే తిరిగి తన పనిలో లీనమయాడు.

సూర్యుడు పైపైకి వస్తున్నాడు. ఎండ తీవ్రత పెరిగి పోతువున్నది. కాళ్లు, తిక్షాంమోత హెచ్చవుతున్నది. అతగాడు రోజూ బడివదిలేదాకా పాపకొరకు ఎదురు చూస్తాడు. పాపరాగానే పాపను పలుకరించి కర్రమోటిస్తూ నివాసాన్ని చేరుకుంటాడు. నిష్కల్మషమైన వారిరువురి హృదయాలు ఏదో ఋణాను బంధంతో బంధింపబడినాయి. "గంట ఎంతయివాది బాబూ". ఒక ఆసామి నడిగాడు తాత. "పదిన్నరయింది" "అయితే ఇంకో అరగంటుండాలన్న మాట "తనలోతానే గొణుక్కున్నాడు.

అతడెదురుచూస్తున్న అరగంట త్వరలోనే వచ్చింది. పాప వచ్చేవేపు దృష్టి సారించాడు. దూరాన ఎవరో చిన్నపిల్ల వస్తున్నది, ఆకుపచ్చ గౌను. ఆ వచ్చేది పాపే! లేచి నిలబడ్డాడు. పట్టాదీసి మట్టిదులిపి సంచిలో పెట్టుకున్నాడు. దాన్ని చంకకు తగిలించుకుని డబ్బా చేతిలోకి తీసుకుని కర్ర మోటిస్తూ పాపవేపు సాగాడు. పాప తాతనుచూచి వడివడిగా రోడ్డు దాటుతున్నది.

లారీ ఒకటి రయిమని దూసుకు వస్తున్నది. "ఆగు పాపా లారీవస్తున్నది. అక్కడే ఉండుతల్లీ!"

జి. విజయకుమార్
అగ్రికల్చరల్ బి. ఎస్. సి
రెండవ సంవత్సరం
అగ్రికల్చరల్ కాలేజి
బాపట్ల

అంటున్న అతడి మాటలను తన మోతతో కలుపుకుని లారి పాపను సమీపించింది మరుక్షణం లారీ పాప మీద -- తాత ఇంక నిలువలేక పోయాడు. గబగబా కర్ర సాయంతో పాపను చేరుకుని పాపను ఒకత్రోపు త్రోశాడు. ఫలితం. పాప స్థానం తాత ఆక్రమించాడు రక్తపు మడుగులో. లారీ బ్రేకులు కీస్ మన్నాయి. తాత ప్రాణం కొన ఊపిరిలో ఉంది. "పాపం ఎవరో ముష్టివాడులా ఉంది. ఆ పాప లేచిన రోజు మంచిదయింది. ఏ తల్లి కన్నదో గాని అదృష్టవంతురాలు" చుట్టూ మూగిన వారి మాటలను లెక్కచేయకుండా వాళ్ళను త్రోసుకుని వచ్చి రక్తపు మడుగులో తేలియాడే తాతను చూచి తెలివితప్పి పడిపోయింది పాప. ఎవరో దయామయులు ఇద్దర్నీ జనరల్ హాస్పిటలో చేర్చారు.

పాపకు స్పృహ వచ్చింది. తాత పొడి పొడిగా మాట్లాడుతున్నాడు. "పాపా .... స్కూలు .... కు .... నడిచి .... అమ్మా .... వెళ్ళ .... మాకు ...., రోడ్డు, మీద .... కారు .... లుంటా.... యి .... నీ ఋణం .... తీర్చు .... కున్నాను ఇక .... నేవెళ్లి పోతాను .... తల్లీ .... నీవు .... సుఖంగా .... ఉండమ్మా .... జా.... గ....ర.... త. ఆపైన మాటలు ఆగిపోయ్యాయి. "తాతా" అంటూ పాప భోరున ఏడ్చింది. అతడి మాటలు అర్థంకాని డాక్టర్ నర్సు, పాప తల్లి దండ్రులు శిలా విగ్రహాల్లా నిలుచుండి పోయారు.

అతడు ఋణ విముక్తుడయ్యాడు.

* * *

చరిత్రలో ఒకరేయి

రెండవబహుమతి (రు 25) కథ

[సలీం, అనార్కలి పవిత్ర ప్రణయ మూర్తులు. కాని, వారి జీవితం చరిత్రకారులకు ఒక సమస్య. వారి పవిత్ర ప్రేమకు ఒక్కొక్క చరిత్రకారుడు ఒక్కొక్క విధంగా న్యాయం చేకూర్చాడు. ఆ ప్రణయ మూర్తుల పవిత్ర ప్రేమకు నాకుతోచిన న్యాయం చేకూర్చుతున్నాను, ఫలితం సహృదయులైన పాఠకుల నిర్ణయానికి వదిలివేస్తున్నాను.]

రాజమహల్‌లో పాదుషా మెత్తని పరుపులపై విశ్రమించాడు. అతని మస్తిష్కంలో ఏవో ఆలోచనలు సుడులు తిరుగుతున్నాయి. అతని ఆలోచనలకు భంగం కలగనివ్వకుండా పరిచారకులు దూరంగా తొలగిపోయారు.

'అనార్కలి! పాపం, అమాయిక! ఆమెను నేను అరణ్యాలలో వదలివేయిస్తున్నాననే తలచింది. నా హృదయ కర్కశత్వానికి ఆమె చింతిలుతున్నది కాబోలు! తన్ను నన్యాయం చేసిన ఆ విధిని తిట్టుకొంటున్నదేమో! ఈ పాదుషాకు రాజ్యం విలువే కాని ప్రేమ విలువ తెలియదనుకొంటున్నదేమో. ఆమెకు నా హృదయంలోని మృదుత్వం తెలియదు. సమస్త ప్రజానీకాన్ని సమానంగా చూచే ఈ పాదుషా, ప్రజల కష్ట, సుఖాలను తన కష్ట సుఖాలుగా భావించే ఈ పాదుషా తన కుమారునికే అన్యాయం చేస్తాడా! తన ముద్దుల కుమారుని కోరిక కాదనగలడా!

'అల్లా! లోకానికి నా మనస్సు తెలియక పోయినా, నీకు నా మనస్సు తెలుసు సమస్త జగదాధారుడవైన నీవు నా చేత ఈ నాటక మాడిస్తున్నావు! అల్లా! నీ ఆదేశానుసారంగా రేపు ఉదయమే నా కుమారుని ఈ సమస్త సామ్రాజ్యానికి పట్టాభిషిక్తుని జేసి, అనార్కలిని తీసుకువచ్చి, నా కుమారునికిచ్చి, వివాహం గావించి, రాణినిచేసి, నీ సేవలో నా శేష జీవితాన్ని గడుపుతాను'

* * *

సలీం ఒక వృక్షచ్ఛాయలో విచార వదనంతో కూర్చుని వున్నాడు. అతను ఆకాశంవైపే చూస్తున్నాడు. చంద్రుడు మబ్బులను ముద్దు పెట్టుకుంటూ గగన వీధిని పయనిస్తున్నాడు అతనికి ఒక్కొక్క మబ్బుతునకలో ఒక్కొక్క అనార్కలి కనిపిస్తోంది. అతనికి చంద్రుడు తనను చూచి, హేళనగనవ్వినట్టనిపించింది. అనార్కలితో తాను గడిపిన మధుర క్షణాలు మనః ఫలకంపై నాట్యం చేస్తున్నాయి.

'అనార్కలీ! నామదిలో ఎన్నడూ నీవే నిలచివుంటావు: నీ నీడ నన్నెల్లప్పుడూ వెంటాడుతూనే వుంటుంది,

నీతోడి మధురక్షణాలు నేనెన్నడూ మరువజాలను. నా హృదయపు పీఠం నుంచి నీ రూపం చెరిగిపోదు. మన తనువులు వేరైనా, మనసులొక్కటే

'అనార్కలీ! రేపు ఉదయమే, నేను ఈ సమస్త సామ్రాజ్యానికి పట్టాభిషిక్తుడను కాగానే, నిన్ను ఈ భూగర్భ తలాల్లో ఎక్కడున్నా, వెదకి తెచ్చి, నా హృదయ సామ్రాజ్ఞివైన నిన్ను ఈ భారత సామ్రాజ్యానికి మహారాజ్ఞిని చేస్తాను. అల్లా సాక్షిగా నేనీ ప్రతిజ్ఞ తీసుకుంటున్నాను.'

* * *

భయంకరమైన అరణ్యంలో ఒక కాలిదారి వెంట అనార్కలి, ఇద్దరు సాయుధ భటులు ముందు, వెనక రక్షణనిస్తుండగా నడచి వెడుతోంది. అగమ్య గోచరమైన ఆ అరణ్యంలో ఎచ్చటి నుంచో పులుల గాండ్రు, గాండ్రు, శబ్దాలు వినవస్తున్నాయి. రాబందులు భయంకరంగా అరుస్తున్నాయి నాగరాజులు నాట్య విన్యాసాలు సల్పుతున్నాయి

అనార్కలి కంటి వెంట అశ్రుధారలు ధారాపాతంగా ప్రవహిస్తున్నాయి అది చూచిన సాయుధ భటుల హృదయాలు ద్రవించి పోయాయి. ఆమె కన్నులలో సలీం మెదిలాడు.

'సలీం! నీహృదయ సామ్రాజ్యానికి రాణిని కావాలని కాంక్షించాను. భగవంతుడు తన కృపాకటాక్ష వీక్షణాన్ని నాపైన ప్రసరింపజేయలేదు. అది నా దురదృష్టం కాని సలీం! రాజదర్బారులో సామ్రాజ్యాధిపతి ఆరోపించినట్లు నీవు ఈ ధరిత్రి నేలు చక్రవర్తివని ప్రేమించలేదు. నా ప్రేమ లౌకికమైన ఈ తుచ్ఛ సంపదలను వాంఛించే నీచమైనది కాదు ఆ పరమాత్మకు ఈ సత్యం తెలుసును అసత్యాన్ని సత్యంగా చేసి దూషించే ఈ లోకం ఏమన్నా బాధపడను కానీ, సలీం! నీ మనస్సుకు ఆ విషయం తెలిస్తే నా జన్మ ధన్యమవుతుంది.

'సలీం! ఈ లోకం దూషించే విధంగా నేను అపవిత్రురాలిని, మోసకత్తెను కాను ప్రజల దృష్టిలో తుచ్ఛమైన నా ప్రేమ సృష్టికే ప్రభువైన ఆ భగవంతునికి పవిత్రమైనది. నా ప్రేమ ఈ జన్మలో ఫలించక పోయినా, మరుజన్మలోనైనా ఫలింపజేయమని భగవంతుని ప్రార్థిస్తున్నాను'

అప్పటికే ఆమె మింగిన విషపు గుళిక రక్తమంతా వ్యాపించినది. శరీరమంతా నల్లబడిపోయింది. ఆమె శరీరంలోని మార్పులకు రక్షకభటులు భయం, విస్మయాందోళనలతో భ్రమాన్పడి పోయారు. ఆమె మెలికలు తిరుగుతూ పడిపోయింది. మరుక్షణమే ఆమెలోని జీవన జ్యోతి ఆరిపోయింది.

టి. ఎస్. హరగోపాల్

బి. ఇ. మూడవ సంవత్సరం
గవర్నమెంట్ ఇంజనీరింగ్ కాలేజి,
కాకినాడ

అత్తగారి మంచితనం

రెండవ బహుమతి (రు 25) కథ

అప్పుడే నిద్రలేచిన రాజు చెల్లెలు సుశీల తల్లితో చెబుతున్న మాట లన్నీ తన రూమ్‌లోంచి విన్నాడు. సుశీలకు పెళ్ళయి ఆర్నెల లయినా కాలేదు. అప్పుడే సంసారంలో యిన్ని ... ...

భగవాన్! ఏమిటీ చిత్రం! అసలు విచిత్రమేమిటంటే – కామా ఒకనాడు ఒకింటి కోడళ్ళే నని ఈనాడు అత్తలైన ఆడవాళ్ళు ఎందు కను కోరని?

'అయినా వారేం చేస్తారమ్మా! అటు అమ్మ... ఇటు నేను... ఎప్పు డయినా... అదీ చిన్నగా... ఆవిడ మీద విసుక్కొంటే... అమ్మయ్యో ... ఇంకేముంది? రాగాలు పెద బొబ్బలు...' చెల్లెలు ఆరిందాలా దీర్ఘం తీస్తూ వ్యాఖ్య.

చెల్లెల్ని గురించి ఆలోచిస్తూ రూమ్ బయటకొచ్చాడు రాజు

చెల్లెలు అత్తారింటికి తిరిగి ప్రయాణమయ్యేప్పుడు తన ప్లానంతా వివరంగా [illegible] విని... ఆశ్చర్యంగా అన్నవైపు చూస్తూ 'నా కే నమ్మకం లేద న్నయ్యా! అందులో ఆవిడకు అంతగా చదువుకూడా రాదు' అంది సుశీల.

'మరి నీవే కాజాబులన్నీ ముందు సీక్రెట్‌గా సెన్సార్ చేసి మరీ పెడు తుందని చెప్పావుగా' అన్నాడు రాజు.

'అది మొదట్లో అన్నయ్యా... వ్రాసిన లెటర్స్ టేబుల్ మీద పెట్టి స్నానానికి వెళ్ళాను. తిరిగివచ్చి చూసేటప్పటికి జాబులేవు. మరి పది నిముషాలకు టేబుల్‌మీదే దొరి కాయి. తరువాత తెలిసింది—సామా న్యంగా జాబులన్నీ ( ) దగ్గరే చది విస్తుందని పక్కింటి బ్యాయు చెప్పగా. అప్పటినుంచి వ్రాసినవి తక్షణం ఆయన దగ్గర పోస్టు చెయ్యమని యిచ్చేదాన్ని జాగ్రత్తగా!'

'అ... అదే ఇప్పుడు జాగత్తగా కాక అజాగ్రత్తగా...' అంటూ వివరించాడు రాజు.

* * *

అత్తగారికి వినపడేలా 'అబ్బబ్బ... ఈయన విడిగా ఎప్పుడూ ఒక కవరూ వుంచరు గదా' అని తను వ్రాసిన కాగితాలు డ్రాయర్లో పెట్టి గట్టిగా వినపడేలా లోపలకి నెట్టింది సుశీల. మరో పది నిము షాలకు అత్తగారికి చెప్పి ఎదురింటి కెళ్ళింది, అడగానే అంగీకరించి నందుకు ఆశ్చర్యపడకుండా. కోడలు ఎదురింటికి వెళ్ళిందా చూసి గబ గబా సదులోకి పరుగెత్తింది.

'ఓం ... మూ రాముా' ఎలిచింది

"ఎవరూ?" అంటూ వచ్చిన మహాలక్ష్మి "లేదు పెద్దమ్మా!" అంది.

"నీకేం పనుందంటే?"

"లేదు... ఏం?"

"ఒకసారి యిలా వచ్చిపోమ్మా"

"ఆ... వస్తాను... వదిన లేదూ?"

అంటూ లోపలి కెళ్ళి, మరో ఐదు నిమిషాలకు వచ్చింది– రాము అక్క ఎదిగినమ్మాయి–మహాలక్ష్మి.

"ఇదేవో కాస్త చదివిపెట్టమ్మా" అని కాగితా లందించింది.

"ఎవ్వరాశారు పెద్దమ్మా?" అడిగింది అక్షరాలవైపుచూస్తూ. "ఎవరో ఒకరులేవే. త్వరగా చదువు" అంది వాకిలివైపు చూస్తూ.

"ప్రియమైన సరోజకు, ..."

మహాలక్ష్మి ప్రారంభించింది.

"...నీ సుశీల. నిజం సరూ! నీ జాబు చూసి ఏడ్చానుకో. నీ వెంత దురదృష్టవుదానివే! నిజంగా మా అత్తగారు... అబ్బ ... మహాతల్లే! నేను ఆవిడకు కోడల్నా? ఆవిడ నాకు అత్తా? ... కానేకాదు. నేను ఆవిడకు కూతుర్ని నా కావిడ తల్లి... నిజంగా మా అమ్మ కాకపోయినా కన్నతల్లిలా చూచుకొంటుంది.

"నీ కలాంటి అత్తదొరకడం, నా కిలాంటి అత్త దొరకడం ...ఏమి తే నే చేసిన నేరం?" అని వ్రాశావు. పుణ్యంకొద్దీ పురుషుడు, అదృష్టం కొద్దీ అత్త – సామెతేగా! "మీ అత్తకు నీ మీద అంతప్రేమెలా కలిగిందని?" వ్రాశావు ... అది నా అదృష్టం. ఆవిడకు ఒక కూతురు పుట్టిపోయిందట. ఉన్నా దుంటే నాలా సంసారం చేసుండేదట.

(ఆ అమ్మాయి ఈ వాక్యం చదివేప్పుడు సుశీల అత్తగారు ఆలోచించుకొన్నారు. తను తన కోడలికి ఈ విషయం ఎప్పుడు చెప్పానా అని– బహుశా చెప్పివుందునేమో ననుకొంది). "మా అత్తగారు మీ అత్తలా మారిపోతే" నని వాపోయావు అంతా నీ భ్రమగాని... నీవలా కాపోతే నూ దు కారను కొన్నావ? మీఅత్తగారు ఎప్పుడూ నీమీద విసుక్కోరా? అనిఅడిగవ్. పెళ్ళికాకముందు మీఅమ్మ నీమీద ఎప్పుడూవిసుక్కోలా? పైగా రెండు వాయించి, చీవాట్లయినా పెట్టివుండొచ్చు... కాదా?... అంతే నా విషయంలో కూడా! అప్పుడప్పుడు కోప్పడేది. అందుకు మనం కోపగించాల్నా ఏ? అది విసుగని ఎందుకనుకోవాలి?బిడ్డను తల్లి మందలించినట్టు ఏదన్నా తప్పుగా తోస్తే చిరాకు పడేది. అలా దండించడం ఆవిడ బాధ్యత కాదటే?.. ..."

"ఏమేవ్ లక్ష్మి! రెండోది చదివేవ్!" ఆత్రంగా రెం దండించింది సుశీల అత్తగారు.

పెద్దమ్మవైపు ఆశ్చర్యంతో చూస్తూ చదివింది.

ఆర్. రాజగోపాల్
బి. ఎస్ సి (బి జెడ్ సి) ఫైనల్
ఏ. ఆర్. కాలేజి
నెల్లూరు.

నా ప్రియమైన విజయా,

నీ జాబు చేరింది. చదివి మండి పోయాననుకో... అసలు ఆ లక్ష్మి ఏమైనా బుద్ధుందా అని? అదేం లక్ష్మి వంటి అత్తగార్ని తక్కువ చేయొచ్చా? అసలు నిజంగా ఆ లక్ష్మి భర్తకి తెలివనేది వుంటే తలిని... కన్న తల్లిని తక్కువ చేస్తాడా? ఏనాడయితే తల్లిమీద భార్య చాడీలు చెప్పిందో ఆనాడే పెళ్లాన్ని నాల్గు వాయించుంటే బుద్ధిగా నోరుమూసుకొనుండదూ! అన్యాయంగా ఆ పెద్దావిడ ఏం పాట్లు పడుతోందో ఏమో! సరే... నీ విషయం... ... మా అత్తగయ్యాళి కంపా? అవిడ కనీ పెంచి ఇంతవాణ్ణి చేస్తేనే కదా నీకతడు మొగుడయింది? మరి అలాంటి అవిడ గయ్యాళా? అయినా అవిడ చెప్పిన పనులు చేస్తే నీదేంపోయింది? మా ఇంట్లో మా అమ్మ చెప్పే బుద్ధిగా చెయ్యవ్? అలుసు దొరికిందని అత్తను ఆడిపోసుకుంటావా? మారేం మనుష్యులేవ్? నా సంసారం.. అబ్బ ఎలా వ్రాయను? మా అత్తగారికి తన కొడుకు మీద ఎంత ప్రేమో.. నా మీద ... అంతకు వెయ్యిరెట్లు!! మరి. నేను కోడల్ను కాదేవ్... కూతుర్నే... కన్నకూతుర్నే... యిలా వ్రాస్తుంటే నాకెంత గర్వం...'

లక్ష్మి .ఇక చాలమ్మా. .వెళ్ళి.. ఎదురింట్లో మా వదినుం కాని పిలువమ్మా! నే పిలుస్తున్నానని' అని అమ్మాయిని పంపి ఆ కాగితాలు యదాస్థానంలో పెట్టి, భర్తఫొటో దగ్గర నిలబడి — 'ఏమండీ చూశారా? మా కోడల్ను.. నాకదృష్టం లేదుగాని ... అబ్బా .మన కొడుకూ కోడలూ... ఛీ . పాపిష్టిదాన్ని,!.నోరుందికదా అని ఇష్టం వచ్చేలా దూసుకున్నా. బంగారు తల్లి. నోరెత్తేపిల్లకాదు. మా అల్లాడు అంటే మూగదానిలా వింటది. తనత్తగారిని గురించి ఎంత గొప్పగా వ్రాసుకొంది దేవతలాంటి పిల్ల... ఎక్కడైనా నా మొగుడూ... నా వాడూ ... అని వ్రాసుకొందా? రత్నంలాంటి పిల్ల ...అర్థం చేసుకో లేకపోయాను... పాపిష్టిదాన్ని ...' అని లెంపలేసుకొంటూ వాపోయింది ఆ అత్తగారు

మరి వారంరోజుల్లో చెల్లెలు వ్రాసిన జాబు తల్లికి వినిపించాడు రాజు.

'...అమ్మయ్యా, నిజంగా నాకు ఇప్పుడు తెలుస్తోంది. ఏ కోడలూ తన అత్తగారి ముందర భర్తను తన వాడుగా, చెప్పుకోకూడదు... పిచ్చి చేష్టలు చేసి మాట్లాడ నివ్వకుండా చేయకూడదు. అది ఆ తల్లి భరించదన్నయ్యా, భరించదు. నిజం... ... పాతికేళ్ళు తను పెంచానే! అనుకొంటుంది గాని, మరి ముప్ఫాతికేళ్ళు దాని చేతిలో పెడతాడిగా అనుకోదుగా ఆ తల్లి."

***

స్థానభ్రంశం

కమలా కాంత్

అర్ధరాత్రి మంచి నిద్రలో వున్న మూర్తిగారికి అకస్మాత్తుగా మెలకువ వచ్చింది. ఎవరో బాబుగారూ అని పిలిచినట్లయింది. ఈ వేళ కాని వేళ ఎవరా అనుకుంటూ మంచం దిగి ఒళ్ళు విరుచుకుని బద్ధకాన్ని పారద్రోలేరు.

ఆఫీసు జవాను రాములు ఒక్కడే తనని "బాబుగారూ" అని పిలుస్తాడు. అతనే అయివుంటాడు. ఈ అర్ధరాత్రి ఏమి ముంచుకొచ్చిందో అనుకొంటూ తలుపు తీశారు.

ఆయన ఊహ నిజమే అయింది.

"టెలిగ్రాం వచ్చిందండీ బాబుగారూ. ముఖ్యమేమోనని ఆదరాబాదరా వచ్చేసి" యాసమాటలతో జేబులోంచి టెలిగ్రాం కవరుతీసి మూర్తిగారికిచ్చేడు.

రాములు నెల్లూరు మనిషి చాల నెమ్మదస్తుడు కష్టజీవి. ఆఫీసులో యింతవరకు ఒకరిచేత మాట అనిపించుకోలేదు. అలాంటివాడు కాబట్టే అర్ధరాత్రయినా విసుగులేకుండా టెలిగ్రాం యింటికి తెచ్చాడు. యింకొకడయితే రేపొద్దున యివ్వొచ్చులే అని ముసుగుతన్ని పడుకునేవాడు.

"టెలిగ్రాం ఏమిటి చెప్మా' అని ఆలోచిస్తూనే కవరు చించేరు.

అంత ఆదుర్దాలోనూ మూర్తిగారికి రాములు యాస మాటలకు నవ్వు వచ్చింది. రాములు ఒకసారి చెప్పిన జోకుగూడ గుర్తుకు వచ్చింది ఆయనకు.

నెల్లూరునుండి ఓ పెద్దమనిషి గుంటూరులోని తన స్నేహితుడింటికి వెళ్ళేట్ట. మాటా మంచీ, భోజనాలు అయిన తర్వాత గుంటూరాయన తన కూతురితో "మేడమీద తాళాలేసి రామ్మా" అన్నారుట.

నెల్లూరాయన అదివిని సంతోషంగా "అరె- చెప్పలేదే- మిద్దెమీద సంగీత కచ్చేరీ అవుతోందా" అన్నాట్ట.

అది గుర్తుకొచ్చి నవ్వుతూనే టెలిగ్రాం తీసి చదివేరు.

"సువర్చల మెడ్రాస్ ఎక్స్‌ప్రెస్‌కు వస్తున్నది. స్టేషనుకు రావలసినది" సత్యం.

మూర్తిగారి అల్లుడిచ్చిన టెలిగ్రామది. పెదాలమీద దరహాసం ఎగిరిపోయింది. ఆయన వదనం మీద అనిర్వచనీయమైననీడలు కమ్ముకున్నాయి.

"అమ్మాయ్ వస్తోంది రాములూ – స్టేషనుకు వెళ్దాంపదండు" అన్నారు.

ఇంతలో గదిలో గోడగడియారం ఖంగు ఖంగుమని రెండు గంటలు కొట్టింది. బండి మూడు గంటలకొస్తుంది.

మూర్తిగారు భార్యను లేపేంతలోనే ఆవిడే లేచివస్తూ "ఏమిటండీ– అర్ధరాత్రి రాములొచ్చేడూ – ఏదో టెలిగ్రామంటున్నారూ –" అన్నది గాబరాగా.

"ఇదిగో – అల్లుడు టెలిగ్రాం యిచ్చేడు. కారణం బోధపడటంలేదు. ఉత్తరం వచ్చి నాలుగు రోజులు కూడా కాలేదు మూడు నాలుగునెల్లో ఏకంగా అటే బదిలీ అయి వస్తున్నామనీ ఈ లోపుగా రావడం కుదరదని రాసేడు, మరి యిప్పుడు అమ్మాయిని ఒంటరిగా ఎందుకు పంపుతున్నాడో అర్థంగావడల్లేదు" మూర్తిగారు ఆదుర్దా అంతా వ్యక్తపరిచేరు. "ఇదేమన్నా తొందరపడి పోట్లాడివచ్చేస్తున్నదేమోనండీ – మాట తొందరకూడా మా–"

"ఏమిటో – అయోమయంగా వుంది. రాములూ నేనూ స్టేషనుకెళుతున్నాంగానీ తలుపేసుకో –" మూర్తిగారు కండువా వేసుకుని బయలుదేరేరు.

ఇంతలో పిల్లలు లేచి కూర్చున్నారు. అక్క వస్తున్నదని తెలిసి కళ్ళు నలుపుకుంటూ మొహాలు చింకిచాటంత చేసుకున్నారు.

రాజేశ్వరి .... మూర్తిగారి భార్య. ఆవిడ మనసు మనసులో లేదు.

కూతురు అర్థాంతరంగా ఎందుకు వస్తున్నదో అర్థంగాక దానికి కారణాలతోరణాలు వెతుకుతున్నది. దగ్గర కూడా కాదాయెను. ఏదో కారణం వుండే వుండాలి.

సత్యం తన తమ్ముడే. పినతల్లి కొడుకు. చాలబుద్ధిమంతుడని సువర్చల నిచ్చి చేసేరు. కన్యాదాన ఫలం దక్కుతుందని సువర్చల బాగా ఎదగకుండానే పెళ్ళి చేశారు. సువర్చల ఎంతో గారాబంగా పెరిగింది సువర్చల వస్తున్నదంటే సంతోషంగానే వుంది. గలగలా తిరుగుతూ – పెత్తనం చెలాయిస్తూ – అందాలా మాటలుచెప్తూ – యింటిని నిర్వహించడంలో దానికదే సాటి, అదివస్తే యిల్లు ప్రశాంతంగా వుంటుంది, పిల్లల స్నాన పానాదులు, కాఫీలు అదే చూస్తుంది. పిల్లలంతా "పెద్దక్క" అంటూ ఒక నిమిషం విడిచి వుండరు. కాని సత్యం మనస్ఫూర్తిగా పంపుతున్నాడో లేదో – అలాగైతే మొన్ననే మూడు నాలుగు నెలలవరకూ రావడల్లేదని ఎందుకు రాస్తాడు.

"ఏకంగా ట్రాన్స్ఫరయాక వెళ్దాం. దూరాభారం ఖర్చు బోలెడవుతుం" అనివుంటాడు సత్యం. మరేనూ మాటలా – ఇంక సవేమిరా అని



వుంటుంది. పైగా యిప్పుడే వెళ్ళి తిరా ఐని మొంపికేసి వుంటుంది. ఇద్దరికీ మాటల యుద్ధం జరిగి వుంటుంది. అందులో మరీ అయిన సంబంధమేమో — మరీ యిదిగడుసుగా మాట్లాడి వుంటుంది. అందుకని హిమ్మన మంటాడు. లేకపోతే ఒంటరిగా ఎందుకు వస్తుంది,

ఆలోచనలు రాజేశ్వరిని నిద్రపోనీయలేదు — పిచ్చి ఆలోచనలు— అలాగే కూర్చుంది పోయిందామె—"

మూర్తిగారు, రాములు స్టేషను కెళ్ళేరు. ఇంటి రావడానికి యింకా పావుగంట వ్యవధి వుంది. ఇంకా వయం — అది సామాన్యంగా అందన్నట్టుగానే వసుంటుంది.

ద్రంలా వున్నది. కూతురు ఏ గొడవ తీసుకొస్తున్నదోమరి. ఇది తొందర పడినా సత్యం తొందరపడే వాడుకాదు. చాల నెమ్మదస్తుడు. హాస్యం పాలు కూడ ఎక్కువ. ఈ పిల్లకు తగ్గవా డయితే యిప్పటికి ఎన్ని రాద్ధాంతాలు జరిగేవో – పండుగకు రమ్మని రాస్తే మూడు నాలుగు నెలలవరకు రావడం లేదని వుత్తరం రాశాడు. మరి ఈ టెలిగ్రాం ఏమిటో –

ఇంతలో బండి వస్తున్నట్లుగా ప్లాట్ ఫారంమీద గంటా ప్రారంభ మయింది.

దడదడ లాడుకుంటూ బండివచ్చి ఆగింది. మూర్తిగారి గుండెకూడ దడదడ లాడటం మొదలు పెట్టింది.

రాములుకు మూర్తిగారి కూతురు తెలుసును– "నేను యిటు వెతుకుతా– మీరు ముందుకు పొండి" అన్నాడు రాములు.

"ఏదీ ఎక్కడా – కనబడదే – ఎందుకు రాలేదబ్బా – కూతురు కనబడక పోయేసరికి ఆదుర్దా ఎక్కువైంది.

చూసి చూసి విసుగు పుట్టి — "అమ్మాయ్ రాలేదు రాములూ వెళ్దాం పద" అన్నారు మూర్తిగారు.

మూర్తిగారిలో అస్తిమితం ఎక్కువైంది. "కారణం లేకుండా బయలుదేరి వస్తూ టెలిగ్రాం కూడ యిచ్చి ఎందుకు రానట్టు." ఏమిటో గొడవ అంతు చిక్కటం లేదు. మళ్ళా — రావడలేదని వుత్తరమో, టెలిగ్రామో వస్తుందేమో –

రాములు ఆఫీసుకు వెళ్ళాడు– మూర్తిగారు ముసిరే ఆలోచనలతో సతమతమౌతూ యింటికి వచ్చారు. చెప్పుల చప్పుడువిని గబగబావచ్చి తలుపు తీసింది రాజేశ్వరి.

"అమ్మాయేదండీ" అన్నది.

"అమ్మాయి రాలేదు– బండి అంతా వెదికేం—"

"సరిగా చూశారాలేదో– యిబ్బంది పడగలదు – ఒక్కర్తే కూడాను–"

"ఇద్దరమూ వెతికేం – రాకపోతే మళా రాజీ పడ్డారేమో – మానుకుని వుంటారు"

"ఏమో బాబూ– అర్థంకాని మనుషులు—" గొణుక్కున్నది రాజేశ్వరి. ఆదుర్దా అలా గొణుక్కునేట్లు చేసిందామెను.

ఆలోచనల ముసురులో నిద్రరావడంలేదు. నాలుగున్నర అయింది. ఇంకా నిద్ర ఏమిటని రాజేశ్వరి లేచి పెరట్లోకి వచ్చింది.

ఇంతలో ఒక రిక్షావచ్చి వాకిట్లో ఆగింది. సువర్చల సూట్ కేస్ తో వచ్చింది.

"అమ్మాయ్ – ఒక్కర్తెవే వచ్చేవుటే–" అని కావిలించుకుందికూతుర్ని రాజేశ్వరి.

గబగబా లోపలికి తీసుకుపోయి లైటువెలుతురులో చూసింది కూతుర్ని. అమ్మాయేకేం నిక్షేపంలా వుంది. కాస్త భారం దించినట్లయింది ఆమెకు.

మూర్తిగారు లేచివచ్చేరు బద్ధకంగా—

"టెలిగ్రాం యిచ్చేరు — బండికి రాలేదేమిటమ్మా?" అన్నారు.

"బండి అందలేదు నాన్నారూ — బస్సుకు వచ్చేను. బస్సు యిప్పుడే వచ్చింది."

ఆయనకు ఎలా అడగాలో తోచడ లేదు. "ఇద్దరూ పోట్లాడుకున్నారా" అంటే ఏమి బాధ పడుతుందో —

"మూడు నెలల వరకు రామన్నారు గదటమ్మా — ఉత్తరంవచ్చి నాలుగు రోజులు కూడా కాలేదు"

సువర్చల నవ్వి ఊరుకుంది.

"ఏమిటే — నవ్వి ఊరుకుంటే గాబరాపడి చస్తున్నాం, తల్లీ ఆ పెలి గ్రాం వచ్చినప్పటినుండీ—"

సువర్చల మళ్ళీ నవ్వింది. సూట్ కేస్ అక్కడపెట్టి గబగబా నిద్దరోతున్న పిల్లల వేపుకు దారితీసింది.

"అమ్మాయ్ — విషయం చెప్పకుండా నవ్వుతే మాకెలా తెలుస్తుంది. ఏం జరిగిందో చెప్పవే —"

"జరగడానికేముందే మరీనీ — ఏమీలేదు—" అంటూనే నవ్వింది మళ్ళీ సువర్చల.

మూర్తిగారికి తేల్చుకోలేక పాకివట్లయింది. చివరికి ధైర్యం చేసి అడిగేశారు —

"ఇప్పుడు రామన్నారుగా — సత్యంతో పోట్లాడలేదుగదా —"

"అవునే వాడితో పోట్లాడేదేమిటి—" రాజేశ్వరి భర్తకు వంతపలికింది.

"మీ తమ్ముడే బుద్ధిమంతుడన్నా — నేను ఒకగయ్యాళిని"

"మరి ఒక్కదానివే ఎలా వచ్చావుటా— నవ్వుతావుగానీ చెప్పవు."

"అబ్బ — ఏమీ లేదే — నేనేమి చెప్పను బాబూ— ఆ గొడవేదో వాళ్ళు ఉత్తరం రాస్తామన్నారు. నన్ను ఒక్క రోజుకూడా అక్కడ వుండొద్దన్నారు"

రాజేశ్వరి గతుక్కుమంది. తన అనుమానాలేవీ వృధాపోవడల్లేదు—"

అత్తగారూ — మామగారూ — కూడానా ,"

"అందరున్నా — మీ తమ్ముడు సరేసరి — వాళ్ళకి వంతపలికేడు. వుండడానికి వీల్లేదంటే లేదని —" మళ్ళీ నవ్వింది సువర్చల.

"ఎలాగో నాలుగు నెలల్లో యిస్తే స్తాంగా — నువ్వేమైనా వత్తిడి చేసేనా వెళ్తానని —"

"ఏదో అన్నను కో—అయినా'

మూర్తిగారికి నిర్ధారణ అయిపోయింది. ఈ పిల్ల సత్యంతో పోట్లాడే వచ్చింది. ఎంతని ఓపిక పట్టాడు. ఇదొహ గడుసుది. రుగ్మతం పెట్టుకొచ్చింది.

సువర్చల నవ్వుకోంది.

తలికీ తండ్రికీ ఆమెధోరణి కోపం తెప్పిస్తోంది.

"ఇది చెప్పేట్లులేదు — ఉత్తరం వస్తుందిగా — బయటపడుతుందిగా" అనుకున్నారు మూర్తిగారు— విసుగ్గా ముసుగుపెట్టుకుని పడుకున్నారు.

పిల్లలు నేనుండి పోతున్నారని అక్కడుంచిందని.

రాజేశ్వరమ్మ ఎన్నో విధాల అడిగి చూసింది. కాని సువర్చల సమాధానం నవ్వు—

ఆమెకూ విసుగువచ్చి వూరుకుంది—

* * *

మూర్తిగారు ఆఫీసుకెళ్ళేరు. ఉత్తరం ఆఫీసుకు వచ్చేవుంటుంది. ఏం రాస్తుందో. అమ్మాయ్ ఎలాంటి చిన్న నెత్తికి తెస్తుందో. వాళ్ళు ఏమి రాస్తారో ఏమిటో— అనుకుంటూ—

కాని వుత్తరం రాలేదు — మనసు చికాకుగావుంది. ఆ రోజల్లా అష్టమి.

తన గదిలో గడిపేడు. ఏపనీ చెయ్యబుద్ధి కాలేదు.

"బాబుగారూ – అమ్మాయ్ వచ్చిందేమి" రాములు అడిగేడు.

"వచ్చిందిరాములూ" పైకిఅని "నా తలకు ఒక సమస్యకూడా తెచ్చి వదిలే" అని లోపల గొణుక్కున్నాడు.

"సాయంత్రం కాళ్ళీడ్చుకుంటూ యింటికి వెళ్ళేసరికి ఇల్లంతా నానా రభసగా వుంది. పిల్లలు గోలచేస్తున్నారు.

రాజేశ్వరి స్లేటులో లడ్లు పెట్టుకొస్తూ — "మీ వియ్యపురాలు పంపింది మధ్యాహ్నం వుత్తరం వచ్చింది — మీ కూతురు ఒక గొడవతెస్తుందా—" అన్నది.

మూర్తిగారి వదన కళా విహీనమైంది—

"ఏమిటేమిటి?" అన్నారు ఆతృతగా.

"అందుకే – యింటికి నా పేరు మీద రాసిందావిడ– ఈ గొడవలు మీకు రాయడం భావ్యం కాదు" అనుకున్నారు మీ వియ్యపురాలుగారు."

"చంపక చెప్పుదూ — అనుకొన్నాంగా — గొడవ ఏదో అయిందని—"

"మీకు స్థానభ్రంశం కలుగుతోంది."

"తెలివితేటలు పక్కకుపెట్టి అర్థమయ్యేలా చెప్పు" విసుక్కున్నారు

"అబ్బ చెప్పవే– ఏం తోచడంలేదు పొద్దున్నుంచీ."

"అదేనండీ –మీకుస్థానభ్రంశం"

"నీకు మతిభ్రంశం–" అరిచేరు మూర్తిగారు–రాజేశ్వరికి నవ్వొచ్చింది.

"ఇప్పటివరకూ నాకు ఈ యింట్లో స్థానం ఏమిటి."

"నా తలకాయ– స్థానమంటూ ఒక చేడిస్తే నువ్విట్లా అడిగేదానివా,"

"అదికాదండీ."

"ఈ పిల్లలకు మీరేమవుతారు–"

"ఏమవుతాను – తండ్రిని–"

"అదే – యిప్పుడు – ఆ హోదా నుండి కదులుతున్నారు. స్థానం మార్పిడి– మీరు "తాత" కాబోతున్నారు."

మూర్తిగారు "ఆఁ" అన్నారు కళ్ళజోడు ఫ్రేముమీదుగా భార్యను చూస్తూ – ఆయన కళ్ళు మెరుస్తున్నాయ్.

"స్థానభ్రంశం–" అన్నది రాజేశ్వరి.

మూర్తిగారు వుత్తరం చదివేరు–

"సువర్చలను లేడీ డాక్టరుకు చూపించేము – నువ్వు అమ్మమ్మవి కాబోతున్నావు రాజేశ్వరీ– పదిరోజుల్లో మూఢమి – ప్రయాణానికి మంచి ముహూర్తాలులేవు– ఈ తొందరలో మేము రాలేక పోతున్నాం – మీరు రావడానికి సమయం లేదు– అందుకని అమ్మాయిని ఒంటరిగా పంపాల్సి వస్తోంది. మీ ముచ్చటలు తీర్చుకుని వీలయినంత త్వరలో పంపాల్సింది."

పిల్లమూక ఘొల్లుమంది –

మూర్తిగారి మనసు ఝల్లుమంది –

కళ్ళజోడు మ బా గా ముక్కు మీదకు లాక్కుంటూ –

"ఏదీ – ఆ లడ్లు యిటు తే–" అన్నారు.

***

చేసే పనేదీలేక ఈ తపస్సుకి సమకట్టామగానీ నాకంటూ వేరే కోరికలుగాని, ఇతరుల్ని నష్టపరచాలనే వుద్దేశంగాని ఎన్నడూ లేవు. నామిత్రులైన స్టాలిన్ ట్రూమన్‌లు ఏమి కోరివుంటే అవి నెరవేర్చుస్వామీ అంతే చాలు, నాకు' అన్నాట్ట చర్చిల్.

అదీ కథ. ఎవరో వేళాకోళానికి సృష్టించిన ఈ కథలో చర్చిల్ మనస్తత్వంమీదా ... అతనిలో పరిపక్వమైన గడుసుతనంమీదా, రాజకీయ చతురతమీద, ఒక నిశితమైన, నిజమైన విమర్శ వుంది.

* * *

ఫస్ట్‌డ్యూక్ ఆఫ్ మార్ల్‌బరో సంతతి వాడూ, టోరీ డెమోక్రాట్ పార్టీ స్థాపకుడైన లార్డు రాండాల్ఫ్ చర్చిల్ కుమారుడూ అయిన సర్ విన్‌స్టన్ లియొనార్డు స్పెన్సర్ చర్చిల్ 1874 వ సంవత్సరం నవంబరు 30 వ తేదీని జన్మించాడు.

చదువులో చాలా వెనకబడ్డాడు చర్చిల్. ఎంతసేపూ కట్టె సిపాయి బొమ్మలతో ఆడుకోడం చర్చిల్‌కి చిన్ననాటి కాలక్షేపం. చిన్నతనంలో ఒకసారి అతనెలా చదువుకుంటున్నాడో చూద్దామని వెళ్ళిన తండ్రికి అతను ఏకాగ్రదృష్టితో బొమ్మ సైన్యాల మధ్య యుద్ధాలేర్పాటుచేసి నడిపిస్తూ వుండిన దృశ్యం కంటబడ్డాది. ఇరవై నిమిషాలైనా అతను తిరిగిమాళ్ళేదుట చివరికి 'అబ్బాయీ పెద్దయ్యాక ఆర్మీలో చేరుతావుట్రా ?' అని తండ్రి పలకరిం



చాట్టు అంతకన్నా కావల్సిందే ముంది చర్చిల్‌కి... ... 'బొమ్మ సైన్యంలే వాడినిత భాగాన్ని సూచించాయి' అన్నాడు చర్చిల్, తన గురించి తామ వ్రాసుకుంటూ, ఇగవై సెళ్ళ వెళ్ళకముందే ఆర్మీలో చేరాడు చేరి దగ్గర్నుంచీ యుద్ధముగా దూకుదామని ఉబలాటం అప్పుడెక్కడా యుద్ధంలేదు. చివరికి మరుసటి ఏడాది, ఎక్కడో క్యూబాలో స్పెయిన్ ప్రభుత్వానికి అక్కడి తిరుగుబాటు దార్లకీ జరిగిన యుద్ధానికి, పిలవని పేరంటంగా సెలవు పెట్టి 'డైలీ గ్రాఫిక్' అనే పత్రిక్కి యుద్ధవార్తలు పంపే విలేఖరిగా కుదిరాడు మళ్ళీ రెండేళ్ళకి ఇండియాలో మాలకండ్ కనుమ దగ్గర తిరుగుబాటు... .. అక్కడా, సైనికుడుగా యుద్ధంలో పాల్గొనే అవకాశం లభించకపోతే "అలహాబాద్ పయొనీర్" "డైలీ టెలిగ్రాఫ్" అనే పత్రికల యుద్ధ విలేఖరిగా వెళ్ళాడు. ఇక్కడి అనుభవాలన్నిటితోనూ ఆర్మీలో పెద్ద పెద్ద ఆఫీసర్లు ఎలాటి అవకతవక పన్లు చేస్తారో సోదాహరణంగా వివరిస్తూ మాల్కండ్ యుద్ధం, కథా కమామీషూ అని ఒక పుస్తకం రాశాడు అది మనసులో పెట్టుకొని రెండేళ్ళతర్వాత సూడాన్ లో యుద్ధం ఒస్తే, దాంట్లో యితను పాల్గొనకుండా అడ్డుపడ్డాడు లార్డ్ కిచెనర్ అయినాసరే భూమ్యాకాశాలు కదిలిచ్చి, తన స్వంత ఖర్చుల మీద అక్కడికి వెళ్ళటానికి అనుమతి సంపాదించాడు. ఆ మరుసటి ఏడాది ఆఫ్రికాలో బోయర్ల యుద్ధం చర్చిల్ మేధకి ఒక పరీక్ష అయింది. "మార్నింగ్ పోస్ట్" అనే పత్రికకు యుద్ధ విలేఖరిగా వెళ్ళిన చర్చిల్ని బోయర్లు పట్టుకొని జైల్లో వేశారు. "నిన్ను తేలిగ్గా ఒదుల్తాం అనుకోకు బ్రదర్! నువ్వు ఒక 'లార్డు'గా రబ్బాయివి. నీలాటివాళ్ళు మాకు రోజూ దొరకరు" అన్నాడు వాళ్ళలో ఒక ముఖ్యుడు. రాత్రికి రాత్రి చర్చిల్ జైలుగోడ దూకి బైట పడ్డాడు.

* * *

ఎన్నికల్లో పాల్గొనడం, గెలవడం, ఓడిపోవడం యివన్నీ చర్చిల్‌కి చిన్న చిన్న చదరంగపు ఎత్తులు. గెలుపులోని బాధ్యతపట్లా, ఓటమిలోని సరసత పట్లా ఒకేరకం ధీమా చూపిన బహుకొద్దిమందిలో చర్చిల్ ఒకడు.

రాజకీయాల్లో అంతగా కొమ్ములు తిరిగిన వ్యక్తి పదవి లేకపోయేసరికల్లా ఒడ్డునపడ్డ చేపలా కొట్టుకుపోడం సహజం. చర్చిల్‌కి అలాంటి ఇబ్బందేమీలేదు. రాజకీయ రంగం నుంచి ప్రజలు అతన్ని నెట్టివేసినప్పుడల్లా అతను వెంటనే రచనారంగంలోకి దుమికి చరిత్రలో నిలబడగల చరిత్రలు వ్రాశాడు ఆంగ్లేయుల చరిత్ర, ప్రథమ ప్రపంచ సంగ్రామ చరిత్ర, ద్వితీయ సంగ్రామ చరిత్ర,


మార్ల్‌బరో జీవిత చరిత్ర, ఇత్యాదులు కాక సావ్రోలా అనే నవల కూడా వ్రాశాడు

రచనలు చేసి బాగా డబ్బు చేసుకున్న వాళ్ళలో చర్చిల్‌ని ఉదహరించక తప్పదు. మామూలుగా సంవత్సరానికి 35000 పౌన్లు పుస్తకాలమీద రాయల్టీగా వచ్చేవి.

1931లో ఒకసారి ఒక చిన్న కారు అతన్ని ఢీకొట్టగా ఆ డ్రైవర్ని క్షమించి వదిలేసి, ఆ సంఘటన వివరంగా వ్రాసి పంపించి 900 పౌన్లు పత్రికలవాళ్ళ నుండి రాబట్టాడు. రెండవ ప్రపంచయుద్ధం అనంతరం ఎలెక్షన్‌లో ఓడిపోతే, "హాయిగా పరుపుమీద పడుకుని దొర్లుతూ" రెండవ ప్రపంచ యుద్ధ చరిత్ర డిక్టేట్ చేసి, అతను సంపాదించిన డబ్బంతో లండన్‌కి 25 మైళ్ళ దూరంలో 500 ఎకరాల భూమి!

* * *

1940 నుంచి 45 వరకూ చర్చిల్ బ్రిటిష్ ప్రధానిగా వుండిన కాలం అతని అరవై సంవత్సరాల రాజకీయ జీవితానికే కాక, సర్వనాశనాన్ని ఎదుర్కోవలసిన బ్రిటన్ చరిత్రకే జ్యోతిర్మయమై నిలచింది. ఈ యుద్ధోన్మాది ప్రధానిగావస్తే దేశానికి ప్రపంచానికి ఎలాటి విపత్కర పరిస్థితులు కలగజేస్తాడోనని లార్డ్ నెవిల్ చాంబర్లేన్ ఇతన్ని అడ్డుపెట్టి అడ్డుపెట్టి చివరికి హిట్లర్ సవాలును ఎదుర్కోటానికి చర్చిలే సమర్థుడని



గుర్తించి ఒప్పుకోగానే తన రాజకీయ చతురత, యుద్ధనైపుణత ప్రదర్శించి మబ్బువిడిచిన ఎండలా తీక్షణంగా విజృంభించి ప్రజాస్వామ్యం ప్రపంచ చరిత్రలో పునరుజ్జీవనం పొందేటట్లు చేశాడు.

* * *

చర్చిల్ సమరోత్సాహి. ఈ సమరోత్సాహం లోంచి సామ్రాజ్య విస్తరణ కాంక్ష, జాతీయ దురభిమానం జనించి విజృంభించాయంటే ఏమీ ఆశ్చర్యంలేదు. భారత దేశానికి స్వాతంత్ర్యం యివ్వటం విషయంలో చర్చిల్ అంత దుష్టుడూ అతనేగాని మరొకడు లేడనిపించాడు

అతడు భారత దేశ స్వాతంత్ర్యం మీద చేసిన వ్యాఖ్యానాలు ఈనాడూ వింటే కూడా గుండె మండిపోతుంది. సైంధవుడిలాగా అడ్డు నడ్డాడు. "కౌపీనంతో అర్ధనగ్నంగా నిలబడే ఆ యాచకుడు" (గాంధీ) ఎప్పుడూ ఈ విషయం సంప్రదించ బోయినా


"నో సర్" అనే పొడి మాటలు చర్చిల్ నోట సిద్ధంగా వుండేవి.

* * *

చర్చిల్ హాస్యోక్తులు ప్రపంచ ఖ్యాతి గాంచినవి

చర్చిల్ 70 వ జన్మదినం నాడు ఒక ఫోటో తీసి, కాపీ అందిస్తూ "మిస్టర్ చర్చిల్! ఇది మీ 70 వ జన్మదినపు ఫోటో మీకు నా శుభాకాంక్షలు మీ 80 వ జన్మదినాన కూడా ఇలాగే ఫోటో తీయగలననీ, శుభాకాంక్ష తెలియజేయగలననీ ఆశిస్తాను" అన్నాడట, ఫోటోగ్రాఫర్.

చర్చిల్ అతన్ని ఎగాదిగా చూసి



"ఏం! ఆరోగ్యంగానే కనిపిస్తున్నావే! ఇంకో పదేళ్ళేకదా! బ్రతుకుతావను కుంటాను" అన్నాట్ట

"డండీ" నియోజకవర్గంలో ప్రచారానికి వెళ్ళినప్పుడు ఒక మహిళ, "మీ మీసాలన్నా రాజకీయాలన్నా నాకు బొత్తిగా గిట్టవు!" అన్నదట, చర్చిల్ తో

చర్చిల్ "అమ్మా! నవ్వు ఆ రెండిట్లో దేనికోలికి ఒచ్చే అవసరం లేదు అందుకని అవి నిన్ను బాధించవు" అన్నాడు

ఒకసారి పార్లమెంటులో సర్ విలియమ్ జాయిన్సన్ హిక్స్ అనే ఆయన మాట్లాడుతూ వుంటే చర్చిల్ నిరాదర సూచకంగా తల అడిస్తున్నాడట

"చర్చిల్ గారు ఏదో తల అడిస్తున్నారు గాని, నేను మనవి చేసుకొనేదేమిటంటే, నేనిక్కడ నా స్వంత అభిప్రాయాలే చెబుతున్నాను" అన్నాడట హిక్స్

"అవునండి నేను కూడా నా స్వంత తలకాయే అడించుకుంటున్నాను" అన్నాడు చర్చిల్.

చర్చిల్ తీరిగ్గా వున్నప్పుడు చిత్రకళలో తనకున్న ప్రవేశాన్ని పురస్కరించుకుని పెయింటింగ్స్ వేసేవాడు

"ఏమండీ, తమరు ఎప్పుడూ లాండ్ స్కేప్సే పెయింట్ చేస్తారేం?" అన్నాట్ట ఒక అభిమాని.

"అదేనండి, చెట్లూ కొండలూ

ఏమని చిత్రించడంలో అన్యాయం చేసేనని ఫిర్యాదు చెయ్యవుకదా అందుకు


యాల్టాకాన్ఫరెన్స్ సందర్భంలో బ్రిటన్ రష్యా కొంత ఏకీభావం పెంచుకొన్నాయి అప్పుడు స్టాలిన్ చర్చిల్‌తో తమరు ఇది వరకంతా మా గురించి చాలా నిర్దయగా మాట్లాడుతూ వుండేవారు అన్నాడు

అవునండి అప్పుడు తమరు మా పక్షాన వుండేవారుగాదు అన్నాడు చర్చిల్

రెండో ప్రపంచయుద్ధం జరిగే రోజుల్లో ఒకసారి చర్చిల్ అమెరికా వెళ్ళి అధ్యక్షుని భవనంలో మకాం చేశాడు రూజ్‌వెల్టూ ఆయనా చర్చలు చేసి అవి మళ్ళీ కలుద్దాం అనుకొని ఏర్పాటు చేసుకున్నారు ఆ టైమ్‌కి సరిగ్గా చర్చిల్ తన గదిలో బట్టలు మార్చుకొనే ప్రయత్నంలో వున్నాడు రూజ్‌వెల్టు తొందరగా తలుపు తెరవగా చర్చిల్ చేతికి దొరికిన గుడ్డ ఏదో గబాలున కప్పుకోటానికి ప్రయత్నిస్తూ కనబడ్డాడు

రూజ్‌వెల్టు సారీ అని ఏదో అనబోయాడు

బ్రిటిష్ ప్రధానికి అమెరికన్ ప్రెసిడెంట్ దగ్గర దాచవలసిందేమీ లేదని తమరు గ్రహించి వుంటారు అన్నాడు చర్చిల్



ఒకసారి న్యూయార్క్ ట్రిబ్యూన్ పత్రికా విలేఖరి ఒకరు చర్చిల్ అమెరికాకు రాగానే కలుసుకొని ఎవరికో పరిచయ వాక్యాలు చెప్పి వీరు చాలా ఉపన్యాసాలు చేశారు అన్నాట్ట

చేసిన ఉపన్యాసాల కంటె నాలో చెయ్యవలసినవే ఎక్కువండి అన్నాడు చర్చిల్ వినయంగా మందహాసం చేస్తూ

1922 లో చర్చిల్ పార్టీవారు ఓడిపోయి టోరీలు గెలిచారు. చర్చిల్ కూడా ఓడిపోయాడు ఫలితాలు తెలిసేనాటికిచర్చిల్ అపెండిసైటిస్ ఆపరేషన్ కోసం ఆస్పత్రిలో వున్నాడు

అరె! కళ్ళు మూసి తెరిచేవేళకి నాకు పార్టీలేదు ప్రభుత్వం లేదు సీటు లేదు అపెండిక్స్ కూడా లేకుండా అయిందే! అన్నాడు చర్చిల్

1929 లో ఓడిపోయినప్పుడు చర్చిల్‌ని తమరు రాజకీయాల

మంచి విరమిస్తారా అని ఎవరో అడిగారు

"విరమించాల్సిందే గాని నేను ప్రధానమంత్రి అవుతాననే ఆశ యింకా సన్నగిల్లందే?" అన్నాడు చర్చిల్.

రెండో ప్రపంచయుద్ధం తర్వాత మళ్ళా చర్చిల్ ఓడిపోయి దు చర్చిల్ మీద విజయం సాధించిన అట్లీ— బహుశా యిది ఒక మారు వేషంలో వచ్చిన మంచి అనుకుంటాను" అన్నాడట చర్చిల్‌తో

ఔనౌను ఐతే వేషం మరీ పోల్చుకోలేనంత యిదిగా వున్నట్లుంది" అన్నాడు చర్చిల్—

పోనీ ఇప్పుడేనా రాజకీయాల్నుంచి విరమిస్తారా? అన్నారు ఇంకొకరు.

"అప్పుడేనా? దేశమైనా ఇంకా బాగుపడాలి లేకపోతే నేనైనా యింతకంటె చెడిపోవాలి అంత వరకూ మనం దిగం అన్నాడు చర్చిల్

చర్చిల్ ప్రధాన మంత్రిగా వుండినరోజుల్లో ఒకసారి ఒక ప్రతిపక్ష ప్రభువుడు ఏదో ఉపన్యాసం ఇస్తూ చర్చిల్ నిద్రపోతుం గమనించి నేను మాట్లాడుతూ వుంటే తమకు నిద్ర వస్తుందా! అని గదమాయించి అడిగాట్ట

"లేదండి నేను కావాలనే నిద్రపోయాను!" అన్నాడు చర్చిల్

ఒకసారి లండన్ నగరం పై బాంబులు పడ్డాయి చాలా విధ్వంసం జరిగింది ప్రజల్లో— అప్పుడు చర్చిల్ చేసిన వ్యాఖ్యానం — గురువారం రాత్రి బాంబులు పడ్డప్పుడు 2?4 టన్నుల బాంబులకి 1?0 మంది మాత్రం చ పోయారు— అంటే ఒక టన్ను బాంబులకి ముప్పావు వ మనిషిమాత్రం చనిపోయాడన్నమాట!

* * *


చర్చిల్ ఉపన్యాసాలు స్వయంగా తయారు చేసుకొనేవాడు ఎంత పెద్ద ఉపన్యాసమైనా సరే ముందుగా వ్రాయించి బట్టీ పట్టవలసిందే కంఠతా వచ్చాక తన గదిలో కూర్చుని అదంతా తన టేబిల్ పైకి గుద్దుతూ రిహార్సు చేసుకొనేవాడు— వేదికమీద అదంతా ఒక్కమాటా పొల్లుపోకుండా గడగడ ఒప్పచెప్పేసేవాడు

ఒక విశేషం ఏమిటంటే ఉపన్యాసం పూర్తిగా ఉపన్యాసం చెయ్యటానికి ముందే కాపీలు టైప్ చేయించి పత్రికలవారికి అందజేసేవాడు అందులో ఉపన్యాసం మధ్యలో అక్కడక్కడ శ్రోతల హర్షధ్వానాలు అని ఉండవలసిన చోట్లా గుర్తుపెట్టేవాడు

— భగోరా

***

పదండి ముందుకు



ఈ పై బొమ్మలో ఇదీ సమస్య — ఒకటినుంచి ఇరవై వరకు అంకెలున్నాయి ఒకటి అని గుర్తు పెట్టిన చోటునుంచి బయలు దేరాలి ఒకసారి ప్రయాణం చేసిన ఏ గీ మీదికి మళ్ళీ రెండో సారి రాకూడదు ఒకసారి చేరుకున్న అంకెమీదికి మళ్ళీ రెండో సారి రాకూడదు ఒకటినుంచి బయలుదేరి ఏ యే అంకెలమీదుగా ప్రయాణంచేస్తే మళ్ళీ ఒకటి దగ్గిరికి వస్తారు? తొందరలేదు నెమ్మదిగా ప్రయత్నించండి ఒకసారి కుదరకపోతే ఇంకోసారి — మీ ఇష్టమైనన్నిసార్లు ఓపికగా ప్రయత్నించండి వెళ్ళిన గీత మీదుగా వచ్చినఅంకెమీదుగా మళ్ళీ వెళ్ళకుండా ఒకటి దగ్గిరికి తిరిగి రావటం ముఖ్యం

(జవాబు 120 పేజీలో)

కిశోర ప్రాయం

విజయలక్ష్మి రామకృష్ణన్..

(గత సంచిక తరువాయి)

"పోయి భాగ్యను స్నేహితుణ్ణి తలచుకునే దేవుణ్ణి తలుచుకున్నాడు పోయేముందు అంతప్రాణం ఆ స్నేహితుడంటే! అన్నారు ఊళ్ళో వాళ్ళు రాఘవరావు ఏ దేవుడి పేరు తలవలేదని వాళ్ళకు తెలియదు రెండు వారాలయ్యాక వసంతను వెంటపెట్టుకుని అందరు బందరు వచ్చారు జానకి కార్లో కూర్చుని వస్తూ భగవంతుడా! బాధ్యతలు నా తలపైన మోపావు వాటిని సరిగ్గా నిర్వర్తించే శక్తి కూడా కలుగచెయ్యి అని ప్రార్థించింది

ఏ మార్పు లేకుండా గడిచాయి కొన్నాళ్ళు ఆ మధ్యాహ్నం జానకి ఏదో చదువుకుంటున్నదల్లా క్లాగంటు చప్పుడువిని బైటకు వచ్చింది నటేశయ్యర్ ఆయన భార్య దిగుతుండడం చూసి అనంతా మీ మామయ్యను పిలువు అంది

వచ్చినావిడ జానక్కి బొట్టుపెట్టి వచ్చే శుక్రవారంనా బాలుకు పెళ్ళి కుంభకోణంలో పిల్ల ఇంట్లో చేస్తారు ఆదివారం తిరిగి వస్తాం ఆ సోమవారం సాయంత్రం మీరు వచ్చి పెళ్ళి కూతురును చూసిపోవాల పాట కచేరి వుంది వేళ ఉండగానే రండి అన్నది తప్పకుండా వస్తాం పిల్ల మీకు స్వంతంలోనే నటకదా బాగుంటుందా ఏం చదివింది అనడిగింది జానకి మా అన్న పెండ్లానికి స్వంతందా సంప్రదాయమైన కుటుంబం అందంతి దా త్రాగేదా? పాట బాగా తెలును ఇంట్లో పనులన్నీ వచ్చు దానికి మించి ఏమికావాలె అంది నటేశయ్యర్ భార్య కమలాంబాళ్

జానకి ఔను లెండి అది నిజమే అన్నది వాళ్ళు వెళ్ళాక అయితే వాళ్ళని అడిగితే ఏమి తప్పో అని అడగలేదు ఇది ఆషాఢ మాసం కదా ఆషాఢం శూన్యమాసం కదా ఇప్పుడు పెళ్ళెట్లా చేస్తారండి అన్నది భర్తతో మనకు ఆషాఢం శూన్యమాసం వాళ్ళకు పెరటాసి శూన్యమాసం వచ్చివదిక్కళ్ళా

"వాళ్ళది సౌరమానం, మనది చాంద్రమానం" అన్నాడు నారాయణరావు. "ఏమిటో అరవగొడవ" అంది జానకి. "మన గొడవ వాళ్ళకి తెలుగు గొడవ" అన్నాడు నారాయణరావు.

ఆశీర్వాదం వచ్చేప్పటికి నారాయణరావు అనంతను వెంట పెట్టుకు వెళ్ళి బాలకృష్ణన్‌కు బహుమతి యివ్వడానికి పుస్తకాలు కొన్నాడు "సైలెన్స్" అనే రష్యన్ నవల, జాఫే ఆషో వ్రాసిన "పెలెండ్ అండ్ ది బుక్" అందూ సాన్‌పీల్డు వ్రాసిన "దిటాక్ ఆన్ వర్లు పావర్టీ" కొని తెచ్చారు. వసంత వాటిని పచ్చ కాయితం చుట్టి రిబ్బన్ ముడివేసి అందించింది.

జానకి పెళ్ళికూతురుకు ఒక వెంకటగిరి చీర పెట్టెలోంచి తీసింది. నారాయణరావు "అరవవాళ్ళకు నూలు చీరలు నచ్చవు" అన్నాడు. జానకి చీర పెట్లో పడేసి, వెండి గంధపు గిన్నె తీసుకు బయలు దేరింది. పాట కచేరి ఎవరిదని అడిగారు, పెళ్ళింటికి చేరాక "పాడే అమ్మాయే పెళ్ళికూతురని" చెప్పారెవరో. బాలకృష్ణన్ సేలం పట్టుపంచె కట్టుకున్నాడు స్నేహితులను రిసీవ్ చేసుకుంటున్నాడు.

పెళ్ళికూతురు పేరు మీనాక్షి. చామన చాయరంగు. కాస్త పళ్ళు ఎత్తు. రవ్వల కమ్మలు ముక్కు పుడక మెరిసి పోతున్నాయి. బిగుతుగా అల్లిన జడమీద గుండ్రంగా పళ్ళెంలాగా పేర్చిన పూలు, నెత్తిమీద రాగిడి, [illegible] రాళ్ళ బిళ్ళ, చిలకల [illegible], మెళ్లో కాసుమాల, [illegible] మూడు గొలుసులు, [illegible] వెడల్పు అంచుగల బరువైన [illegible] పట్టుచీర, ఆ అమ్మాయిని చూస్తూనే వుండిపోయింది అనంత. గొంతు శ్రావ్యంగా లేదు కాని పాట శాస్త్రోక్తంగా వుంది. పాట కచ్చేరి అయ్యేదాకా వుండలేక "ఇది మీ కోడలుకు యివ్వండి" అని గంధపుగిన్నె కమలాంబాళ్ చేతికిచ్చింది జానకి. ఆవిడ జానక్కి పసుపు కొమ్ములు

సీరియల్

కొబ్బరికాయ పెట్టి తాంబూలం యిచ్చింది. నారాయణరావు బాలకృష్ణన్‌కు పుస్తకాలు యిస్తూ "చదివే అలవాటు జీవితంలో ఎప్పుడు విడువకు! అది ఒక వరం లాంటిది" అన్నాడు. పుస్తకాలు తీసుకుంటూ "అన్నిటికన్న పెద్దవరం మీ అభిమానం నాకు" అన్నాడు బాలు. తిరిగివచ్చాక వసంత చెల్లెల్ని "పెళ్ళికూతురెట్లా వుందని" అడిగింది. "నాకు నచ్చలేదు బాబు" అనేసింది అనంత. అంతటితో ఆ ప్రసక్తి ఆగిపోయింది.

ఐదు నెలలు తిరక్కుండానే ఒకరోజున "బాలకృష్ణన్ భార్య నూతిలో దూకిందని, నిచ్చెన వేసుకుని బైటకు తీశారని" విని అందరూ విభ్రాంత


పోయారు. కబురు తీసుకు వచ్చిన పనిమనిషి కూడా అట్టి మనిషికూడా కాదం టుంది. "మూడో వెలట" అన్నది. బాలకృష్ణ నసంతా వికలమయి పోయింది.

ఆ తర్వాత వారం రోజులకు అనంతను చూచి కాలేజిలో అమ్మాయిలు గుసగుసలాడ్డం, నవ్వుకోడం చూసి పిచ్చెక్కి నట్టయింది అనంత. ధైర్యంచేసి ఇద్దర్ని అడిగింది "మాకేం తెలుసు, అందరు అనుకుంటున్నారు" అన్నారు వాళ్ళు. 'మీకు తెలియదని నాకు తెలుసు, కాని అందరు అనేకు నేది మీకు తెలుసు. అది నాకు తెలియదు. చెప్పండి కాస్త' అంది అనంత మొండిగా, వ్యంగ్యంగా.

"బాలకృష్ణన్ భార్యకు జబ్బుగా వుందట. వెళ్ళిచూసిన వాళ్ళందరిని "మీకు అనంతలక్ష్మి తెలుసునా? ఎవరా అమ్మాయి" అనడుగుతున్న దట" అని చెప్పారు. అనంత క్లాసు మేట్సు. అనంత నివ్వెరపోయింది. దాంట్లో నిజం తేలాలనిపించింది. అది విజయమయితే కారణం తెలుసుకోవా లనిపించింది ఆరోజు జానకితో అంది

"బాలు భార్యకు జబ్బుగావుందట అత్తయ్యా, వెళ్ళిచూసి వద్దామా" అని. "ఏమి జబ్బు? నూతిలో పడిందని విని చూడ్డానికి వెళ్తే వేడుకోళ్ళా పోతివచ్చామనుకుంటారు. మన మేమీ వెళ్ళక్కర్లా" అన్నది జానకి. కాదని పట్టుపట్టింది అనంత. జానక్కి విసుగెత్తి "పరేవద"మంది. కారు మళ్ళీ రిపేరుకెళ్ళింది రిక్షాలో వెళ్ళారు. బాలకృష్ణ అత్తా మామ వచ్చారు. ఇల్లంతా కంగారుగావుంది. బాలకృష్ణన్ అత్త "ఎవరో కులం గోత్రం లేని పిల్లను ప్రేమించాడట. ఉత్తరాలు వ్రాశాడట. నా పిల్ల గొంతెందుకు కోయాలి? ఊరేగకపోయాడు దాంతోనే" అంటూ అరుస్తోంది.

జానక్కి తగని చిరాకు వేసింది. "వద్దంటే విన్నావా! ఎందుకువచ్చినట్టదినం యిది!" అన్నది అనంతతో. అనంతకు పట్టుదల ఎక్కువైంది. మీనాక్షి పడుకున్న గదిలోకి వెళ్ళారు. వాళ్ళనుచూసిన మీనాక్షి 'మీకు అనంతలక్ష్మి, మావారి స్నేహితురాలు తెలుసునా" అనడిగింది. జానకి నిర్ఘాంతపోయింది అనంత ధృఢంగా "ఆఁ తెలుసు, మా కాలేజీలో ఆ పేరుతో ఇద్దరం వున్నాం నా పేరు కూడా అనంతలక్ష్మి! ఏం ఎందుకు?" అన్నది మీనాక్షి అనుమానంగా చూస్తూ "మీరేనా మావారి స్నేహితురాలు? మీకేనా ఆ వుత్తరం వ్రాసింది?" అడిగింది. అనంత మరింత ధృఢంగా "కాదు. బాలకృష్ణన్ నాకెప్పుడు ఉత్తరం వ్రాయలేదు. ఇంకో అనంతలక్ష్మికి వ్రాశాడేమో తెలియదు. తెలుసుకోడానికి ఇప్పుడు వీలేదు. ఎందుకంటే ఆ అమ్మాయి ఆరునెల్లక్రిందటే టైఫాయిడ్ వచ్చి చచ్చిపోయింది" అన్నది. "నిజంగా?" అన్నది మీనాక్షి. అనంత పకపక నవ్వి "ఏమిటండీ అసలు కథ? నాకేమి పట్టింది అబద్ధం చెప్పడానికి?" అంది.



మీనాక్షి కళ్ళలో ఓ తృప్తి ఒక శాంతిరేఖ మెరిసింది. 'పద అత్తయ్యా వెళ్దాం', అంటూ బైటకు వచ్చింది అనంత. జానకి కళ్ళింకా దహించుకుపోతోంది. అనంత గొంతు పిసికెయ్యాలన్నంత కోపంగా వుందామెకు.

వాకిట్లోకి రాగానే బాలకృష్ణన్ ఎదురయ్యాడు. హాస్పిటల్ నుంచి కాబోలు, మందు సీసావుంది అతని చేతిలో. అనంతను జానకిని చూసి బిత్తరపోయాడు తడబడుతూ 'మీరా' అని మాత్రం అనగలిగాడు. జానకి అతనితో మాట్లాడలేదు. అనంత అతని వంక అసహ్యంగా చూస్తూ 'ఔను నేనే, ఏం అంత బెదిరిపోతున్నారు? మీ బ్రతుకు బూడిద చేసుకోడానికి, మీ సుఖానికి నిప్పు

వదులుకోడానికి మీకు హక్కు వుండవచ్చు కాని పరాయివాళ్ళ పరువు మర్యాదలు మంటగలపడానికి మీకే మీ హక్కు లేదని గుర్తుంచుకోండి. అందరికి ఏనుగు చర్మం, ఎనుబోతు చర్మం వుండదు' అ.ది. బాలకృష్ణన్ నోటమాట రాక శిలలాగ నిల్చునిపోయాడు అనంత, జానకి రిక్షా ఎక్కి వెళ్ళిపోయారు.

ఇంటికి వచ్చేవరకూ రిక్షాలో జానకి అనంతతో పలకనేలేదు. అనంతకు అందరిమీద అమితమైన కోపంగా వుంది ఇంటికి వెళ్ళగానే జానకి భర్త గదిలోకి వెళ్ళింది.

నారాయణరావు ఏదో రస్సెల్ పుస్తకం చదువుకుంటున్నాడు. 'నేను నెత్తిన నోరు పెట్టుకు చెప్పాను. దాన్ని మగపిల్లల కాలేజీలో చేర్పించవద్దని! మీరు విన్నారుకారు. నా మాటంటే మీకు లెక్కలేదు. ఎప్పుడూ లెక్కలేదు మీకు' అంది జానకి

నారాయణరావు పుస్తకం మూయకుండానే 'కూర్చో జానకీ కూర్చుని స్థిమితంగా మాట్లాడు' అన్నాడు భార్యతో జానకి 'బాలూ అంటే ప్రాణం మీకు! వాడు మన పరువు తీశాడు ఇప్పుడు' అంది.

చురక తగిలినట్లయింది నారాయణ రావుకు. 'సరిగ్గా చెప్పు ఏం చేశాడు బాలా' అనడిగాడు. 'అనంతకు ఉత్తరాలు వ్రాసేవాడట మనకు తెలీదు వాడి భార్యకు తెలిసిందట! ఆ పిల్ల పిచ్చెత్తినట్లుగా మంచంమీద పడి చూడవచ్చే వాళ్ళందరితో అనంత, దాని మొగుడు ఉత్తరాలువ్రాసుకుంటూరని చెప్తున్నది' అంటూ మొదలు పెట్టి బాలకృష్ణన్ యింట్లో జరిగిందంతా విశదీకరించింది నారాయణ రావు కోపం అవధులు దాటింది.


'బాలకృష్ణన్ అటువంటి వాడా? ఎంత మోసపోయాము' అన్నాడు. 'అనంతా' అని పిలిచాడు. అది పిలుపుకాదు అరుపు! అనంత నారాయణరావును చూచి వణికిపోయింది. 'ఏం వ్రాశాడా రాస్కెల్? నువ్వెందుకు చెప్పలేదునాకు?' అన్నాడు.

అనంత గబగబా తన గదిలోకి వెళ్ళి ఏదో పుస్తకంలో చింపకుండా వుండిపోయిన ఉత్తరం తెచ్చి నారాయణరావుకిస్తూ 'ఇది ఒక్కటే నాకు బాలకృష్ణ వ్రాసిన ఉత్తరం' అన్నది. నారాయణరావది చదివి 'నువ్వు బదులు వ్రాశావా, ఎక్కడకు వెళ్ళి కలుసుకున్నావు' అనడిగాడు. 'ఔను బదులు వ్రాశాను. నేను ఎక్కడికి రాను, మా మామయ్య ఇంట్లో లేరు తమరు యింటికే వచ్చిమాట్లాడమని' వ్రాశాను అన్నది పళ్ళు బిగబట్టి.

'ఉహుఁ. వచ్చి ఏంమాట్లాడాడు' అన్నాడు నారాయణరావు. అనంత కోపాన్నంతా అణచుకుని 'ఎల్లుండి మా అమ్మ పెళ్ళికూతురను చూడ్డానికి వెళ్తున్నదని' చెప్పాడు. 'నువ్వేం చేశావు? ఏడ్చావా' అన్నాడు నారాయణరావు అనుమానంగా.

అనంత కక్షగా చూస్తూ 'లేదు నవ్వాను! మనసారా నవ్వి పరిగెత్తుకెళ్ళి అత్తయ్యకుచెప్పి బాలకృష్ణన్‌కు మిఠాయి పెట్టించాను గుర్తుందా అత్తయ్యా' అన్నది. జానకి అయోమయంగా వుంది.

'ఔనుగుర్తుంది మీరు లేరు ఆరోజు! అనంతవచ్చి నాకు చెప్పింది బాలు పెళ్ళని. మంచికబురు చెప్పావు మిఠాయి తిని వెళ్ళమన్నాను బాలును' అంది నారాయణరావుకు తలతోక తెలియలేదు. 'ఈ ఉత్తరం ఒకటే వ్రాసినంతే వాడి భార్యకు పిచ్చి ఎత్తదు' అన్నాడు అనంత వంక చూస్తూ. అనంతకు ఓర్పు పూర్తిగా పోయింది. 'మీ ఎదుట నిల్చుని సంజాయిషీ చెప్పుకోవలసిన నేరం నేనేమీ చెయ్యలేదు. మీ సందేహాలు తీర్చాలని, అపోహలు పోగొట్టాలని ఏమి తహతహలాడ్డం లేదు. మీ యిష్టంవచ్చినట్లు అనుకోండి. ఇంక తరచి తరచి నన్ను అడిగినా, మీ కేమీ సమాధానం దొరకదు' అని తన గదిలోకి వెళ్ళి తలుపు గడియవేసుకుంది. నారాయణరావు తలపట్టుకుని కూర్చుండిపోయాడు. ఆ రాత్రికి అతనికి భోజనం సహించలేదు, నిద్రరాలేదు.



ప్రవృద్ధి ప్రమోషనులకు తగిన అర్హులే వారు, హెర్క్యులిస్ దాని స్వంతదారుడుకూడా ఇన్ని సంవత్సరాలు శ్రమకోర్చి పనిచేసినందుకు. మీరు హెర్క్యులిస్ కొన్నారంటే అది మీ నిత్యజీవితపు భాగస్వామి అయిపోతుంది. ఏళ్లు గడిచిపోతున్న కొద్దీ జీవితంలో పరిస్థితులు మారిపోతాయి... ఉద్యోగంలో అభివృద్ధులు లభిస్తాయి...మీ పిల్లలు పెరిగి పెద్దవారౌతారు పెళ్లిచేసుకొని వేరేచోట కాపురం పెడతారు. కాని మీ హెర్క్యులిస్ ఎప్పుడూ మీదగ్గరే మంచి పరిస్థితులలోనే ఉంటుంది.

టి. ఐ. సైకిల్స్ ఆఫ్ ఇండియా, అంబత్తూరు, మద్రాసు-53
ప్రొప్రైటర్లు : ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, మద్రాసు-1.

హెర్క్యులిస్

సైకిల్‌కంటె ఎక్కువైనది—
జీవితకాలపు నేస్తము

JWT/TIC/H/281

బాంకులోనో సిఫార్సుచేసి ఉద్యోగం యిప్పించగలరట! కనుక నవ్వుతూ నే ఈ వూరు విడిచి పెడుతున్నాను. ఎల్లుండి రోజు బాగుందన్నారు. తట్టా, బుట్టా సర్దుతున్నారు. స్వహస్తంగా మీ దగ్గరకు వచ్చి సెలవు తీసుకునే యోగ్యత నా చేతులారా పోగొట్టుకున్నాను మీరిచ్చిన పుస్తకాలు, ఆ ఇవ్వడంలోని మీ అపేక్ష మిమ్మల్ని ఎప్పటికి మరువ నియ్యవు. జానకమ్మగారికి నా నమస్కారములు.

భవదీయుడు,

బాలకృష్ణన్.

ఉత్తరం చదివిన నారాయణరావుకు కళ్ళ నీళ్ళు తిరిగాయి. భార్యతో 'బాలు బంగారం లాంటి మనిషి! నిన్న అనవసరంగా ఎంత అపోహపడ్డాం? అవంత అతన్ని అంతగా దూషించి వుండకూడదు. అటువంటి ఉత్తముడికి ఎటువంటి భార్య దొరికింది? జానకీ మనిషికి మంచి భార్య దొరకడం మహా అదృష్టం. నేను నిజంగా అదృష్టవంతుణ్ణి' అన్నాడు. జానకి 'మంచి భర్త దొరకడం అదృష్టం. దొరకక పోవడంఅపూర్వం' అంది. నారాయణరావు, 'నీకు నీజాతి మీద అభిమానం జాస్తి! సరే, నేను వెళ్ళి బాలూను చూసివస్తేనేగాని నా మనసుకు నెమ్మది వుండదు' అని ఉత్తరీయం తీసుకుని బాలకృష్ణన్ ఇంటికి బయలుదేరాడు నారాయణరావు. నారాయణరావునుచూచిన




బాలకృష్ణన్ తెల్లబోయాడు 'బాలూ, నేను పొరపడలేదు. నువ్వు మంచి మనిషివి. నాకు నీమీద ఏ కోపమూ లేదు. రాజీనామా ఉపసంహరించుకో. ఇక్కడే వుండిపో. జరిగిందంతా మర్చిపో!' అన్నాడు బాలకృష్ణన్ కళ్ళు తుడుచుని 'మీ అభిమానం నాకు తెలుసు, కాని అది ఇంతహద్దులేనిదని తెలియదు నన్ను ఆపకండి. గుండె రాయిచేసుకుని ఈ వూరు విడిచి వెళ్తున్నాను. నాకు కావలసినవాళ్ళు లేని క్రొత్త చోట క్రొత్త బ్రతుకు బ్రతకడానికి వెళ్తున్నాను. లోకులనోళ్ళు మూయ్యడం మనవల్లకాదు నాభార్య నెల నెలా నూతిలో దూకడం నా కిష్టంలేదు' అన్నాడు. నారాయణరావు 'సరే వెళ్ళొస్తా' వన్నాడు. అతని గొంతు

బొంగురు పోయింది. 'ఒక్క నిమిషం వుండండి' అని బాలకృష్ణన్ లోపలకి వెళ్ళాడు. ఒక పుస్తకం తెచ్చి నారాయణరావు చేతికిస్తూ 'చచ్చిపోయేవాడి కడసారి కోరికలు తీరుస్తారంటారు. నేను వెళ్ళిపోతున్నాను. మళ్ళీ మనం కలుసుకుంటామన్న నమ్మకం నాకు లేదు. ఒక్క కోరిక తీర్చండి. ఈ పుస్తకం అనంతకు ఇవ్వండి నా కానుకగా' అన్నాడు.

నారాయణరావు అట్ట తెరచి చూచాడు. 'ప్రేమతో అనంతకు' అని వ్రాసి ఉంది. సంతకం చెయ్యలేదు బాలకృష్ణన్. నారాయణరావు అతని కళ్ళలోకి చూశాడు. బాలకృష్ణన్ కళ్ళు దించుకుని 'సాహసానికి మన్నించండి' అని లోపలకు వెళ్ళిపోయాడు.

బాలకృష్ణన్ ఉత్తరం పంపడం, అది చదివి నారాయణరావు బైటకు వెళ్ళడం చూసింది అనంత. నారాయణరావు వెళ్ళిపోయాక అతని గదిలోకి వెళ్ళింది. బల్లమీద పేపర్ వెయిట్ క్రిందవున్న ఉత్తరం తీసుకుని గబగబా చదివింది. తెల్లబోయింది. నిన్నంతా తనకు ప్రేమలేఖలు వ్రాసిన కాలేజి కుర్రాళ్ళకు, బాలకృష్ణన్‌కు తేడా లేదనుకుంది.



ఇవ్వాళ సమస్తం తెలిసి ఆమె హృదయం కలత చెందింది. "పాపం బాలూ" అనుకుంది. వెంటనే 'తను మోహన్‌ను ప్రేమించిన సంగతి మోహన్‌కు తెలిస్తే "పాపం అనంత" అనుకుంటాడు కాబోలు" అనుకుందామె. కళ్ళు జలదరించిందామెకు. "ఎంత ప్రమాదం తప్పింది" అనుకుంది. "నేను ప్రేమించిన మోహన్‌కు నేనేమి కాను! నన్ను ప్రేమించిన బాలు నాకేమి కాడు! ఎంత విచిత్రం!" అనుకుంది నారాయణరావు ఇంటికి వస్తూనే "అనంతా" అని పిలిచాడు. అనంత ధైర్యంగా వెళ్ళింది నారాయణరావు గోడవంక చూస్తూ, "బాలూ వాళ్ళు ఈ వూరి నుంచి వెళ్ళిపోతున్నారట, ఇదిగో ఈ పుస్తకం నీకిమ్మన్నాడు" అన్నాడు. పుస్తకంతో [illegible] అనంత. టాగూరు వ్రాసిన "ఫేర్ వెల్ మై ఫ్రెండ్" అది. రాత్రే ఆ పుస్తకం పూర్తిగా చదివింది అనంత వెక్కి వెక్కి ఏడ్చింది. వసంత నిద్రలేచి మౌనంగా చెల్లెలి ప్రక్కన కూర్చుంది. "ఈ పుస్తకం చదివావా నువ్వు?" అడిగింది అనంత అక్కను. "చదివాను అది చదివి ఆడవాళ్ళు ఏడిస్తే ఆశ్చర్యం లేదు. ఏడవక పోతేనే ఆశ్చర్యం" అన్నది వసంత. అనంత వసంత ఒళ్ళో తల పెట్టుకుంది. వసంత చెల్లెలి జుట్టు సవరిస్తూ వుండిపోయింది అనంత "బాలూ నిన్నిప్పటికి మర్చిపోలేను నేను! అదే నేనుయివ్వగల కానుక నీకు!" అనుకుంది.

(సశేషం)

సినిమా

మద్రాసులో నూతనంగా నిర్మించిన 'బ్లూ డైమండ్' థియేటర్‌లో కేవలం 'ఆర్ట్' చిత్రాలు మాత్రమే ప్రదర్శిస్తారు. అంటే కళాత్మక చిత్రాలు, కళ కళకోసమే అన్న లక్ష్యంతో తీసిన చిత్రాలు మాత్రమే ప్రదర్శించాలని థియేటర్ నిర్వాహకుల ఆకాంక్ష.

'చక్రవర్తి చిత్ర' బ్యానర్ క్రింద అక్కినేని నాగేశ్వరరావుతో కలిసి మరికొద్ది వారాల్లో ఎక్స్‌పెరిమెంటల్ చిత్రం తెలుగులో తీయబోతున్న ఆదుర్తి సుబ్బారావు ఆర్ట్ చిత్రాలకు, కమర్షియల్ చిత్రాలకు ఉన్న భేదాన్ని ఒక సందర్భంలో వివరించారు

ఆయన ధోరణి చూడగా ఈ సంవత్సరంలోనే తెలుగువారు ఒక 'బ్లూ డైమండ్' చిత్రం చూడవచ్చుననిపిస్తున్నది.

తాను తీస్తున్నవేమి, దేశంలో ఇంకా అనేకమంది సాధారణంగా తీస్తున్నవేమి కమర్షియల్ చిత్రాలని, వాటిలో, అనగా ఒక్కొక్క చిత్రంలో నూటికి 95 పాళ్ళు లాభ దృష్టి, ఐదుపాళ్ళు మాత్రం కళా దృష్టి వుంటుందన్నారు.

కళాత్మక చిత్రాలు, ప్రయోజనకర చిత్రాలు, ప్రయోగాత్మక చిత్రాలు తీయాలంటే మాటలు కాదని, అందులో ఈరోజుల్లో కానే కాదని నొక్కి చెప్పారు.

ఎవరైనా ప్రయోగాత్మక, కళాత్మక చిత్రం తీసి లక్షరూపాయలు పోగొట్టుకున్నారా అంటే అతడు బ్రతికి బట్టకట్టడం జరగనిపని అని అన్నారు.

పోయిన ఆ లక్షా మళ్ళీ సంపాదించాలి అంటే ఒక చిత్రం, అనగా ఆయన తదుపరి చిత్రం దాదాపు 10 లక్షలు వసూలుచేస్తే పన్నులు మొదలైనవి పోను ఆ లక్ష చేతికి వస్తుందన్నారు.

అంచేత రంగంలో బాగా స్థిరపడి ఆరితేరినవారు, అంతో ఇంతో కళాభిజ్ఞత కలవారు, ఎదురు దెబ్బలకు సిద్ధపడ్డవారు మాత్రమే

ప్రయోగాత్మక చిత్రాలకుదిగకలుగుతారన్నారు

టెక్నిషియనుగా తను ఎంత కాల గానో ప్రయోగాత్మక చిత్రం తీయాలని కలలు గంటున్నానని, తీస్తానని తాను చెబుతూ వచ్చినా చాలా మంది సీరియస్‌గా తీసుకో లేదని అన్నారు.

అయితే పునాది గట్టిగా వుండి కళ కళ కోసమే అని కంఠమెత్తి బలంగా పకి నిలవ గలిగిన నాడే ప్రయోగాత్మక కళాత్మక చిత్రం తీయదలచానన్నారు. మరి నాలుగేళ్ళగా ఇటువంటి సాహసానికి ఉవ్విళ్ళూరుతున్నానన్నారు

ఇన్నాళ్ళకు తనతో భావైక్యం వున్న అక్కినేనితో కలసి కళాత్మక ప్రయోగాత్మక చిత్రం తీసేందుకు అన్ని హంగులూ అమర్చుకొన్నానన్నారు.

వ్యాపార చిత్రాలలో మేము ఎన్నెన్నో ఆకర్షణలు పెడుతాము ప్రేక్షకాకర్షణె పరమ లక్ష్యం, ఇటువంటి సీనులు పెట్టారేమిటని మమ్మల్ని కొందరు అడుగవచ్చు. కాని అవి వ్యాపార చిత్రాలు వ్యాపార అవసరాలు అంతే కళాత్మక చిత్రాలలో అటువంటి వాటికి అవగింజం తయినా చోటివ్వము అని అదుర్తి నొక్కి చెప్పారు.



అన్నపూర్ణవారి
"పూలరంగడు"లో
నాగేశ్వరరావు, నాగయ్య

ప్రయోగాత్మక చిత్రాలు తీసే టప్పుడు మాకు బాక్సాఫీస్ జ్ఞాపకమైనా రాదు ఎంత పవిత్రతతో కళ కళకోసమని చిత్రం తీసినా

తెల్పువస్తే వద్దనం. కాని మా ధ్యేయం, ఏకైక లక్ష్యం కళ, కళాత్మక చిత్రం' అని అదుర్తి అభిభాషించారు.

కథ, దాని స్వరూపం అదుర్తి వెల్లడించకపోయినా కళదృష్ట్యా, చిత్ర విజయం గురించి మంచి ధరోసాతో వున్నట్లు తోస్తున్నది. అనతి కాలంలోనే సెట్స్‌కు వెళ్ళబోతున్నారు.

ఆస్ట్రేలియానుంచి తిరిగి వచ్చిన తర్వాత అక్కినేని నాగేశ్వరరావు తమ నూతన ప్రయోగం గురించి ఉల్లాసంగా మాట్లాడారు.

"లాభం సంగతి దేవుడెరుగు. దేశవిదేశాలలో మా ప్రయత్నం ఆహర్షిస్తే అదే మాకు బంగారు బాక్సాఫీస్' అని ఆయన అన్నారు.

సినిమా పరిశ్రమలో సంపాదించినవారు కళపై కొంతయినా దృష్టి మరల్చి తృష్ణ తీర్చుకోవాలని ఆకాంక్షిస్తార , దానికి నిదర్శనమే అనతికాలంగా సెట్స్‌కు వెళ్ళమన్న చక్రవర్తి చిత్ర చిత్రమని అన్నారు.

తెలుగులో "బ్లూ డైమండ్" చిత్రాలు ప్రదర్శిస్తున్న రావాలన్న హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్టణం, అనంతపురంలలో "బ్లూ డైమండ్" రీతి థియేటర్లు వెలకొనాలని కళాభిమానులు ఆశిస్తున్నారు.



అన్నపూర్ణావారి "పూలరంగడు" లో పద్మనాభం, జమున

"ఉమ్మడి కుటుంబం"

"ఉమ్మడి కుటుంబం" దర్శకుడు డి. యోగానంద్‌కు ఒక అధ్యక్ష యోగం లభించింది. దక్షిణ భారత సినీ టెక్నిషియనుల సంఘం అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్ని



శ్రీ ప్రొడక్షన్స్‌వారి మరపురాని కథలో
కాంచన

కేయ్యారు. మాస్కో చలనచిత్రోత్సవానికి "ఉమ్మడి కుటుంబం" ఎంపిక బడినందుకు ఆయన హర్షం వెలిబుచ్చారు మొదట ఆగస్టులో ఈ ఉత్సవం జరుగుతుందనుకొన్నారని, అప్పుడు నిర్మాత త్రివిక్రమరావు, దర్శకుడుగా తమా, నిర్మాతలు వదిలితే ఎన్.టి. రామారావు మాస్కో వెళ్ళివుండేవారమని, జూలైకే ఉత్సవం ఆగినందున ఆ అదృష్టం పట్టలేదని యోగానంద్ అభిభాషించారు

ముమ్ముందు ఇంకా మంచి అవకాశాలు రాగలవనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు కూడా.

"ఉమ్మడికుటుంబం"ను 10 వేల అడుగులలోకి కుదించి మద్రాసులో ఇంగ్లీషు సబ్ టైటిల్స్ వేశామన్నారు.

ఆస్ట్రేలియా ప్రేక్షకులు ; అక్కినేని వ్యాఖ్య

సినిమలు భాషకు అతీతమనే

విషయం ఆస్ట్రేలియా అంతర్జాతీయ చలన చిత్రోత్సవ అనుభవం బట్టి తెలుసుకొన్నానని అక్కినేని నాగేశ్వరరావు అభిభాషించారు

సిడ్నీలో 'అంతస్తులు' ప్రదర్శించబడినప్పుడు ప్రేక్షకులతో కలసి చూశానని, అలాగే మరికొన్ని దేశాల చిత్రాలు కూడా చూచానని చిత్ర భాష ఏదయినా ప్రేక్షకులు సన్నివేశాన్ని అర్థం చేసుకొని తదనుగుణమైన రియాక్షన్స్ యివ్వడంబట్టి భాషకంటె భావం, యాక్షన్, వాతావరణం ముఖ్యమన్న విషయం తేలిపోయిందని చెప్పారు.

సిడ్నీ ఉత్సవానికి జగపతి వారి 'అంతస్తులు', ఆర్ డి. బన్సాల్ నిర్మించిన 'నాయక్' (దర్శకుడు సత్యజిత్ రాయ్) పంపారు

ఇతరదేశాల చిత్రాలకంటే భారత చిత్రాలకోసమే ఆస్ట్రేలియనులు అమితాసక్తితో ఎదురు చూచారు. కారణం పాశ్చాత్య దేశాల చిత్రాలలోని జీవిత పద్ధతులు ఆస్ట్రేలియనులకు బాగా తెలిసినవి కావడం, ఉభయుల సంస్కృతీ స్వభావాలు దాదాపు ఒక్కటే కావడం

ప్రాచ్య దేశాల, ముఖ్యంగా పాశ్చాత్య ప్రభావం (జపాన్లో అంతగా) పడని దేశాలు పంపే చిత్రాలంటే ఆస్ట్రేలియనులు చెవి కోసుకొంటారు. అయితే మామూలు ప్రేక్షకులు భారత్ వంటి సనాతన దేశాల చిత్రాలలో కూడా ముద్దులు గాఢాలింగనాలు 'ఎక్స్పెక్ట్' చేస్తారు. 'అంతస్తులు'లో నాయికా నాయకుల మధ్య ఇవి మాత్రం లేకపోయేసరికి కొందరు ఒక విధమైన అసంతృప్తి పొందారు.

'అంతస్తులు'లో ఒక శృంగార దృశ్యం వచ్చినప్పుడు నాగేశ్వరరావు ప్రక్కన కూర్చున్న ఒక ఆస్ట్రేలియా యువతి ఆయన్నే అడిగేసింది 'ఇంతేనా ?' అని.

అక్కినేని 'అంతే' అని జవాబిచ్చారు 'మా సెన్సార్వారు ఈ మాత్రమైనా పోనిచ్చారు. సంతోషించండి' అని నాగేశ్వరరావు చెప్పి, భారత సామాజిక వ్యవస్థను విపులీకరించి, నిజానికి ఈ మాత్రం అంగీకరించడమే విశేషమూ ఘనమూ అని చెప్పారు.

ఆస్ట్రేలియాలో సినిమా రంగం కంటె వ్యవసాయరంగం తనకు నచ్చిందన్నారు. ఒక అధునిక వ్యవసాయ క్షేత్రం, ఒక వ్యవసాయ పరిశ్రమ సందర్శించానన్నారు. ఆస్ట్రేలియనులు మతిమెత్తటి వారని, కరకుదనం, దుస్సాహసం, ఫాస్టు లైఫ్, కలర్ బార్ కన్పించలేదన్నారు.

సిడ్నీ టెలివిజన్లో తాము మాట్లాడినప్పుడు ఆస్ట్రేలియా చలన చిత్రరంగంలో వెనుకబడినందుకు విచారం వ్యక్తం చేశానన్నారు. అధిక చిత్రోత్పత్తిలో ద్వితీయ స్థానం వహిస్తున్న దేశం ప్రతినిధిగా తాను ఆస్ట్రేలియాను కోరుతున్నది

"అధిక వ్యవసాయోత్పత్తితో పాటు అధిక చలన 'చిత్రోత్పత్తి' అని అన్నారు. నిర్మాత వి. రాజేంద్రప్రసాద్ విలేఖరుల గోష్ఠిలోను, టెలివిజన్ గోష్ఠిలోను పాల్గొన్నారు.

సినిమాలో వ్యాపారం పాలు ఎంత, కళ పాలు ఎంత, ఏది లాభసాటి చిత్రం, ఎవరు పాప్యులర్ హీరోలు అన్న విషయం పై ఆయన మాట్లాడారు.

అన్నపూర్ణా వారి "పూల రంగడు"

జులై ఆరంభంలో మద్రాసు పూండీ దగ్గర విజయనిర్మల, శోభన్‌బాబుల పై ఒక పాట భాగాన్ని చిత్రీకరించారు.



విజయవర్ధన మూవీస్‌వారి "ఉపాయంలో అపాయం" లో విజయనిర్మల, గీతాంజలి

నాగేశ్వరరావు, జమున, గుమ్మడి మొదలైనవారు పాల్గొనే పతాక సన్నివేశాన్ని మద్రాసు శివారు పల్లావరంలో చిత్రీకరించడానికి గాను

[illegible] ఆదుర్తి సుబ్బారావు, [illegible] మున్నూరుమద్రాసుచేరారు. [illegible] ఎంతరాకపోవడం వల్ల [illegible]ంగ్ సాగలేదు. తడవకు రెండు [illegible] రోజులు వేచివుండడం [illegible] జరిగింది.

ఈ సంచిక వెలువడేసరికి ఫలాక సన్నివేశ చిత్రీకరణ కూడా పూర్తి అవుతుంది.

రంగుల ఘట్టాలుకూడా పెట్టాలని నిర్మాతలు యోచిస్తున్నారు ఈ సంచిక వెలువడేసరికి అవీ సిద్ధం కావచ్చు.

వేరొకచెంప ఫైనల్ ఎడిటింగ్, రికార్డింగ్ సన్నాహాలు జరుగుతున్నాయి.

ఆగస్టుకు సర్వసిద్ధం కాగల "పూలరంగడు" యూనిట్ వివరమిది:

నాగేశ్వరరావు, గుమ్మడి, [illegible]య్య, శోభన్‌బాబు, పద్మనాభం, [illegible], అల్లురామలింగయ్య, భానుప్రకాష్, జమున, విజయనిర్మల, గీతాంజలి, సూర్యకాంతం, రాధాకుమారి, దుక్కిపాటి మధుసూదనరావు, ఆదుర్తి సుబ్బారావు, ముప్పాళ రంగనాయకమ్మ, ముళ్ళపూడి వెంకటరమణ, ఎస్. రాజేశ్వరరావు, సెల్వరాజ్, జి. వి. సుబ్బారావు, టి. కృష్ణ, కొసరాజు, నారాయణరెడ్డి, దాశరథి, ఘంటసాల వెంకటేశ్వరరావు, మోహన్‌రాజు, సుశీల, వసంత, మాధవపెద్ది సత్యం.

సినిమాలోనుంచి సినిమా తీసే సన్నివేశం "పూలరంగడు" తెలుగు తెరకు ఇచ్చే అపూర్వ శోభా దృశ్యమని అభిజ్ఞులు అంటున్నారు

చలన చిత్ర వార్తలు

రామారావు కొత్త చిత్రాలు

ఎన్. టి. రామారావు కొత్తగా సుభాషిణి ఆర్టు పిక్చర్స్‌వారి "ఆడపడుచు"లోను, డి.వి.ఎస్. ప్రొడక్షన్స్ వారి "బస్తీమేసవాలు"లోను నటిస్తున్నారు. మొదటి చిత్రం 'చోటీ బహెన్' అనుసరణ. ప్రత్యగాత్మ సంభాషణలు ఒక ప్రత్యేకత. యూనిట్ వివరం రామారావు, కృష్ణకుమారి (గెస్టు), పద్మనాభం, గీతాంజలి, శోభన్‌బాబు, హరనాథ్ (గెస్టు), రేలంగి, వాణిశ్రీ, చదలవాడ, చంద్రకళ, హేమాంబరధరరావు, ప్రత్యగాత్మ, చలపతిరావు, బి. ఎన్. కృష్ణ (కళ) బి. గోపాలరావు (కూర్పు), ఎమ్. జి. సింగ్. చంద్రశేఖర్ (కెమెరా)

"బస్తీమేసవాలు" నిర్మాత డి. వి. ఎస్. రాజు. దర్శకుడు యోగానంద్. సంభాషణలు డి. వి. నరసరాజు, రామారావు, కృష్ణకుమారి, రేలంగి, పద్మనాభం, అల్లురామలింగయ్య తారాగణంలో కలరు.



యస్. వి. యస్ ఫిలిమ్స్ "ఇందుమనసులు" లో

రాజనాల, యన్. టి రామారావు, యల్ విజయలక్ష్మి

నాగేశ్వరరావు కొత్త చిత్రాలు

ఆస్ట్రేలియానుంచి తిరిగివచ్చిన మీదట అక్కినేని నాగేశ్వరరావు రెండు కొత్తచిత్రాల షూటింగ్ లలో పాల్గొన్నారు. రెండు హైదరాబాద్ సారథి స్టూడియోస్ లోనే సెట్సుకు వెళ్ళాయి. మొదటిచిత్రం పి.ఏ.పి వారి 'బ్రహ్మచారి'. బాల మురుగన్ కథకు భమిడిపాటి రాధాకృష్ణ సంభాషణలు సమకూర్చారు. దర్శకుడు తాతినేని రామారావు, సంగీతం. చలపతిరావు జయలలిత నాయిక. నిర్మాత.ఏ వి సుబ్బారావు.

రెండవచిత్రం మధు పిక్చర్స్ వారి సాంఘికం. దర్శకుడు వి. మధుసూదనరావు. యునిట్ వివరం; నాగేశ్వరరావు, జానకి, గుమ్మడి, కృష్ణ, చంద్రమోహన్, చలం, అల్లు రామలింగయ్య, కాంచన, విజయనిర్మల, గీతాంజలి, మధు, ఆత్రేయ,

...రుద్ర, కోదండపాణి, సి నారా యణరెడ్డి, ఎన్ కృష్ణారావు, నిర్మాత: వి. మల్లిఖార్జునరావు.

ఆగస్టు 15 న

...పదం మొదలు

వి.-ఎస్. ఆర్ పిక్చర్స్ వారి విప్లవాత్మక సెంటిమెంటల్ జాన పదం షూటింగ్ ఆగస్టు 15 న అరుణాచలం స్టూడియోలో ప్రారంభ మౌతుంది ఈ వార్త రచన జరుగు తున్న సమయానికి కాంతారావు, రామకృష్ణ, రాజనాల, రాజశ్రీ బుక్ అయ్యారు సంభాషణల తొలి ప్రతి సిద్ధమైంది టి పి మహారథి సంభాషణలు వ్రాస్తున్నారు దర్శ కత్వం గిడుతూరిసూర్యం, నిర్మాత పింజల సుబ్బారావు.

"ఉపాయంలో అపాయం"

ప్రభాకర్ ఒక మారణాయు ధాన్నితయారు చేశాడు. దాన్ని ఉపాయంగా ఒక బొమ్మలో అమ ర్చాడు, ఆ బొమ్మను పెదబాబుకు యిచ్చి సింగపూర్‌లో ఒక మిత్రు నికి అందజేయమన్నాడు, ఆయన సింగపూర్ చేరగానే ఆ బొమ్మ పేల్తుంది, ఆయన ప్రాణాలు తీస్తుం దని అతని ఊహ. కాని, ఆ బొమ్మ తప్పిపోయి రకరకాల చేతులు మారి చివరకు తన చేతికే వచ్చి తన ప్రాణాలు తనతో చేతులు కలిపిన వారి ప్రాణాలు తీసింది

విజయవర్ధన్ మూవీస్ వారు నిర్మిస్తున్న "ఉపాయంలో అపా యం"లో ఆ మారణాయుధాన్ని తయారు చేసిన ప్రభాకర్‌గా రామ కృష్ణ, ఆ పెదబాబుగా గుమ్మడి వీరి కుట్ర పసిగట్టి, ఆ మారణా యుధం పేలకూడదని అమాయకుల ప్రాణాలు కాపాడాలని తాపత్రయ పడిన జంటగా కృష్ణ విజయ నిర్మల, వీరితో డుగా రాంమోహన్, ఇంకా నాగభూషణం, గీతాంజలి, రాజ్‌బాబు కెవి చలం, సూర్య కాంతం, రమణారెడ్డి జేవివద్మిని, జమున, రాః కొండలరావు, రాధా కుమారి తదితరులు నటించారు.

ఆమూర్తి వద్ద వారి అన్ని చిత్రా లకు ముఖ్య సహాయకుడుగాను, ఎడిటర్‌గాను పనిచేసిన టి కృష్ణ దర్శకత్వాన తయారయిన ఈ చిత్రం పూర్ణా ద్వారా విడుదలవుతుంది "సస్పెన్స్ చిత్రాలకు పేరుమోసిన "ఎస్ బాలచందర్ ("ఏది నిజం" దర్శకుడు) కథ ఆధారంగా సము ద్రాల జూనియర్ సంభాషణలు సమకూర్చారు ఆరుద్ర, ఆత్రేయ, కొసరాజుగార్ల గీతాలకు కె వి. మహదేవన్ సంగీతం అందిచ్చారు. "తోడు నీడ" నిర్మాతలలో ఒక రైన శ్రీ వెంకరెడ్డి, ఎ.రామిరెడ్డి ఈ చిత్రం నిర్మాతలు.

భీమదుర్యోధన పోరాటం

తారకరామావారి "శ్రీకృష్ణావ తారం"లో భీమ (అర్జా జనార్దన రావు అనే భారత్ శ్రీ), దుర్యోధన (సత్యనారాయణ) పోరాటం



శ్రీ లక్ష్మీనారాయణ వారి "చిక్కడు దొరకడు"లో
కృష్ణకుమారి, కాంతారావు

చిత్రీకరించారు దర్శకుడు కమలాకర కామేశ్వరరావు. రచన జూనియర్ సముద్రాల. శకుని (లింగమూర్తి)పైన ఒక ఘట్టం చిత్రీకరించారు.

ఒక షెడ్యూలులో మహిజావారి 3 రీళ్ళు

మహిజావారి 'వీరాంజనేయ'లో జూన్ మాసాంతంలోను, జూలై ఆరంభంలోను వాహినీలో జరిపిన చిత్రీకరణలో మూడు రీళ్ళు సిద్ధమయ్యాయి. అప్పటికి ఎనిమిది, తొమ్మిది రీళ్ళ మేరకు చిత్రం తయారైంది. స్వయంప్రభ గుహ సెట్ చిత్రీకరణలో ప్రసన్నలక్ష్మి, అర్జా జనార్దనరావు, ప్రాసాదం పైభాగం సెట్‌లో కాంతారావు (రాముడు) అర్జా జనార్దనరావు, ధూళిపాళ (విశ్వామిత్రుడు), అవిగాక ఒకటి రెండు మైదాన దృశ్యాలలో

కొందరు పాల్గొన్నారు. కీ॥ శే॥ పల్లాది రామకృష్ణశాస్త్రిగారు సంభాషణలు వ్రాసిన ఈ చిత్రానికి నిర్మాత సి. హెచ్. ప్రకాశరావు, సంగీతం ఎస్. రాజేశ్వరరావు, కెమెరా సి. నాగేశ్వరరావు, వెంకటరత్నం.

కె. వి. రెడ్డి చిత్రాలు

కె. వి. రెడ్డి విజయా వారికి నిర్మిస్తున్న "ఉమా చండీ గౌరీ శంకరుల కథ", యంతి వారికి నిర్మిస్తున్న హాస్య శృంగార వీరరస ప్రధాన జానపదం జులై ప్రథమార్థంలో వాహినీలో మరికొంత దృశ్యాల మూలను సంతరించుకొన్నాయి. రెండు చిత్రాలకూ పాటలు, మాటలు సమకూర్చింది పింగళి నాగేంద్రరావు, రెండు చిత్రాల సంగీత దర్శకుడు పెండ్యాల, రెండు చిత్రాల నాయికా నాయకులు సరోజాదేవి, రామారావు.

ముగింపు : ప్రారంభం

లలితశివజ్యోతి వారి కలర్ భారీ చిత్రం "రహస్యం" షూటింగ్ సమాప్తమైంది. టి. వి. ఎస్. శర్మ సెట్లు, పి. ఎల్. రాయ్ ఛాయా గ్రహణం, వేదాంతం వారి దర్శకత్వం, వేదాంతంవారి దర్శకత్వం, జానపదంలో నాగేశ్వరరావు నటన ప్రత్యేకించి చెప్పదగ్గవి. విజయభట్ మూవీస్ వారి "మేజర్ చంద్రకాంత్" నిర్మాణం జులైలో ప్రారంభమైంది. ఐ. ఎస్. మూర్తి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి కన్నప్ప ఛాయా గ్రహణ దర్శకుడు. ఎస్. వి. రంగారావు, జయలలిత, చంద్రమోహన్, రమణారెడ్డి మొదలైన వారు తారాగణంలో వున్నారు.

"ప్రయివేటు మాష్టారు"

డి. బి. ఎన్. "ప్రైవేట్ మాస్టారు"లో ప్యాచ్ వర్క్ మాత్రం మిగిలివుంది. కె. ఎ.ఎస్. రామకృష్ణారావు అనే ఛాయాగ్రహణ దర్శకుని పరిచయంచేస్తున్న ఈ చిత్రానికి విశ్వం దర్శకుడు. రామ్మోహన్, కాంచన, కృష్ణ, సుకన్య తారలు.

పదండి ముందుకు (జవాబు)

1 నుంచి 16 నుంచి 20 నుంచి, 19, 18, 17, 5, 14, 4, 13, 3, 12, 2, 11, 10, 9, 8, 7, 6, 15 చివరికి మళ్ళీ ఒకటి ఇదొక మార్గం.

Edited and Published by V. V. Raghavai...
and Printed by him at Jyothi Print...
Congressoffice Road, Governorpet, Vi...